WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
బుధవారం, 21 మే 2025

సంపుటి: 16 | సంచిక: 142
పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.



## పహల్గామ్ పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయారు

ఆపరేషన్ సిందూర్ చిన్న యుద్ధం మాత్రమే
కేంద్రాన్ని ఆడిపోసుకున్న మల్లికార్జున ఖర్గే
ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేత

న్యూఢిల్లీ,మే20(సాక్ష్యం): జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకుల ప్రాణాలు రక్షించడంతో కేంద్రం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే విమర్శించారు.

మిగతా 2 లో..



## విదేశాంగ విధానంపై ప్రపంచ దేశాలకు వివరణ

బృందంలో తనను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు
ప్రధాని మోడీకి కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ లేఖ

న్యూఢిల్లీ,మే20(సాక్ష్యం): ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత విదేశాంగ విధానాన్ని ప్రపంచ దేశాలకు వివరించేందుకు తనను ఎంపిక చేయడంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ లేఖ రాశారు. భారత్‌కు ప్రాతినిధ్యం వహించే బాధ్యతను తనపై విశ్వాసంతో అప్పగించినందుకు

మిగతా 2 లో..

# కాళేశ్వరం కమిషన్ దూకుడు



## కేసీఆర్, తదితరులకు నోటీసులు

## విచారణలో మరింత వేగం

### జూన్ 5న విచారణకు రావాలిన ఆదేశం

### 6న హరీశ్‌రావు, 9న ఈటల హాజరుకు నోటీస్లు

హైదరాబాద్,మే20(సాక్ష్యం): కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇంతకాలం అధికారులను విచారించిన కమిషన్ ... ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలోభారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు– మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరికీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు– అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పా–టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ–కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది. ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే గడువు పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్

మిగతా 2 లో..



## సీఎం రేవంత్‌తో రష్యా కాన్సుల్ జనరల్ భేటీ

హైదరాబాద్,మే20(సాక్ష్యం): జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని రష్యా కాన్సుల్ జనరల్ శ్రీ వాలెరీ ఖోడ్జాయేవ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగానలో చేపట్టిన అభివృద్ధి పనులను, పెట్టుబలుకు సంబంధించిన అంశాలను చర్చించారు. ఫ్యూచటర్ సిటీతో పాటు పలు అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.

## యూ ట్యూబర్ జ్యోతి మల్హోత్రాపై ప్రశ్నల వర్షం

### లోతుగా దర్యాప్తు చేస్తున్న అధికారులు

### పాక్ ఇంటిలిజెన్స్‌తో ఉన్న సంబంధాలపై ఆరా

న్యూఢిల్లీ,మే20(సాక్ష్యం): హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాపై దేశద్రోహం ఆరోపణలతో విచారణను భారత ఇంటెలిజెన్స్ ముమ్మరం చేసింది. ఈ కేసులో పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్, ఢిల్లీలోని పాక్ హైకమిషన్ అధికారుల పాత్రను లోతుగా పరిశీలిస్తుంది. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి అప్పగించాలని ఆలోచనలో కేంద్ర హోం శాఖ ఉంది. ఈ ఏజెన్సీ దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన

మిగతా 3 లో..



## కాళేశ్వరం విచారణను నీరుగార్చే కుట్ర

- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కుట్రరాజకీయయం
- బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



హైదరాబాద్,మే20(సాక్ష్యం): కాళేశ్వరం కూలడానికి కారణమేవరో తేల్చడానికి ఇంత ఆలస్యమెందుకని బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు. కాళేశ్వరం విచారణను నీరు గార్చేందుకు ప్రయత్నం జరుగుతోందని అన్నారు. విద్యుత్తు కొనుగోళ్ల విషయంలోనూ విచారణను నీరుగార్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య డీల్ కుదరడం వల్లే ఈ విచారణలను పక్కదోవ పట్టిస్తున్నారని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

మిగతా 3 లో..

## కాళేశ్వరం కమిషన్ నోటీసులు

- హుటాహుటిని కేసీఆర్‌ను కలిసిన హరీష్‌రావు
- కుట్రపూరితంగా నోటీసులు: కవిత



గజ్వేల్,మే20(సాక్ష్యం): కాళేశ్వరం విచారణ కమిషన్ నోటీసులు జారీచేసిన నేపథ్యంలో హుటాహుటిన హరీష్ రావు ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కెసిఆర్‌ను కలిసారు సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు కలిశారు. కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. జూన్ 5న విచారణకు రావాలని కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్

మిగతా 2 లో..

## వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

### ప్రతిపాదిత మూడు అంశాలపైనే విచారణ సుప్రీంను కోరిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ,మే20(సాక్ష్యం): వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తే.. దాన్ని మూడు అంశాలకే పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. వక్ఫ్ చట్టంపై దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరఫున వాదనలు వినిపిస్తూ.. గత బెంచ్ లాగానే విచారణను పరిమితం చేయాలని సీజేఐ జస్టిస్

మిగతా 3 లో..



## గుల్జార్‌హౌజ్ అగ్నిప్రమాదం

ప్రమాదాలపై ఐదుగురు అధికారులతో కమిటీ
మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,మే20(సాక్ష్యం): హైదరాబాద్ చార్మినార్ పరిసర ప్రాంతాల్లో గుల్జార్ హౌజ్ వద్ద ఈ నెల 18న జరిగిన అగ్ని ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో పాటు–, ఆరుగురు ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని నియమించింది. ఈ నిర్ణయం నేపథ్యంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ, ప్రభుత్వ చర్యలపై స్పష్టతనిచ్చారు. ఈ విచారణ కమిటీకి జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, సీపీ సీవీ ఆనంద్, ఫైర్ డీజీ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, విద్యుత్ పంపిణీ సంస్థ

మిగతా 3 లో..



## భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

- జూన్ 2నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వే
- కొత్తగా 6వేల మంది సర్వేయర్ల నియామకం
- భూభారతి చట్టంతో భూయజమానులకు హక్కు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

పెద్దపల్లి,మే20(సాక్ష్యం): భూ సమస్యల శాశ్వత పరిష్కరారానికి కొత్తగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వేలు ప్రారంభం అవుతాయని, ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రెవిన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తెలిపారు.

మిగతా 2 లో..

## రాజ్‌భవన్ చోరీ కేసులో ట్విస్ట్

### హార్డ్‌డిస్క్ చోరీలో శ్రీనివాస్ హస్తం

- మార్ఫింగ్ ఫోటోలు డిలీట్ చేసేందుకే శ్రీనివాస్ యత్నం
- ఎలాంటి ఫైళ్లు మాయంకాలేదని పోలసుల గుర్తింపు



హైదరాబాద్,మే20(సాక్ష్యం): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రాజ్‌భవన్ చోరీ కేసులో మరో ట్విస్ట్ బయటపడింది. తోటి మహిళా ఉద్యోగిని ఫోటోలు మార్ఫింగ్ చేసి రాజభవన్ ఉద్యోగి భయభ్రాంతులకు గురిచేసినట్లు పోలీసులు విచారణలో బయటపడింది. రాజ్‌భవన్‌లో చోరీ కేసులో నిందితుడిని పంజాగుట్ట పోలీసులు రెండుసార్లు అరెస్ట్ చేశారు. మార్ఫింగ్ ఫోటో విషయంలో మొదటి సారి అరెస్ట్ చేయగా.. రెండో సారి రాజభవన్‌లోని హార్డ్ డిస్క్ చోరీ కేసులో నిందితుడిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సస్పెండ్ అయినప్పటికీ సెక్యూరిటీ–ని మాయ చేసి నైట్ –టైంలో

మిగతా 3 లో..

# సంపాదకీయం

## ట్రంప్ తీరుతో ఆర్థికరంగంపై ప్రభావం !

దేశీయంగా వృద్ధి తగ్గడం మారకంపై తీవ్రంగా పడుతోంది. అయమెనికా దూకుడు విధానాలు, భారత్ లక్ష్యంగా విపరీతంగా టారిఫ్‌లు విధించడంతో అంతర్‌ఆజతీయంగా భారత్ మార్కెట్లు కూడా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. మనెగుమతలుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ క్రమంలో అమెరికా తీరు భారత్కు పరీక్షా మారింది. చైనా ఎదురుదాడితో కొంత మేరకు దిగి వచ్చిన ట్రంప్ భారత్ విషయంలో మంకుపట్టుతో ఉన్నారు. మరీ ముఖ్యంగా ఇటీవలి పాక్‌తో కాల్పుల తరవాత ట్రంప్ తీరులో మార్పు మరీ విపరీతంగా ఉంది. రోణ రంగంలో భారత్ ఆధిపత్యాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. భారత్‌ను ఇరుకున పెట్టే చర్యలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. భారత్‌తో సంబంధాలు, వాణిజ్యం విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలను కలిగిస్తున్నది. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడు అయినప్పటి నుంచి పలు వ్యతిరేక నిర్ణయాలు ప్రకటిస్తున్నారు. ట్రేడ్ టారిఫ్‌లు, ఇటీవల భారత్–పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులలో ఆయన వ్యవహరించిన తీరు, కాశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వంపై ప్రతిపాదన తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసింది. అరబ్ దేశాల పర్యటనలో ఉన్న ట్రంప్.. విదేశీ గడ్డపై మాట్లాడుతూ భారత్‌లో యాపిల్ కంపెనీ కార్యకలాపాలపై అసంతృప్తి వెళ్లగక్కిన తీరు కూడా ఆందోళనను, అనుమానాలను రేకెత్తించింది. ఈ క్రమంలో రోజురోజుకు రూపాయి విలువ పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మన ఆర్థిక వ్యవస్థ బలంగా లేదనడానికి ఇంతకన్నానిదర్శనం అక్కర్లేదు. గత కొన్ని మాసాలుగా రూపాయి పతనం వల్ల దిగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అలాగే విదేశీ మారక నిల్వలపై కూడా ప్రభావం పడుతోంది. రూపాయిని నిలబెట్టే చర్యలేవీ ప్రభుత్వం తీసుకోవడం లేదు. దీంతో ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరిగి, పేదలకు శరాఘాతంగా పరిణమిస్తోంది. డాలర్‌కు రూ.85.50 మధ్య మారకపు రేటు కొనసాగుతోంది. తాజాగా 86కు చేరువలో ఉంది.రిజర్వుబ్యాంక్ దగ్గర ఉన్న విదేశీ మారక నిల్వలను మార్కెట్ లోకి అదనంగా విడుదల చేసినప్పటికీ, రూపాయి విలువ పతనం ఆగడంలేదు. ఇబ్బడిముబ్బడిగా దిగుమతులు కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. అలాగే జివిస్టీ పోటుతో దేశీయంగా ధరలు విపరీతంగా పెరుగుతూ పోతున్నాయి. దీనిని తగ్గించాలన్న డిమాండ్‌ను పట్టించు కోవడం లేదు. ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచే చర్యలేవీ చేయడం లేదు. రూపాయి విలువ డాలర్÷–తో పోల్చుకున్నప్పుడు అతి తక్కువకు పడిపోయింది. విదేశీ మారకద్రవ్యాన్ని వివిధ కరెన్సీలలో దాచుకుంటారు. ఆ విధంగా కొంత యూరోల రూపంలో దాచినది ఉంది. యూరో విలువ కూడా డాలర్ తో పోల్చినప్పుడు తగ్గింది. ఆ విధంగా కూడా మన విదేశీ కరెన్సీ నిల్వల విలువ డాలర్‌తో పోల్చి నప్పుడు తగ్గింది. రూపాయి విలువ పడిపోకుండా నిలబెట్టడానికి ఆర్‌బిఐ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయినా కూడా రూపాయి విలువ పడిపోతోంది. రూపాయి విలువ పడిపోవడం అనేది సామాన్యులకు భారంగా మారింది. దేశీయంగా కఠినచర్యలు తీసుకుంటే ఈ దుస్థితిరాదు. రూపాయి విలువ పడిపోవడం కారణంగా పెట్రో దిగుమతులకు ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుంది. దాని వలన పెట్రోలు డీజిల, వంటగ్యాస్ ధరలు మరింత పెరుగుతున్నాయి. అది ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. ఈ ద్రవ్యోల్బణం విదేశీ మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోడానికి దారి తీస్తుంది. ఆ విధంగా ద్రవ్యోల్బణం కారణంగా రూపాయి విలువ పతనం అన్న చక్ర భ్రమణం సాగుతోంది. రూపాయి విలువ పడిపోవడం కారణంగా మన దిగుమతులు మరింత ప్రియం అవుతున్నాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడమనే ప్రహసనం చివరికు ప్రజల కొనుగోలు శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. విదేశీ విద్య మరింత భారం అవుతోంది. విదేశీ ప్రయాణాలు కూడా భారంగా మారుతున్నాయి. మొత్తంగా రూపాయి విలువ పడిపోవడం అనేది ప్రజల మీద మరింత పెద్ద దాడిగా పరిణమిస్తుంది. ఒకవేళ ఏదైనా తాత్కాలిక పరిణామం కారణంగా రూపాయి విలువ పడిపోతే, తిరిగి కొద్దికాలంలోనే మళ్ళీ కోలుకుని పెరిగే అవకాశం ఉంటుంది. అయితే, ప్రస్తుతం రూపాయి విలువ పతనానికి కారణాలు వ్యవస్థీకృతమైనవిగా భావించాలి. విదేశీ చెల్లింపుల లోటు పెరిగిపోడానికి కారణం విదేశీ వ్యాపారంలో ఎగుమతులకన్నా దిగుమతుల విలువ ఎక్కువగా ఉండడం అని గుర్తించాలి. మన ఎగుమతులు పెరుగుతున్న వేగంతో పోల్చినప్పుడు దిగుమ మరోవైపు దిగుతులు ఇంకా వేగంగా పెరిగి పోతున్నాయి. అయితే దీనిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం తప్ప రూపాయి బలోపేతనాకి తీసుకుంటున్న చర్యలు కానరావడం లేదు.గత ఆర్థిక సంవత్సరం 2024–25 జనవరి– మార్చి త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి 6.9 శాతంగా నమోదు కావొచ్చని ఇక్రా అంచనా వేసింది. 2024–25 మొత్తం మీద వృద్ధి 6.3 శాతంగా ఉండనుందని పేర్కొంది. ఫిబ్రవరిలో జాతీయ గణాంక కార్యాలయం (ఎన్‌ఎస్‌ఓ) అంచనా వేసిన 6.5 శాతం కంటే ఇది తక్కువ. జూన్, సెప్టెంబరు, డిసెంబరు త్రైమాసికాల్లో వృద్ధి వరుసగా 6.5 శాతం, 5.6 శాతం, 6.2 శాతంగా నమోదైంది. 2024–25లో ఎన్‌ఎస్‌ఓ వృద్ధి అంచనా 6.5 శాతాన్ని అందుకోవాలంటే, నాలుగో త్రైమాసికంలో 7.6 శాతం వృద్ధిని సాధించాల్సి ఉంది. మే 30న 2024–25 నాలుగో త్రైమాసికంతో పాటు– పూర్తి ఆర్థిక సంవత్సరానికి జీడీపీ గణాంకాలను ఎన్‌ఎస్‌ఓ ప్రకటించనుంది. గత ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాల్లో వృద్ధి గణాంకాల్లో సవరింపులు ఉంటే తప్పా, వృద్ధి 6.3 శాతానికి పడిపోనుంది. 2023–24లో జీడీపీ వృద్ధి 9.2 శాతంగా నమోదైంది. నాలుగో త్రైమాసికంలో ప్రైవేట్ వినియోగం, పెట్టు–బడుల ధోరణులు సరిగ్గా లేవని, టారిఫ్ సంబంధిత అనిశ్చితులు ఇందుకు తోడయ్యాయని ఆర్థికవేత్తలు తెలిపారు.



# కాళేశ్వరం కమిషన్ దూకుడు

మొదటిపేజీ తరువాయి..

గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారం లో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు– చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలలపాటు అంటే జూలై 31 వరకు పొడిగించింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్‌ఈలతో పాటు– రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్లరూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి.. వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు– బహిరంగంగా విచారించింది. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ విచారణ చేసింది. ఈ ఏడాది పాటు– సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా.. ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు– సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు– ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు– తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్.. కేసీఆర్‌ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటలకు నోటీసులు పంపించింది. అయితే కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కుంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

అందుకోసం 6 వేల మంది సర్వేయర్లను కొత్తగా నియమిస్తున్నట్లు– చెప్పారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో భూ భారతి కోసం అధికారులు గ్రామాల్లోకి వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో పేద వారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని సూచించారు.



రెవిన్యూ అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రతి సర్వే నెంబర్ ను తెలిపేలా భూములకు భూదార్ కార్డులు ఇస్తామని ఈ సందర్భంగా చెప్పారు. భూ సమస్యల పరిష్కారం రాబోయే రోజుల్లో ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని భరోసా ఇచ్చారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3 వేల 5 వందల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శమని ఐటీ– శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన.. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ బాగాలేకున్న సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపడం లేదన్నారు. పేదవారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల హామిలో భాగంగా ధరణి స్థానంలో భూభారతీ రెవిన్యూ చట్టం తీసుకొచ్చామని.. రాష్ట్రం నిధుల లేమితో సతమత మవుతున్న ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతున్నామని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయారు

మొదటిపేజీ తరువాయి..

మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ చిన్న యుద్ధం అని అభివర్ణించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ముందే ప్రధాని నరేంద్రమోడీకి సమాచారం ఉందని ఆరోపించారు. ఆ తర్వాతే ఆయన తన పర్యటనను రద్దు చేసుకున్నారని ఖర్గే మరోసారి అన్నారు. దాడి జరిగే అవకాశం ఉందని ప్రజలకు ముందే ఎందుకు తెలియజేయలేదు అని ప్రశ్నించారు. కర్ణాటకలో జరిగిన సమర్పణ సంకల్ప ర్యాలీలో పాల్గొన్న ఖర్గే మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఏప్రిల్ 17న కాశ్మీర్‌లో పర్యటించి ఉండాల్సింది, కానీ నిఘా వర్గాల సమాచారం మేరకు రద్దు చేసుకున్నారని, దీని గురించి మీకు ముందే తెలుసా..? అని ప్రధానిని ప్రశ్నించారు. దీని గురించి ఎందుకు ప్రజలకు సమాచారం ఇవ్వలేదు, ముందే హెచ్చరించి ఉంటే 26 మంది ప్రాణాలను కాపాడగలిగే వాళ్లం అని అన్నారు. ఇప్పుడు అక్కడక్కడ చిన్న యుద్ధాలు జరుగుతున్నాయి. పాకిస్తాన్ చైనా మద్దతుతో భారతదేశాన్ని తక్కువ అంచనా వేస్తోందని అన్నారు. 26మంది పౌరులు మరణించగా, ప్రధాని మోదీ బీహార్‌లో ర్యాలీ నిర్వహించడంలో బిజీగా ఉన్నారు. రెండు అఖిలపక్ష సమావేశాలు జరిగాయి, ప్రధానమంత్రి కూడా హాజరు కాలేదు. మేము ఆ సమావేశాలకు దూరంగా ఉంటే, మమ్మల్ని దేశద్రోహులుగా పిలుస్తారు. కానీ మోదీ వాటిని సమావేశాలకు రాకుంటే, దానిని దేశభక్తిగా ముద్ర వేస్తారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు ఎందుకని ఖర్గే ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా తీవ్రంగా స్పందించారు. దేశాన్ని, సాయుధ దళాల ధైర్యాన్ని మోసం చేయడమే అని అన్నారు. 'ఆపరేషన్ సిందూర్ ఒక చిన్న యుద్ధం అని ఖర్గే జీ చెబుతున్నారు. మన సాయుధ దళాలు పాకిస్తాన్‌లోకి ప్రవేశించి అక్కడ తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడి చేశాయని, 100 మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రాహుల్ గాంధీ, ఖర్గే జీ అర్థం చేసుకోలేకపోతున్నారా? పాకిస్తాన్ 11 వైమానిక స్థావరాలు ధ్వంసం అయ్యాయి, నేడు పాకిస్తాన్ బాధతో ఏడుస్తోందని అన్నారు.

## విదేశాంగ విధానంపై ప్రపంచ దేశాలకు వివరణ

మొదటిపేజీ తరువాయి..

ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. తన తార్కిక, భాషా పటిమకు అనుగుణంగా ప్రధాని మోదీ ఎంపిక ఉందని వ్యాఖ్యానించారు. విమర్శకులను తికమక పెట్టేలా ఉన్న ప్రధాని నిర్ణయం అత్యున్నత పాలనా ప్రమాణాలకు అనుగుణంగా ఉందనీ కితాబునిచ్చారు.

## తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా?

### మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్ధరించాలి
### పెంచిన జీతాలు ఎలా తగ్గిస్తారో చెప్పాలి
### సీఎం రేవంత్‌కు హరీష్‌రావు బహిరంగ లేఖ

హైదరాబాద్,మే20(సాక్ష్యం):
మినీ అంగన్వాడీ కార్యకర్తలను అంగన్వాడీలుగా గుర్తించి పూర్తి జీతం చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలుగా గుర్తించి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇప్పటికీ పెరిగిన జీతం ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఇచ్చిన జీవోను కాపీ కొట్టి రేవంత్ సర్కార్ ప్రచారం చేసుకున్నదని మండిపడ్డారు. మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి గతేడాది కాలంగా వారిని పాత జీతానికే పని చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జీతాన్ని రూ.13,650 నుంచి తిరిగి రూ.7,800కి తగ్గించడం దారుణమని, బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమోనని ఎద్దేవా చేశారు. అన్నింటా తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ రాశారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్‌చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను నియమించాలన్నారు. మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొడుతున్నాదని మండిపడ్డారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

# కాళేశ్వరం కమిషన్ నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

నోటీ–సులు జారీ చేసిన సంగతి తెలిసిందే. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌కు కూడా కమిషన్ నోటీసులిచ్చింది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ చేస్తోంది. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారికి కమిషన్ నోటీ–సులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది.మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు– అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పా–టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ–కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది. నోటీసులు జారీ అయిన నేపథ్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ నోటీ–సులను ఖండిస్తూ ఆమె తన అధికారిక సోషల్ మీడియా ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా ఆమె, ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ కి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు... కాంగ్రెస్ కమిషన్ అని మరోసారి తేటతెల్లమైందని అన్నారు. కాళేశ్వరం ప్రజా ప్రయోజనాల కోసం నిర్మించిన బృహత్ ప్రాజెక్టు. తెలంగాణ ప్రజల తరతరాల దాహార్తిని తీర్చడానికి, తెలంగాణ పొలాల్లోకి గోదావరి నీళ్లను గళగళా తరలించడానికి కట్టిన ప్రాజెక్టు. తాను కలలు గన్న తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ గారు కట్టిన ప్రాజెక్టే కాళేశ్వరం అంటూ తెలిపారు. ఇది రాజకీయ కక్షతో, కుట్రతో ఇచ్చిన ఈ నోటీ–సులు, వేసిన కమిషన్లు కాలక్రమంలో తప్పకుండా న్యాయాన్ని గెలిపిస్తాయి. నిజాలన్నీ బయటకు వస్తాయని, రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు–నాట్లు– ఆమె రాసుకొచ్చారు. చూడాలి మరి నేడు జారీ అయినా నోటీ–సులకు ఎలాంటి సమాధానాలు ఇవ్వబోతున్నారో నాయకులు. ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ గారికి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు– చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీ–సులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.


## కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

ప్లాట్ నెం. 28, బ్రహ్మరాంబిక కాలనీ, బీరంగూడ, ఆర్‌సి పురం, హైదరాబాద్-502032,
ఫోన్ నెంలు. 08455-280777, ఇ-మెయిల్: ramachandrapuram@canfinhomes.com,
వెబ్‌సైట్: www.canfinhomes.com, CIN No. L85110KA1987PLC008699

### స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1)లోని నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన.**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, రామచంద్రాపురం బ్రాంచ్** వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని డిమాండ్ నోటీసులోని సంబంధిత తేదీల నాటికి సంబంధిత రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారికి రావలసిన దిగువ తెలియజేయబడిన బకాయి మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీ & ఇతర చార్జీలతో వసూలు చేసుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలానే", "ఎక్కడ ఏది ఉంటే అదే", మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **09.06.2025న** విక్రయించబడును.

| క్ర. సం. | రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు | డిమాండ్ నోటీసు తేది | రావలసిన బకాయి మొత్తం | రిజర్వు ధర | బయానా | స్వాధీనతా రకం | ఆస్తి వివరణ |
|---|---|---|---|---|---|---|---|
| 1 | **1. బల్లంకి రామకృష్ణ** ఫ్లాట్ నెం. 102, ద్వారక సాయి రెసిడెన్సీ, చందానగర్ గ్రా॥, శేరిలింగంపల్లి మం॥, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్. **2. లేట్ శ్రీమతి బల్లంకి సుధారాణి చట్టబద్ధ వారసులు** నివాసం: ఇం.నెం. 278, బిహెచ్ఇఎల్, టిప్ టాప్ దగ్గర, హైదరాబాద్–502032 (చివరిగా తెలిసిన చిరునామా) | 20.05.2025 | **రూ. 28,47,877/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల నలభై ఏడు వేల ఎనిమిది వందల డెబ్బై ఏడు మాత్రమే)** | **రూ. 26,00,000/-** | **రూ. 2,60,000/-** | **భౌతికముగా** | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥, చందానగర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 360/భాగములో 463 చ॥గ॥లలో 33 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెం. 39లోని ద్వారకా సాయి రెసిడెన్సీ నందు 843 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, కామన్ ఏరియాలతో కలుపుకొని మొదటి అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 102 యావదాస్తి. **ప్లాట్ యొక్క సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 37, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 38. **ఫ్లాట్ యొక్క సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఫ్లాట్ నెం. 101, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం. **తెలిసినంతవరకు తాకట్టురుణభారాలు** |
| 2 | **1. కౌస్తవ్ కుమార్ రాయ్ మౌలిక్ (రుణగ్రహీత),** ప్లాట్ నెం. 33 మరియు 35, ఫ్లాట్ నెం. 302, సత్యప్రభ కోర్ట్స్ అపార్ట్‌మెంట్, జూపిటర్ కాలనీ, రోడ్ నెం. 3, సిఖ్ రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ–500009. **2. కౌస్తవ్ కుమార్ రాయ్ మౌలిక్ (రుణగ్రహీత),** ఫ్లాట్ నెం. 502, 5వ అంతస్తు, పబ్బాతి మాన్షన్, సుభాష్ నగర్, జీడిమెట్ల గ్రా॥, కుత్బుల్లాపూర్ మం॥ మరియు జిహెచ్ఎంసి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా. **3. కళ్యాణ్ కుమార్ రాయ్ మౌలిక్ (హామీదారు),** ఫ్లాట్ నెం. 502, 5వ అంతస్తు, పబ్బాతి మాన్షన్, సుభాష్ నగర్, జీడిమెట్ల గ్రా॥, కుత్బుల్లాపూర్ మం॥ మరియు జిహెచ్ఎంసి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా. | 20.05.2025 | **రూ. 48,29,218/- (రూపాయలు నలభై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల రెండు వందల పద్దెనిమిది మాత్రమే)** | **రూ. 42,80,000/-** | **రూ. 4,28,000/-** | **భౌతికముగా** | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ రెవెన్యూ మం॥, జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ క్రింద, జీడిమెట్ల గ్రా॥, సుభాష్ నగర్ వద్ద సర్వే నెం. 246లో 387 చ॥గ॥లలో 39.59 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెం. 82లోని పబ్బాతి మాన్షన్ అను భవనము నందు 1000 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, కామన్ ఏరియాలతో కలుపుకొని మరియు ఒక కార్ పార్కింగ్‌తో సహా నివాస ఫ్లాట్ నెం. 502 (5వ అంతస్తు) యావదాస్తి. **మొత్తం ఆస్తి యొక్క సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 82 భాగము మరియు పొరుగువారి భూమి, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు, **5వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 502 యొక్క సరిహద్దులు:** ఉత్తరం: లిఫ్ట్ మరియు ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్ & ఖాళీ ప్రదేశం. **తెలిసినంతవరకు తాకట్టురుణభారాలు** |
| 3 | **1. అర్జున్ సింగ్ (రుణగ్రహీత),** ఇం.నెం. 13-6-916/9/బి/1, కార్వాన్, ఆసిఫ్ నగర్, హైదరాబాద్–500006. **2. నిర్మ బాయి (సహ–రుణగ్రహీత),** ఇం.నెం. 13-6-916/9/బి/1, కార్వాన్, ఆసిఫ్ నగర్, హైదరాబాద్–500006. **3. అర్జున్ సింగ్ (రుణగ్రహీత),** ఫ్లాట్ నెం. 501, 5వ అంతస్తు, పిపిఆర్ నిర్మల నిలయం, మున్సిపల్ నెం. 2-2-3/222 నుండి 225, విద్యా నగర్, హైదరాబాద్. **4. నిర్మ బాయి (సహ–రుణగ్రహీత),** ఫ్లాట్ నెం. 501, 5వ అంతస్తు, పిపిఆర్ నిర్మల నిలయం, మున్సిపల్ నెం. 2-2-3/222 నుండి 225, విద్యా నగర్, హైదరాబాద్. | 20.05.2025 | **రూ. 34,55,016/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల యాభై ఐదు వేల పదహారు మాత్రమే)** | **రూ. 23,00,000/-** | **రూ. 2,30,000/-** | **భౌతికముగా** | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, విద్యా నగర్ వద్ద మున్సిపల్ నెం. 2-2-3/222 నుండి 225 లలో 544 చ॥గ॥లలో 22 చ॥గ॥లు లేదా 18.39 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన టిఆర్‌టి నెం. 213, 214, 215 మరియు 216లలోని పిపిఆర్ నిర్మల నిలయం నందు 700 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో నిర్మించబడిన (కామన్ ఏరియాలతో కలుపుకొని) మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో సహా 5వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 501 యావదాస్తి. **మొత్తం ఆస్తి యొక్క సరిహద్దులు:** ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: రోడ్డు, **ఫ్లాట్ నెం. 501 యొక్క సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం. **తెలిసినంతవరకు తాకట్టురుణభారాలు** |

అమ్మకం యొక్క వివరణాత్మక నియమనిబంధనలు అధికారిక వెబ్‌సైట్ **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** (www.canfinhomes.com)లో ఏర్పాటు చేయబడును. దిగువ లింక్ **https://www.canfinhomes.com/SearchAuction.aspx** ను రెఫర్ చేయగలరు.

తేది: 20.05.2025,
ప్రదేశం: రామచంద్రాపురం

సం/- అధీకృత అధికారి,
కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్



## కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

ప్లాట్ నెం. 28, బ్రహ్మరాంబిక కాలనీ, బీరంగూడ, ఆర్‌సి పురం, హైదరాబాద్-502032,
ఫోన్ నెంలు. 08455-280777, ఇ-మెయిల్: ramachandrapuram@canfinhomes.com,
వెబ్‌సైట్: www.canfinhomes.com, CIN No. L85110KA1987PLC008699

### స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింద సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/హామీదారులను నోటీసులో తెలిపిన బకాయి మొత్తం వసూలయ్యే తేది వరకు ఒప్పంద రేట్ల వంతున తదుపరి వడ్డీతో నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీతలు రుణ బకాయి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు దిగువ తెలిపిన తేదీన స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు | ఆస్తి యొక్క వివరణ | డిమాండ్ నోటీసు తేది | బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ రేనగి గాయత్రి తండ్రి శ్రీనివాసులు మరియు (హామీదారు) శ్రీ పెల్లూరి రవి కుమార్ తండ్రి సుబ్బరాయులు పెల్లూరి | బాచుపల్లి మం॥, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి గ్రా॥, ప్రశాంతి పారడైజ్ వద్ద సర్వే నెంలు. 147, 148, 156/భాగము, 161, 180/ఎ, భూమి విస్తీర్ణము 22 చ॥గ॥లు (799.98 చ॥గ॥లలోనిది) కలిగిన సాత్విక్ హైట్స్, బ్లాక్ నెం. 180, ప్లాట్ నెం. 15,16,17, బిల్టప్ ఏరియా 750 చ॥అ॥లు (కామన్ ఏరియాలు కలుపుకొని), కార్ పార్కింగ్ 80 చ॥అ॥లు, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం. జి-1. | 15.03.2025 | రూ. 31,43,502/- (రూపాయలు ముప్పై ఒక్క లక్ష నలభై మూడు వేల ఐదు వందల రెండు మాత్రమే) మరియు రూ. 7,80,255/- (రూపాయలు ఏడు లక్షల ఎనభై వేల రెండు వందల యాభై ఐదు మాత్రమే) | 20.05.2025 |
| 2 | శ్రీ నలబోతుల ప్రసాద్ తండ్రి మోహన్ రావ్ మరియు శ్రీమతి నలబోతుల లక్ష్మీ దేవి భర్త ఎన్ ప్రసాద్ | తెలంగాణ-502319, సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మం॥, ఇంద్రేశం గ్రా॥ వద్ద సర్వే నెం. 163లో భూమి విస్తీర్ణం 31.25 చ॥గ॥లు (600 చ॥గ॥లలోనిది) కలిగిన ఫ్లాట్ నెం. డి-46, డి-47, డి-48, బ్లాక్ డి, సన్‌రైజ్ క్లాసిక్, బిల్టప్ ఏరియా 1150 చ॥అ॥లు (కామన్ ఏరియాలు & కార్ పార్కింగ్ కలుపుకొని), గ్రౌండ్ ఫ్లోర్ (యజమాని భూమి వాటా), ఫ్లాట్ నెం. జి-3 యావదాస్తి. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. డి-53, డి-54, డి-55, తూర్పు: ప్లాట్ నెం. డి-49, పడమర: ప్లాట్ నెం. డి-45. **ఫ్లాట్ యొక్క సరిహద్దులు:** ఉత్తరం: 6'-0" వెడల్పు కారిడార్, దక్షిణం: ఓపెన్ డక్ట్, తూర్పు: 6'-0" వెడల్పు కారిడార్, పడమర: 4'-0" వెడల్పు కారిడార్. | 15.03.2025 | రూ. 26,04,256/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల నాలుగు వేల రెండు వందల యాభై ఆరు మాత్రమే) మరియు రూ. 15,36,932/- (రూపాయలు పదిహేను లక్షల ముప్పై ఆరు వేల తొమ్మిది వందల ముప్పై రెండు మాత్రమే) | 20.05.2025 |

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ ఒక్కొక్క ఆస్తికి ఎదురుగా తెలిపిన మొత్తమును మరియు విడిపించుకునే తేదీ వరకు అందుమీద వడ్డీ కొరకు సిఎఫ్‌హెచ్ఎల్ వారి ఛార్జ్‌కి లోబడియుండునని ముఖ్యంగా రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
**గమనిక:** కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా ఇంతకుముందు ఇచ్చిన స్వాధీన నోటీసు ఉపసంహరించబడింది.

తేది: 20.05.2025,
ప్రదేశం: రామచంద్రాపురం

సం/- అధీకృత అధికారి,
కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

# రాజ్‌భవన్ చోరీ కేసులో ట్విస్ట్

ఎంట్రీ– ఇచ్చినట్లు– పోలీసులు గుర్తించారు. అయితే ఆ ఉద్యోగి వారంలో రెండు సార్లు అరెస్ట్ కావడం సంచలనం రేపుతోంది. రాజ్ భవన్‌లో ఉద్యోగం చేస్తున్న శ్రీనివాస్ తన తోటి మహిళకు కొన్ని మార్ఫింగ్ ఫోటోలను చూపించాడు. ఎవరో తనకు ఈ ఫోటోలు పంపిస్తున్నాడు జాగ్రత్త అని చెప్పాడు. ఇంకా చాలా ఫోటోలను తన సిస్టంకు కూడా పంపించాడని భయపెట్టాడు. దీంతో కలవరానికి గురైన మహిళ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు..ఆ మార్ఫింగ్ ఫోటోలను శ్రీనివాస్ పంపించాడని తేల్చారు. దీంతో వెంటనే శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి వారం కింద రిమాండ్‌కు పంపారు. ఈ ఘటనతో రాజ్‌భవన్ అధికారులు శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశారు. జైలుకు వెళ్లిన శ్రీనివాస్ రెండు రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు.
జైలు నుంచి వచ్చిన అతడు రాత్రి సమయంలో సెక్యూరిటీని మభ్యపెట్టి లోపలికి వెళ్ళాడు. తన కంప్యూటర్‌లో ఉన్న హార్డ్ డిస్క్‌ను చోరీ చేసుకుని వెళ్ళిపోయాడు. ఈ సంఘటనపై పోలీసులకు రాజభవన్ అధికారులు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన అధికారులు సీసీ కెమెరాల ద్వారా శ్రీనివాస్ చోరీని గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసిన పోలీసులు హార్డ్ డిస్క్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ హార్డ్ డిస్క్‌లో మహిళకు సంబంధించిన ఫోటోలు ఉ ండడంతో ఆ సాక్ష్యాలను డిలీట్ చేసే ప్రయత్నంలో చోరీకి పాల్పడ్డాడని తెలిసింది. దీంతో శ్రీనివాస్‌ను పోలీసులు రెండో సారి జైలుకు పంపారు. తొలుత రాజ్‌భవన్‌లో జరిగిన చోరీ కీలక హార్డ్ డిస్కులు, ఫైళ్లు మాయం అయినట్లు– ప్రచారం జరిగింది. అయితే ఫైళ్ల మాయంపై పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్ వివరణ ఇచ్చారు. రాజ్ భవన్‌లో పనిచేసే ఓ మహిళ.. తన ఫోటోలను ఐటీ– ఉద్యోగి శ్రీనివాస్ మార్ఫింగ్ చేసినట్లు– తెలిపారు. మహిళ ఫిర్యాదు మేరకు ఈనెల 12న శ్రీనివాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని.. ఈ ఘటన తర్వాత శ్రీనివాస్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారన్నారు. మార్ఫింగ్ చేసిన ఫోటోలు, వీడియోలు ఉన్న హార్డ్ డిస్కుల కోసం శ్రీనివాస్ మళ్ళీ రాజ్ భవన్‌కు 14న వచ్చాడని.. హెల్మెట్ ధరించి హార్డ్ డిస్కులను దొంగలించా దన్నారు. దీనిపై దర్యాప్తు చేసి శ్రీనివాస్‌పై మరో కేసు నమోదు చేశామని.. 15న అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామని తెలిపారు. రాజ్ భవన్‌లో ఎలాంటి డాక్యుమెంట్లు–, ఫైల్స్ చోరీ అవ్వలేదని.. రాజ్ భవన్‌లో ఎలాంటి బయట వ్యక్తుల చోరీ జరగలేదని ఏసీపీ మోహన్ కుమార్ స్పష్టం చేశారు.

## కాళేశ్వరం విచారణను నీరుగార్చే కుట్ర

ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు కొన్ని వేల కోట్లు– ఖర్చు చేసి కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తి చేశారని ప్రభాకర్ అన్నారు. సాగునీరు ఇచ్చే సమయానికి ఆ ప్రాజెక్టు కుంగిపోయిందని చెప్పారు. రేవంత్ ప్రభుత్వం ధాన్యాన్ని కొనకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు.



దళారులకు ధాన్యం వదిలిపెట్టడంతో ఇష్టారాజ్యంగా మారిందని విమర్శించారు. ధాన్యం కొనేవారు లేక రైతులు నష్టపోతున్నారని అన్నారు. ధాన్యం కేంద్రాలను మండల స్థాయిలో ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. ఈ అంశంపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తానని చెప్పారు. బీర్లు, భూములు అమ్ముతున్న ప్రభుత్వం తాజాగా రాష్ట్రమంతా అందాల భామలను తిప్పుతోందని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదల చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి ఆలస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎంపిక రొటీన్ ప్రాసెస్‌లో జరుగుతుందని తెలిపారు. త్వరలో అధ్యక్షుడి ఎంపిక ఉంటుందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు.

# యూ ట్యూబర్ జ్యోతి మల్హోత్రాపై ప్రశ్నల వర్షం

కేసులను మరింత లోతుగా దర్యాప్తు చేస్తుంది. కాగా, పాకిస్తాన్ ఇంటెలెజెన్స్ ఆపరేటివ్స్‌తో జ్యోతి మల్హోత్రాకు ఉన్న సంబంధాలు, ఆమె అంతర్జాతీయ పర్యటనలు, సమాచార బదిలీపై మరిన్ని వివరాలను సేకరించడానికి ఈ ఏజెన్సీ ఎం–కై–÷–వరీ చేయనుంది. అయితే, జ్యోతి మల్హోత్రా వెనుక భారీ కుట్ర దాగి ఉందని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి. యూట్యూబర్ జ్యోతితో సహా మొత్తం 14 మంది పాక్ గూఢచారులను ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో అరెస్టు చేశారు. ఈ వ్యక్తులు పాకిస్తాన్ ఐఎస్ఐకి ఏజెంట్లు–గా, ఇన్ఫార్మర్లుగా పని చేసినట్లు విచారణలో తేలింది. గత రెండు వారాలుగా నార్త్ ఇండియాలోని వివిధ ప్రాంతాల్లో ఈ అరెస్టులు కొనసాగాయి. దర్యాప్తు సంస్థలు జ్యోతి మల్హోత్రాతో సంబంధం ఉన్న దేశంలోని ఇతర వ్యక్తులను కూడా విచారణ చేస్తున్నారు. ఈ కుట్రలో పాకిస్తాన్ హైకమిషన్ అధికారుల పాత్రపై కూడా ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పై అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు వివిధ కోణాల్లో ఆమె నుంచి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్, దుబాయ్‌ల్లో ఆమె చేసిన పర్యటనలపై వారు ప్రధానంగా దృష్టిసారించారు. నిందితురాలిని విచారించేందుకు ఎన్ఐఏ బృందం ఇక్కడికి వచ్చిందని హిస్సార్ ఎస్పీ శశాంక్‌కుమార్ సావన్ మీడియాకు వెల్లడించారు. ఇప్పటివరకు సేకరించిన సమాచారం ప్రకారం 2018లో ఆమెకు పాస్‌పోర్టు వచ్చింది. 2028 వరకు దానికి గడువు ఉంది. పాస్‌పోర్టు వచ్చినప్పటినుంచి ఆమె పాకిస్థాన్, చైనా, దుబాయ్, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, ఇండోనేసియాల్లో ప్రయాణించింది. ఆ పర్యటనల గురించి సమాచారం సేకరిస్తున్నాం అని ఓ అధికారి వివరాలు వెల్లడించారు. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీకి అప్పగించే అంశాన్ని హోంశాఖ పరిగణనలోకి తీసుకోవచ్చు. పాక్ హైకమిషన్ అధికారులు, పాక్ ఇంటిలిజెన్స్ విభాగానికి చెందిన వ్యక్తులు.. ప్రచారం కోసం, సమాచారాన్ని సేకరించడానికి ఇన్ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లను ఉపయోగించు కుంటున్న కుట్ర కోణాన్ని దర్యాప్తు చేసేందుకు ఆ మేరకు నిర్ణయం తీసుకోవచ్చని తెలుస్తోందని సమాచారం. తాజా అరెస్టులతో భారత్‌లో గూఢచర్యం నెట్‌వర్క్‌ను నిర్వహించడానికి సాంకేతికతను ఉపయోగించుకుంటున్న తీరు బయటపడిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. పాక్–ఆఫ్ఘన్ సరిహద్దు వరకు జ్యోతికి సంబంధాలు ఉన్నాయని తెలిపాయి. ఆ సరిహద్దు ప్రాంతం ఉగ్రవాద కార్యకలాపాలకు పేరు పొందింది. అలాగే మనుషుల సంచారంపై ఆంక్షలు ఉ న్నాయి. పాకిస్థాన్‌తో సంబంధం ఉన్న గూఢచర్య నెట్‌వర్క్‌పై అధికారులు ఉ క్కుపాదం మోపుతున్నారు. రెండు వారాల వ్యవధిలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా 12 మందిని అరెస్టు చేశారు. పంజాబ్‌లో ఆరుగురు, హరియాణాలో ఐదుగురు, ఉ త్తర్‌ప్రదేశ్‌లో ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు– అధికారులు తెలిపారు. నిందితులు పాక్ నిఘా వర్గాలకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు– ఇప్పటివరకు చేపట్టిన దర్యాప్తులో వెల్లడైందన్నారు. వారి ఆర్థిక లావాదేవీలను సునిశితంగా పరిశీలిస్తున్నామని, ఎలక్ట్రానిక్ పరికరాల ఫోరెన్సిక్ విశ్లేషణ కూడా జరుగుతోందని చెప్పారు.

## గల్జార్‌హౌజ్ అగ్నిప్రమాదం

సిఎండి ముషారఫ్ వంటి కీలక పదవులలో ఉన్న అధికారులను నియమించారు. ఈ కమిటీ బాధ్యత, గుల్జార్ హౌజ్ అగ్ని ప్రమాదం జరిగిన కారణాలు, ఘటన అనంతరం తీసుకున్న చర్యలు తదితర అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయడం. కేవలం కారణాలపై నివేదిక తయారు చేయడమే కాకుండా, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ప్రజలకు ఎలా అవగాహన కల్పించాలి, క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పులు చేయాలి వంటి విషయాలపై కమిటీ–



స్పష్టమైన ప్రతిపాదనలు సమర్పించనుంది. ఘటనపై నివేదిక అందిన అనంతరం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ఉ న్నతాధికారులు సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటారని మంత్రి పొన్నం వెల్లడించారు. ప్రజల ప్రాణాలు విలువైనవని, భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వదని ఆయన స్పష్టం చేశారు. ఇటు–వంటి ఘటనలపై సున్నితంగా స్పందించడమే కాకుండా, తక్షణమే పరిష్కార మార్గాలు అన్వేషించడంలో రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ఈ కమిటీ– ఏర్పాటు– ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు.

# వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ ధర్మాసనానికి తెలిపారు. కోర్టు మూడు అంశాలను గుర్తించిందని తుషార్ మెహతా తెలిపారు. ఆ మూడు అంశాలపై సమాధానం ఇచ్చామని.. తాజాగా పిటిషనర్లు లిఖితపూర్వక సమర్పణల్లో అనేక ఇతర అంశాలను లేవనెత్తుతున్నారన్నారు. తాము మూడు అంశాలపై అఫిడవిట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలనేది కేంద్రం తరపున విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ వాదనను పిటిషనర్లు వ్యతిరేకించారు. పిటిషనర్ల తరపున హాజరైన న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి సొలిసిటర్ జనరల్ వాదనను వ్యతిరేకించారు. ఇంతకు ముందు ఏప్రిల్ 17న జరిగిన విచారణలో వక్ఫ్ బై–యూజర్‌తో సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ–నోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అలాగే, వక్ఫ్ బోర్డులలో కొత్త నియామకాలు చేపట్టబోమని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇదిలా ఉండగా.. మూడు అంశాల విషయానికి వస్తే.. వక్ఫ్ బై యూజర్ లేదంటే.. వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారం కాగా.. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లింలు వ్యతిరేకించడం రెండో అంశం కాగా.. మూడో అంశం నిబంధనకు సంబంధించింది. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుంచి కలెక్టర్ అధికారం ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. అంతకన్నా తాము చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరపు లాయర్ కపిల్ సిబాల్ అన్నప్పుడు సీజేఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించమని, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టుకు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాగా, మంగళవారంనాడు విచార సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి విచారణను మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు.

## ఆపరేషన్ సిందూర్‌పై అనుచిత వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మే20(సాక్ష్యం): ఆపరేషన్ సిందూర్‌పై వివాదాస్పద పోస్ట్ చేసిన అశోక యూనివర్సిటీ– ప్రొఫెసర్‌ను హర్యానా పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం సోనేపట్ కోర్టులో ప్రవేశపెట్టి ఏడు రోజుల రిమాండ్‌ను కోరగా.. 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ప్రొఫెసర్ అలీ ఖాన్ మహ్మదాబాద్.. పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌లో భారత్ సైనిక చర్య, ఆపరేషన్ సిందూర్‌పై వివాదాస్పద పోస్ట్ చేశారు. ఆపరేషన్ సిందూర్ గురించి కల్నల్ ఖురేషి, వింగ్ కమాండర్ సింగ్ మీడియా సమావేశాలను ఉద్దేశిస్తూ.. వంచన అని అభివర్ణించారు. ఆయన సోషల్ మీడియా పోస్ట్ సాయుధ దళాలను, ఆపరేషన్ సిందూర్‌పై మీడియా సమావేశాలకు ప్రధాన ప్రతినిధిగా ఉన్న మహిళా అధికారులు, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లను విమర్శించేదిగా, అగౌరవపరిచేదిగా ఉందని హర్యానాలోని బిజెపి యువ మోర్చా ప్రధాన కార్యదర్శి యోగేష్ జతేరి ఫిర్యాదు మేరకు అరెస్టు చేశారు. హర్యానా రాష్ట్ర మహిళా కమిషన్ కూడా ప్రత్యేక కేసు దాఖలు చేసింది. అయితే, ప్రొఫెసర్ తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని, కేవలం తన రాజ్యాంగ స్వేచ్ఛా హక్కును ఉ పయోగించుకుంటు–న్నానని మహ్మదాబాద్ చెప్పాడు.


**DOCUMENT LOST**

I, Smt. Pindi Swapna W/o Pindi Linga Reddy, Occ. House wife R/o H.No.12-45/B/8 Tilaknagar, Kalwakurthy , Nagarkurnool District, do hereby solemnly affirm and states on the follows:- I'm owner and possessor of the open plot No.76 an extent of 200.00 Sq. Yards in Sy.No.24/A, at the outskirts of Kalwakurthy Town. I lost the Original Title Deed Document No. 6919/2006 by me when travelling to Kalwakurthy for Bank work. In this regards made efforts to trace the missing /lost original link document unable to traced beyond of recovery. Any one who has found or in possession of this document please return to the above address within 7 days of this notice

**ప్రుడెన్షియల్ షుగర్ కార్పోరేషన్ లిమిటెడ్**
CIN: L15432TG1990PLC032731
నమోదిత కార్యాలయం చిరునామా: "ఆకాష్ గంగ", ప్లాట్ నెం.144, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073, తెలంగాణ రాష్ట్రం, ఇండియా
**బోర్డు సమావేశం నోటీసు**
సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 47కు అనుగుణంగా, కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం శుక్రవారం, మే 30, 2025న మ॥ 03:00 గం॥లకు కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం "ఆకాష్ గంగ', నాల్గవ అంతస్తు, ప్లాట్ నెం.144, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073, తెలంగాణ రాష్ట్రం, ఇండియా వద్ద నిర్వహించబడుతుందని, అంతర్లీనంగా చట్టబద్ధమైన ఆడిటర్ల పరిమిత సమీక్ష నివేదికతో పాటు మార్చి 31, 2025తో ముగిసిన 4వ త్రైమాసికం మరియు సంవత్సర ముగింపు కాలానికి ఆడిటెడ్ స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ రిజల్ట్స్ ఫలితాల ఆమోదం నిమిత్తం నోటీసు ఇవ్వబడింది.
పేర్కొన్న నోటీసు కంపెనీ వెబ్‌సైట్ http://www.prudentialsugar.comలో మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ BSE లిమిటెడ్ (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లిమిటెడ్ వెబ్‌సైట్ (www.nseindia.com)లో కూడా అందుబాటులో ఉంది.
ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్ కోసం
సం/- వినోద్ కుమార్ బైద్,
డైరెక్టర్
స్థలం: హైదరాబాద్
తేది: 20/05/2025

**జెనెక్స్ లాబొరేటరీస్ లిమిటెడ్**
CIN: L24230TG1990PLC011168
నమోదిత కార్యాలయం చిరునామా: సర్వే నెం.133, IDA బొల్లారం, జిన్నారం మండలం, మెదక్ - 502 325, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ఇండియా
**బోర్డు సమావేశం నోటీసు**
సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 47కు అనుగుణంగా, కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం శుక్రవారం మే 30, 2025న కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం "ఆకాష్ గంగ', 3వ అంతస్తు, ప్లాట్ నెం.144, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073, తెలంగాణ రాష్ట్రం, ఇండియా వద్ద నిర్వహించబడుతుందని, అంతర్లీనంగా చట్టబద్ధమైన ఆడిటర్ల పరిమిత సమీక్ష నివేదికతో పాటు మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సర ముగింపు కాలానికి ఆడిటెడ్ స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ రిజల్ట్స్ ఫలితాల ఆమోదం నిమిత్తం నోటీసు ఇవ్వబడింది.
పేర్కొన్న నోటీసు కంపెనీ వెబ్‌సైట్ http://www.gennexlab.comలో మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ BSE లిమిటెడ్ (www.bseindia.com) లో కూడా అందుబాటులో ఉంది.
జెనెక్స్ లాబొరేటరీస్ లిమిటెడ్ కోసం
సం/- దినేష్ కుమార్ కేజ్రీవాల్
కంపెనీ సెక్రెటరీ
స్థలం: హైదరాబాద్
తేది: 20/05/2025

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923KI2010PIC039179
రిజిష్టర్డ్ కార్యాలయం: IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పొరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. ఫోన్ నంబర్: 022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com
**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కోసం)
క్రింద సంతకందారు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") యొక్క అధీకృత అధికారి అయినందున సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ *[యాక్ట్], 2002 (54 ఆఫ్ 2002) అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12)తో చదవబడిన రూల్ 9 క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని మరియు దానిపై వడ్డీని నోటీసును స్వీకరించిన తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున కింది సంతకందారు అతనికి/ఆమెకు *[యాక్ట్], రూల్ 9తో చదవబడిన సెక్షన్ 13(4) క్రింద అందజేయబడిన అధికారాలను వినియోగించి ఇక్కడ వివరించిన ఆస్తిని సింబాలిక్ స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించకూడదని హెచ్చరించడం జరుగుతుంది మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు సంబంధిత ప్రతి ఆస్తికి క్రింద పేర్కొన్న విధంగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|
| 1 | లింగంపెల్లి రఘుపతిరావు, లింగంపెల్లి మంగాదేవి, లింగంపెల్లి అర్వింద్ రావు/ /NLAP0072000482/ వరంగల్ | వెల్తురియాపల్లి గ్రామం, మండలం వెంకటాపూర్, జిల్లా ములుగు, పి.ఓ. ఘనపూర్ (ములుగు), తెలంగాణ, పిన్: 506345 వద్ద ఓపెన్ స్పేస్‌తో కూడిన ఇం.నం. 4-60/1, 731.00 చ.గజాల విస్తీర్ణంలోని ఆర్‌సిసి ఇల్లు. తూర్పు - బుడ్డినేని పాపారావు భూమి, పడమర - రోడ్డు, దక్షిణం - సిద్దూరి విజయ ఇల్లు, ఉత్తరం - బిక్కినేని రాజేశ్వర్ రావు ఇల్లు | 15-02-2025 & రూ. 1215932/- | 16-05-2025 |

తేది: 21/05/2025 ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

**ICICI Home Finance**
కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా
బ్రాంచి కార్యాలయం: గ్రౌండ్ ఫ్లోర్, ఉషా కిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500003
[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి]
**స్థిరాస్తుల విక్రయానికి నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (డి) | (సి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | పెరుక ప్రసున్న (రుణగ్రహీత) పెరుక విజయలక్ష్మి (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHDSK00001360502 | ఫ్లాట్ నం. 302, మూడవ అంతస్తు, లక్ష్మి నివాస్, మున్సిపల్ నం. 1-11-110/98/1, శ్యాంలాల్ బిల్డింగ్, బేగంపేట్, హైదరాబాద్ | రూ. 18,74,174/- మే 15, 2025 | రూ. 20,89,800/- / రూ. 2,08,980/- | మే 29, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 06, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 05, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు జూన్ 05, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో జూన్ 05, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో జూన్ 05, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.
తేదీ : మే 21, 2025
ప్రదేశం : హైదరాబాద్
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106

**ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్**
ఆప్‌కీ ఉమ్మీద్ కా ఖాతా
( షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ )
జోనల్ ఆఫీస్: రూపా సఫైర్, 17వ అంతస్తు, ప్లాట్ నెం.12, సెక్టార్ 18, ఎదురుగా. సంపద రైల్వే స్టేషన్, వాషి, నవీ ముంబై-400 705.
నమోదిత కార్యాలయం: ఉత్కర్ష్ టవర్, NH - 31 (ఎయిర్‌పోర్ట్ రోడ్), సెహ్మల్‌పూర్, కాజీ సరై, హర్హువా, వారణాసి, UP-221 105.
**స్థిరాస్తి స్వాధీన నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (సెక్యూరిటీ) ఇంటరెస్ట్ యాక్ట్, 2002, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నియమం 3 తో చదవబడిన 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, అధీకృత అధికారి ప్రతి ఖాతాపై పేర్కొన్న తేదీ నోట్‌లపై డిమాండ్ నోటీసు జారీ చేశారు, నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరడం జరిగింది. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద వివరించిన ఆస్తులను ఈ చట్టంలోని సెక్షన్ 13(4) రూల్ 8 కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించి సింబాలిక్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తులతో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తులతో ఏదైనా లావాదేవి క్రింద ప్రతి ఖాతాకు సంబంధించి పేర్కొన్న మొత్తాలు మరియు వడ్డీలకు ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఛార్జ్‌కి లోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు ఇక్కడ వివరించబడిన రుణగ్రహీతల దృష్టిని ఆహ్వానించడమైనది.

| క్ర. సం. | బ్రాంచి పేరు | అకౌంట్ నం. | రుణగ్రహీత/గ్యారంటర్ (ప్రాపర్టీ యొక్క యజమాని) | డిమాండ్ నోటీసు తేదీ | స్వాధీనం నోటీసు తేదీ | డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి అమౌంట్ |
|---|---|---|---|---|---|---|
| 1 | హైదరాబాద్ | 1542140000007175 | శ్రీమతి గూడూరి వెంకట రమణ భర్త గూడూరి అంకారావు (రుణగ్రహీత) మరియు శ్రీ గూడూరి అంకావు తండ్రి పేరయ్య (సహ-రుణగ్రహీత & తనఖాదారు) | 10/01/2025 | 16/05/2025 | ₹ 4,26,368.66/- |
| ఆస్తి/ఆస్తుల వివరణ (ఆస్తిలోని మొత్తం భాగం & పార్శిల్): గుంటూరు జిల్లా, నరసరావుపేట RD & సబ్-జిల్లా, నకరికల్లు మండలం, కుంకలగుంట గ్రామం, సర్వే D. నం. 389లో హౌస్ టాక్స్ డోర్ నం. 8-3 ప్రకారం, అసెస్‌మెంట్ నెం. 878, ఉన్న ఆస్తి యొక్క మొత్తం భాగం. ఆస్తి సరిహద్దు - తూర్పు: గూడూరి కోటేశ్వరరావు, పడమర: మళ్ల ఆంజనేయులు, ఉత్తరం: మిద్దెం హనుమతరావు ల్యాండ్, దక్షిణం: గల్లి బజార్. | | | | | | |
| 2 | హైదరాబాద్ | 1542140000007097 | శ్రీ షేక్ మస్తాన్ వలి తండ్రి షేక్ అబ్దుల్ సలాం (రుణగ్రహీత & తనఖాదారు) మరియు శ్రీమతి షేక్ మధురన్ భర్త షేక్ మస్తాన్ వలీ (సహ-రుణగ్రహీత) | 10/01/2025 | 16/05/2025 | ₹ 5,12,453.10/- |
| ఆస్తి/ఆస్తుల వివరణ (ఆస్తిలోని మొత్తం భాగం & పార్శిల్): గుంటూరు జిల్లా (ఆంధ్రప్రదేశ్), బాపట్ల ఉప జిల్లా, నర్సరావుపేట ఆర్.డి., కర్లపాలెం గ్రామం మరియు గ్రామపంచాయతీ, సర్వే డి. నెం. 511, డోర్ నెం. 7-981 వద్ద ఖాళీ స్థలం దగ్గర ఉన్న ఆస్తి యొక్క ఆ భాగం మరియు పార్శిల్. ఆస్తి సరిహద్దులు - తూర్పు: షేక్ మొహమ్మద్ హనీఫ్ సైట్, పశ్చిమం: 22 1/2 లింక్స్ వెడల్పు బజార్, ఉత్తరం: సి- షెడ్యూల్ 1వ ఐటెమ్ సైట్, దక్షిణం: పంచాయతీ బజార్. | | | | | | |
| 3 | హైదరాబాద్ | 1542140000006256 | శ్రీమతి గోపి దేసి లక్ష్మిగౌరి భర్త గోపి దేసి శివ సుబ్బారావు (రుణగ్రహీత & తనఖాదారు) & శ్రీ గోపి దేసి శివ సుబ్బారావు తండ్రి సాంబయ్య (సహ-రుణగ్రహీత) | 27/02/2025 | 16/05/2025 | ₹ 3,58,433.54/- |
| ఆస్తి/ఆస్తుల వివరణ (ఆస్తిలోని మొత్తం భాగం & పార్శిల్ ): గుంటూరు జిల్లా (ఆంధ్రప్రదేశ్)- 522616, నరసరావుపేట రిజిస్ట్రార్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, పుషోత్తమ పట్నం గ్రామం యొక్క 9వ బ్లాక్‌లోని ఓపెన్ ప్లాట్ సర్వే డి. నం. 7/2, డోర్ నంబర్. 9-820 దగ్గర, ఆ భాగం అంతా ఆస్తి సరిహద్దులు - తూర్పు: తోట హనుమంతరావు మరియు ఇతరులు అమ్మిన స్థలం 15.15 అడుగులు, పశ్చిమం: 22 అడుగుల వెడల్పు గల బజార్ 15.15 అడుగులు, ఉత్తరం: రేగులగడ్డ చంటి స్థలం 86.6 అడుగులు, దక్షిణం: పల్లపు వీరయ్య స్థలం 86.6 అడుగులు. | | | | | | |

తేది: 21/05/2025
ప్రదేశం: హైదరాబాద్
సం/-
(అధీకృత అధికారి)
ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లి.

**క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లి.**
నమోదిత కార్యాలయం: అగర్వాల్ కార్పొరేట్ టవర్, ప్లాట్ నం.23, 5వ అంతస్తు, గోవింద్ లాల్ సిక్కా మార్గ్, రాజేంద్ర ప్లేస్, న్యూ ఢిల్లీ-110008
"అనుబంధం-IV-A" [నియమం 8(6) నిబంధన చూడండి] స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం నోటీసు
**సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదవబడిన ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.**
క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (CLIX) (సెక్యూర్డ్ క్రెడిటర్లు) కు తనఖా పెట్టబడిన / ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (CLIX) యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారని, కింది రుణగ్రహీతలు, హామీదారులు మరియు కార్పొరేట్ హామీదారుల నుండి క్రెడిటార్‌కు రావాల్సిన క్రింద పేర్కొన్న మొత్తాన్ని రికవరీ చేయడానికి 19.06.2025న **ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** అనే ప్రాతిపదికన విక్రయించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. డిపాజిట్ చేయవలసిన రిజర్వ్ ధర మరియు ముందస్తు డబ్బు వరుసగా క్రింద పేర్కొనబడ్డాయి.

| రుణగ్రహీత పేరు, సహ-రుణగ్రహీత/ హామీదారు(లు) చిరునామా/లు తో | వివరణ & ఆస్తి(లు) యజమాని(లు) |
|---|---|
| **1. శ్రీమతి. బోయిని కవిత D/O- బోయిని జగన్, 2. శ్రీ గోనెల రవి కుమార్ S/o-లేట్. గోనెల ఎల్లల్, 3. సి భారతమ్మ W/O- లేట్.** ఎల్లయ్య, అందరూ - H NO. 6-1-525/35, BJR నగర్ ఖైరతాబాద్, హైదరాబాద్, TS-500004, **SR నం.1 వద్ద కూడా:** H.NO 8-10/1/6, "పటేల్ రోడ్" (షాద్‌నగర్ ) ఫరూక్‌నగర్ గ్రామం, షాద్‌నగర్ మున్సిపాలిటీ, ఫరూక్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, టి.ఎస్. **SR నం. 2 వద్ద కూడా:** R/O H.NO.11-88 సంజయ్ గాంధీ కాలనీ షాద్‌నగర్ టౌన్ ఫరూఖ్ నగర్ మండలం రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509216, **లోన్ నంబర్ - SHYHLMO000213336** (16-సెప్టెంబర్-2024 తర్వాత రుణ మొత్తం పూర్తిగా వచ్చే వరకు పెరిగే భవిష్యత్తు వడ్డీ మరియు ఛార్జీలతో పాటు) | ఇంటి నం.8-10/1/B, 166.88 చదరపు గజాలు లేదా 139.52 చదరపు మీటర్లకు సమానం, గ్రౌండ్ ఫ్లోర్ R.C.C.స్లాబ్ ప్లింత్ ఏరియా 417.70 చదరపు అడుగులతో, గ్రౌండ్ ఫ్లోర్ R.C.Cతో వాణిజ్య స్థలం స్లాబ్ ప్లింత్ ఏరియా 425.54 చదరపు అడుగులు, మరియు మొదటి అంతస్తు A.C.C షీట్లు స్లాబ్ ప్లింత్ ఏరియా 867.81 చదరపు అడుగులు (అసెస్‌మెంట్ నెం.1187012116) "పటేల్ రోడ్" (షాద్‌నగర్), ఫరూఖ్‌నగర్ గ్రామం, షాద్‌నగర్ మునిసిపాలిటీ, ఫరూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, T.S., ఫరూఖ్‌నగర్ సబ్-రిజిస్ట్రార్, రంగారెడ్డి రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సరిహద్దు: - ఉత్తరం: రోడ్డు, దక్షిణం: 6'-0" వెడల్పు లేన్, తూర్పు: సి. భరతమ్మ ఇల్లు, పడమర: 3'-0" వెడల్పు లేన్ |

| రిజర్వ్ ధర (RP) & EMD మొత్తం 10% రిజర్వ్ ధర & ఇంక్రిమెంటల్ మొత్తం | డిమాండ్ నోటీసు ప్రకారం రికవరీ మొత్తం | ఆన్-సైట్ తనిఖీ తేదీ & సమయం | ఇ-వేలం తేదీ & సమయం అపరిమితంగా 5 నిమిషాల పొడిగింపులు |
|---|---|---|---|
| రూ. 63,75,836/- రూ. 6,37,583/- రూ. 10,000/- | రూ. 37,54,158.20/- 16 సెప్టెంబర్ 2024 నాటికి | 18.06.2025 ఉ. 10.00 నుండి సా. 5.00 వరకు | 19.06.2025 - ఉ.10 నుండి మ. 12 వరకు |

| రుణగ్రహీత పేరు, సహ-రుణగ్రహీత/ హామీదారు(లు) చిరునామా/లు తో | వివరణ & ఆస్తి(లు) యజమాని(లు) |
|---|---|
| **1. M/S MKM ఎలక్ట్రానిక్స్ దాని ప్రొప్రైటర్లు మంజుషా మద్దు, 2. మంజుషా మద్దు W/O మొహమ్మద్ ఇనాయత్ అలీ, 3. ఇ మాధవ రావు S/o మహమ్మద్ ఇనాయత్ అలీ,** అందరూ - ప్లాట్ నెం. 16, సర్వే నెం. 127, బ్లాక్ నెం. 4, కమర్షియల్ టాక్స్ కాలనీ, న్యూ నాగోల్ కాలనీ, L.B. నగర్, సర్కిల్, ఉప్పల్ మండల్ - 500035, ఇంకా 1-1-48/24/1/5 ఘుంజెన్ కాలనీ మోహన్ నగర్ కొత్తపేట్ సరూనగర్, సరూనగర్, కె.వి. రంగారెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ - 500035, **SR నం. 2, 3 ఇంకా ఇక్కడ** :- ఫ్లాట్ నెం. 312, మూడవ అంతస్తు వినయ్ సిటీ అపార్ట్‌మెంట్ ఆనంద్ నగర్ బండ్లగూడ నాగోల్ హైదరాబాద్ - 500068, **లోన్ నెం. - SHYHLMO000116525,** (12-జూన్-2024 తర్వాత రుణ మొత్తం పూర్తిగా వచ్చే వరకు పెరిగే భవిష్యత్తు వడ్డీ మరియు ఛార్జీలతో పాటు) | **ప్రాపర్టీ నం. 1** - మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ మండలం, L.B. నగర్ సర్కిల్, G.H.M.C. కింద, కమర్షియల్ టాక్స్ కాలనీ, (న్యూ నాగోల్ కాలనీ), నాగోల్, సర్వే నం. 127 లో, బ్లాక్ నం. 4, ప్లాట్ నం. 16 భాగం 75.5 చదరపు గజాలు లేదా 63.11 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న భాగం మరియు పార్సెల్ మరియు సరిహద్దు: ఉత్తరం: ప్లాట్ నం. 16 పార్ట్, దక్షిణం: ప్లాట్ నం. 16 పార్ట్, తూర్పు: ఎ. రాఘవ రెడ్డి & మల్లా రెడ్డికి చెందిన భూమి, పశ్చిమం: 30' వెడల్పు రోడ్డు, **ప్రాపర్టీ నం. 2** - మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, G.H.M.C కింద, L.B నగర్ సర్కిల్, ఉప్పల్ మండలం, కమర్షియల్ టాక్స్ కాలనీ, (న్యూ నాగోల్ కాలనీ), నాగోల్, బ్లాక్ నెం.4, ప్లాట్ నెం.16 పార్ట్, సర్వే నెం.127లో 86.5 చదరపు గజాలు లేదా 72.31 చదరపు మీటర్ల విస్తీర్ణంలోని మొత్తం భూభాగం మరియు సరిహద్దు: ఉత్తరం: ప్లాట్ నెం. 16 భాగం, దక్షిణం: పొరుగున ఉన్న భూమి & రోడ్డు, తూర్పు: భూమి A. రాఘవ రెడ్డి & మల్లా రెడ్డికి చెందినది, పడమర: 30' వెడల్పు రోడ్డు |

| రిజర్వ్ ధర (RP) & EMD మొత్తం 10% రిజర్వ్ ధర & ఇంక్రిమెంటల్ మొత్తం | డిమాండ్ నోటీసు ప్రకారం రికవరీ మొత్తం | ఆన్-సైట్ తనిఖీ తేదీ & సమయం | ఇ-వేలం తేదీ & సమయం అపరిమితంగా 5 నిమిషాల పొడిగింపులు |
|---|---|---|---|
| రూ. 1,35,07,014/- రూ. 13,50,701/- రూ. 10,000/- | రూ. 80,27,388.74/- 12 జూన్ 2024 నాటికి | 18.06.2025 ఉ. 10.00 నుండి సా. 5.00 వరకు | 19.06.2025 - ఉ.10 నుండి మ. 12 వరకు |

**EMD మొత్తాన్ని NEFT/RTGS/నిధుల బదిలీ ద్వారా క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్', ఖాతా నం. 341905000665_ICICIBANK_IFSC-ICIC0003419** పేరుతో జమ చేయాలి
**EMD డిపాజిట్ చేయడానికి మరియు బిడ్ పత్రాలను అప్‌లోడ్ చేయడానికి చివరి తేదీ: 18-06-2025 మధ్యాహ్నం 12.00 వరకు www.bankeauctions.comలో**
తుది కొనుగోలు ధరలో మిగిలిన 25% పైన వివరించిన విధంగా, విజయవంతమైన బిడ్డర్ RTGS/NEFT ద్వారా తదుపరి పని దినం నాటికి Clix యొక్క E-వేలం ఖాతాలో మైనస్ EMD మొత్తాన్ని జమ చేయాలి. తుది కొనుగోలులో మిగిలిన 75% వేలం తేదీ నుండి 15 రోజులలోపు పైన పేర్కొన్న అదే E-వేలం ఖాతాలో RTGS/NEFT ద్వారా జమ చేయాలి. విజయవంతం కాని బిడ్డర్లకు EMD వాపసు 5 పని దినాలలోపు అటువంటి బిడ్డర్ బిడ్ ఫారమ్‌లో పేర్కొన్న ఖాతా నంబర్‌లో మాత్రమే చేయబడుతుంది.
**నిబంధనలు మరియు షరతులు:-** E-వేలం **ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** ఆధారంగా నిర్వహించబడుతుంది మరియు "ఆన్‌లైన్‌లో" నిర్వహించబడుతుంది. వేలం Clix యొక్క ఆమోదించబడిన సర్వీస్ ప్రొవైడర్ C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా www.bankeauctions.com వెబ్ పోర్టల్‌లో నిర్వహించబడుతుంది. బిడ్ పత్రాలు, ప్రకటన, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నిబంధనలు మరియు షరతులు www.bankeauctions.comలో అందుబాటులో ఉన్నాయి. అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు, ఆస్తులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు. అయితే, ఉద్దేశించిన బిడ్డర్లు వేలంలో ఉంచిన ఆస్తుల యొక్క టైటిల్ మరియు ఆస్తి/లను ప్రభావితం చేసే బకాయిలు, క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు/వాటి గురించి వారి స్వంత స్వతంత్ర విచారణలు చేసుకోవాలి, ఈ విషయంలో, e-వేలం ప్రకటన Clix యొక్క ఏదైనా నిబద్ధతను లేదా ఏదైనా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు ఏర్పరుస్తుందని భావించబడదు. వేలం ప్రక్రియకు సంబంధించి ఏదైనా సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణకు సంబంధించిన ఏవైనా వివరాల కోసం దయచేసి +91-7291981124/25/26 మరియు ఈ-మెయిల్ ID- **delhi@c1india.com** ని సంప్రదించండి. ఆస్తికి సంబంధించిన ఏవైనా వివరాల కోసం దయచేసి శ్రీ ఆయుష్ గుప్తా, (M)9999916811 ని సంప్రదించండి.
ఇంగ్లీష్ మరియు తెలుగులో ప్రచురించబడిన వేలం నోటీసుల మధ్య ఏదైనా వ్యత్యాసం/అస్థిరత ఉంటే, ఇంగ్లీషులో ప్రచురించబడిన నోటీసులోని విషయాలే చెల్లుబాటు అవుతాయని దయచేసి గమనించండి.
అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ ఏ మూడవ పక్షక్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు బాధ్యత వహించరు. అమ్మకం సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద సూచించబడిన నియమాలు/షరతులకు లోబడి ఉంటుంది. **సర్ఫేసీ చట్టం, 2002 కింద చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు నోటీసు**
**ప్రదేశం: తెలంగాణ, తేదీ: 21.05.2025**
**అధీకృత అధికారి, క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లి.**

# పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం

## ఐక్యతతో విజయం సాధిద్దాం: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:





పాలకుర్తి రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సంస్థాగత సన్నాహక సమావేశం మంగళవారం రోజు ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ బలమైన చరిత్ర కలిగిన పార్టీ. గతంలో ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. రాబోయే ఎన్నికల్లో మన పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా, పనిచేయాలి. ఒకే కుటుంబంగా, ఒకే లక్ష్యంతో ముందుకెళ్లితే విజయం మన సొంతం అవుతుంది, అని అన్నారు.. అంతేకాకుండా, పార్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామస్థాయిలో మండల స్థాయి వరకు కార్యకర్తలు పని చేయాలని వారు సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త ఓ సైనికుడిలా నిబద్ధతతో పనిచేయాలి.

ప్రతి ఓటర్లకు పార్టీ సిద్ధాంతాలు, గొప్పతనం వివరించాలి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మనం ఒక్కటిగా ఉంటే ఎవరూ మన గెలుపును ఆపలేరు,అని వారు అన్నారు. ఈ సమావేశంలో పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.పార్టీ బలోపేతానికి ప్రతి మండలంలో, ప్రతి బూత్ స్థాయిలో కార్యాచరణ రూపొందించాలి. పార్టీ సూచించిన అభ్యర్థుల విజయమే మనకు లక్ష్యం. అందుకోసం ప్రతి కార్యకర్త తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి, అన్నారు. ప్రజల మద్దతు పొందేందుకు ఇంటింటా వెళ్లి ప్రచారం చేయాలి. కాంగ్రెస్ పార్టీ పాలనలో వచ్చిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయాలి. ఇది కేవలం ఎన్నికలు గెలవడానికే కాక, ప్రజలకు మళ్లీ విశ్వాసం కల్పించే సమయం, అని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బ్లాక్, మండల అధ్యక్షులు, పలువురు మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో రానున్న ఎన్నికల రణరంగానికి ముస్తాబయ్యే అంశాలపై సమగ్ర చర్చ జరిగింది.

# శ్రీ ఉమా చంద్ర మౌళీశ్వర స్వామి దేవాలయంలో శ్రీహనుమజ్జయంతి ఉత్సవాలు

**అల్వాల్ సర్కిల్ మే 20 (సాక్ష్యం న్యూస్)**

టెంపుల్ అల్వాల్ లోని శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వాస నామ సంవత్సర వైశాఖ బహుళ దశమి గురువారం 22 మే 2025 రోజున శ్రీ పంచముఖ భక్తాంజనేయ స్వామి



వారి జయంతి ఉత్సవము జరుపబడును. ఈ సందర్భంగా ఆలయ పండితులు పెద్ది శశిధర్ మాట్లాడుతూ ఉదయం ఎనిమిది గంటలకి స్వామివారికి మన్య సూక్తం విధానం, అభిషేకము, అర్చన జరుగుతుందని, తదనంతరము శ్రీ సువర్చల ఆంజనేయ స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుగనుందని, అనంతరము తీర్థప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమము ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నదలచిన భక్తులు వారి గోత్రనామాల్ని నమోదు చేసుకొని పూజలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కాగలరని ఆలయ కమిటీ వారు భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్ మే 20 (సాక్ష్యం న్యూస్)**

కంటోన్మెంట్ నియోజకవర్గంలో 24 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సి.ఎం.ఆర్.ఎఫ్.) ద్వారా మంజూరు అయిన చెక్కులను ఈరోజు ఎమ్మెల్యే శ్రీగణేష్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. పంపిణీ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్



ప్రభుత్వం పేదల పక్షపాతని, పేదప్రజల సంక్షేమం, ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని, గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించినా గానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ ప్రాధాన్య రంగాలకు నిధుల లోటు లేకుండా చూస్తున్నారని, అందులో భాగంగానే పేద ప్రజల ఆరోగ్యానికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ యుద్ధప్రాతిపదికన సీ.ఎం.ఆర్.ఎఫ్. ద్వారా చెక్కుల పంపిణీ చేస్తున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తుందని తెలిపారు.

# జలమండలి మేనేజర్ సునీల్ కుమార్ కు పలు సమస్యలను వివరించిన కార్పొరేటర్

మల్కాజ్గిరి మే 20 (సాక్ష్యం న్యూస్)

మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ లోని పలు ప్రాంతాలలో పవర్ బోరు మరమ్మతులు చేయాలని, భూగర్భ డ్రైనేజీ పైప్లైన్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్



మేకల సునీత రామ్ యాదవ్ జలమండలి మేనేజర్ సునీల్ కుమార్ ను కలిసి కోరారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పవర్ బోర్లు పాడై నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటిని మరమ్మతులు చేసి ప్రజలకు మీరు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ పైపుల నిర్మాణాలు చేపట్టి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని వినతి పత్రం సైతం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోచాపూర్ వద్ద 40 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత..

నారాయణఖేడ్, మే 20( సాక్ష్యం న్యూస్ )

సిర్గాపూర్ మండల పరిధిలోని పోచాపూర్ వద్ద సోమవారం రాత్రి వాహనాల తనిఖీలలో అనుమానాస్పదంగా కనిపించిన %ఖూా%56 7022 లారీని తనిఖీ చేయగా 40 టన్నుల పిడిఎఫ్ బియ్యాన్ని గుర్తించి డిటి సాజివుద్దీన్ తో పంచనామా చేయించి కేసు నమోదు చేసినట్లు సిర్గాపూర్ ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు. ఓనర్ జాకీర్ మియా డ్రైవర్ అనిల్ కుమార్ లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ఉగ్రవాదుల చర్యలను పసిగట్టడంలో కేంద్రం విఫలం

## ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్

వరంగల్ మే20( సాక్ష్యం న్యూస్ ) : దేశంలో ఉగ్రవాదుల పన్నాగాలను పసిగట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని ఈ క్రమంలోనే పహెల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదుల పైశాచిక దాడి జరిగిందని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు.




భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం షేక్ నజీర్ అధ్యక్షతన వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులు కర్షకులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆదాని అంబానీ లాంటి పెట్టుబడుదారులు యథేచ్ఛగా దేశ సంపదను అనుభవిస్తున్నారని శ్రమజీవులకు ఎలాంటి కనీస సౌకర్యాలు తగిన విధంగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి దేశ లౌకికత్వాన్ని సమగ్రతను దెబ్బతీసేందుకు మతపరమైన విధానాలకు చర్యలు చేపట్టడం ఆందోళన కలిగిస్తున్నదని ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక తరగతులకు తీరని నష్టం జరుగుతున్నదన్నారు. అలాగే దేశాన్ని రక్షించాల్సిన కీలక బాధ్యతను నిర్వర్తించాల్సిన పాలకులు అది విస్మరించి తగిన విధంగా భద్రతను ఏర్పాటు చేయకుండా, నియామకాలు చేపట్టకుండా, ఉగ్రవాదులు పర్యాటకుల ప్రాణాలు బలి కొనడానికి కారణమయ్యారని ఆరోపించారు. ఏ లక్ష్యం లేకుండానే పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించి ఎంతో సాధించామని ప్రకటించుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఏ రకమైన మతోన్మాదం అయినా ప్రజలకు తీవ్రమైన హాని కలిగిస్తుందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్ష సామాజిక ప్రజా సంఘాలు రాజకీయాలకతీతంగా ప్రజలను సమీకరించి ఉద్యమాలను చేపట్టేందుకు శ్రీకారం చుట్టాలని అందులో ఎంసిపిఐ(యు) కార్యకర్తలు ముందు ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశానికి ముందు ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు.

ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి వనం సుధాకర్ కుంభం సుకన్య వసుకుల మట్టయ్య వరికుప్పల వెంకన్న గోనె కుమారస్వామి పెద్దారపు రమేష్ ఎన్ రెడ్డి హంసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెళ్ళింట్లో చావుడప్పు

**రిసెప్షన్ ఏర్పాట్లలో ఉండగా పెళ్ళికొడుకును కాటేసిన కరెంట్...!!**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 20 (సాక్ష్యం న్యూస్)

మొన్న 18వతేదీన అంగరంగ వైభవంగా వధువు ఇంట్లో విజయవాడలో వివాహం జరిగింది. కళ్యాణవేడుక, అప్పగింతలు అన్ని పూర్తి చేసుకొని నిన్న తెల్లవారుజామున వరుడు సతీసమేతంగా బయ్యారం



మండలంలోని కోడిపుంజులతండా లోని తమ ఇంటికి చేరుకున్నాడు. ఈరోజు రిసెప్షన్ ఉండడంతో బంధుమిత్రులందరికీ విందుబోజనాల ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. అంతలోనే ఎ న ం వి షా ద ం చోటుచేసుకుంది. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోడిపుంజుల తండాలో విద్యుత్ షాక్తో నవవరుడు ఈ..హటాత్ సంఘటనతో వధువు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. మరణించినాడు.కోడిపుంజుల తండా వాసి ఇస్లావత్ నరేష్ కు, విజయవాడకు చెందిన జాహ్నవితో ఈనెల 18న విజయవాడలో వివాహం జరిగింది. నిన్న నూతన జంట వరుడి స్వగ్రామానికి చేరుకున్నారు. ఈరోజు మంగళవారం వరుడి ఇంట్లో రిసెప్షన్ జరగాల్సి ఉండగా.., ఉదయం ఇంట్లోని బోరు మోటరు కోసం విద్యుత్ వైర్లు సరిచేస్తుండగా నూతన వరుడు నరేష్ కు షాక్ తగిలింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతిచెందారు. జాహ్నవి కూడా అస్వస్థతకు గురయింది. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పెండ్లివేడుక సందర్భంగా బంధుమిత్రులు, కుటుంబ సభ్యులంతా ఆనందోత్సాహాలతో ఉన్నసమయంలో ఈ ఘటన చేసుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# తెలంగాణ ఉద్యమకారిణి పాలడుగు మేరీ మాదిగకు సేవారత్న అవార్డు

సికింద్రాబాద్, సాక్ష్యం, మే 20

సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్ లోనిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవ రత్న, దళిత రత్న అవార్డు ల ఉత్సవం జరిగింది. తెలంగాణ



ప్రభుత్వం ప్రకటించిన సామాజిక సేవ రత్న అవార్డు ను ఎమ్మార్పీఎస్ ఫౌండర్ , మాదిగ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రాష్ట్రఆద్యక్షురాలిగా,తెలంగాణ మహాజన మహిళ సమాఖ్య వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు గా మాదిగ జాతి హక్కులు సాధించ ఒక మహిళగా ఆరునెలలు వరంగల్ సెంట్రల్ జైలు చేసి పద్నాలుగు ఏండ్లు కొత్తగూడెం ఖమ్మం జిల్లా కోర్టుకు హైదరాబాదు తార్నాక నుండి అటెండ్ అయి నేను పాలడుగు మేరీ మాదిగ గా నరక యాతన అనుభవించిన నన్ను మరియు నా తోటి దండోరా ఉద్యమములో 1998, ఏప్రిల్ 22 నాడు ఉమ్మడి ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్రం లో ఎస్సీ వర్గీకరణ ఎబిసిడీ లు మొట్టమొదటగా ఏకగ్రీవ తీర్మానం అయి మాదిగ జాతి హక్కుల సాధన కోసం చావు దెబ్బలు తిన్న యాతకుల రాణి మాదిగ పాల్వంచ , పొట్ట పెంజర సృజన మాదిగ ఉద్యమ వీర వనిత లకు మరియు దండోరా ఉద్యమములో నాతోపాటు 1994 నుండి ఎమ్మార్పీఎస్ ఉద్యమములో పోరుచేసిన నాయకురాలు లు , దేవని సుగుణ మాదిగ ,కందుల ధన లక్ష్మీ మాదిగ లకు ,ఈతరం మాదిగ నాయకురాలు లు ,బాణాల లావణ్య ,బొజ్జ ప్రణతి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిని నాయకురాళ్లకు జాతి కోసం సామాజిక సేవా కార్యక్రమాలను నా ఉద్యమాల పోరాట త్యాగాలను గుర్తించి గౌరవించి నాకు ఈ రాష్ట్ర స్థాయి సేవరత్న అవార్డు ను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 ,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గార్లైన మహనీయుల ఉచ్చవాల కమిటీ రాష్ట్ర చైర్మన్2025%ఐ%తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఇటుక రాజు మాదిగ గారికి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముంజగల్ల విజయ్ కుమార్ గారికి సీనియర్ మాదిగ జాతి రాష్ట్ర నాయకులు రాజలింగం,తేది : 19-5-2025 నాడు సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవ రత్న, మరియు దళిత రత్న అవార్డు ల ఉత్సవం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సామాజిక సేవ రత్న అవార్డు ను అందుకున్న



ఎమ్మార్పీఎస్ ఫౌండర్ , మాదిగ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రాష్ట్రఆద్యక్షురాలిగా అండ్ తెలంగాణ మహాజన మహిళ సమాఖ్య వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు గా మాదిగ జాతి హక్కులు సాధించ ఒక మహిళగా ఆరునెలలు వరంగల్ సెంట్రల్ జైలు చేసి పద్నాలుగు ఏండ్లు కొత్తగూడెం ఖమ్మం జిల్లా కోర్టుకు హైదరాబాదు తార్నాక నుండి అటెండ్ అయి నేను పాలడుగు మేరీ మాదిగ గా నరక యాతన అనుభవించిన నన్ను మరియు నా తోటి దండోరా ఉద్యమములో 1998, ఏప్రిల్ 22 నాడు ఉమ్మడి ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్రం లో ఎస్సీ వర్గీకరణ ఎబిసిడీ లు మొట్టమొదటగా ఏకగ్రీవ తీర్మానం అయి మాదిగ జాతి హక్కుల సాధన కోసం చావు దెబ్బలు తిన్న యాతకుల రాణి మాదిగ పాల్వంచ , పొట్ట పెంజర సృజన మాదిగ ఉద్యమ వీర వనిత లకు మరియు దండోరా ఉద్యమములో నాతోపాటు 1994 నుండి ఎమ్మార్పీఎస్ ఉద్యమములో పోరుచేసిన నాయకురాలు లు , దేవని సుగుణ మాదిగ ,కందుల ధన లక్ష్మీ మాదిగ లకు ,ఈతరం మాదిగ నాయకురాలు లు ,బాణాల లావణ్య ,బొజ్జ ప్రణతి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిని నాయకురాళ్లకు జాతి కోసం సామాజిక సేవా కార్యక్రమాలను నా ఉద్యమాల పోరాట త్యాగాలను గుర్తించి గౌరవించి నాకు ఈ రాష్ట్ర స్థాయి సేవరత్న అవార్డు ను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 ,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గార్లైన మహనీయుల ఉచ్చవాల కమిటీ రాష్ట్ర చైర్మన్2025%ఐ%తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఇటుక రాజు మాదిగకి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముంజగల్ల విజయ్ కుమార్ కి సీనియర్ మాదిగ జాతి రాష్ట్ర నాయకులు రాజలింగం, బాబాయ్,బుడగ జంగాల సంఘం రాష్ట్ర అధ్యకుడు రాజలింగం అన్న ,హనుమంత్ అన్న ,వనం నరసింహం మాదిగ ,సుదర్శన్ బాబు నాయకులు జెన్నా కనక రాజు గారికి , తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుల వారికి మాదిగ మాదిగ అనుబంధ కులాల నాయకుల సంఘానాయకులకు మేరీ మాదిగ గా మాదిగ మహిళ సమాఖ్య తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు ఈ అవార్డు ఇచ్చి మా బాధ్యతను మరింత పెరిగిందని మా మహిళలకు మీరు ఇలాంటి ప్రో చ్ఛ హా %శీ% అందిస్తుంటే మహిళ చైతన్యం దళిత స్త్రీల లో పెరిగి దళిత మహిళ నాయకత్వాలు బలపడతాయి అని మా నమ్మకం అప్పుడే దళిత స్త్రీలు అన్ని రంగాలలో రాణిస్తారు డాక్టర్ బాబా సాహెబ్ కలలు కన్న సహకారం సమాజం నిర్మాణం అవుతుందని మేరీ మాదిగ పేర్కొన్నారు.

## వృద్ధులకు మహా అన్నదాన కార్యక్రమం

**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :**
జనగామ పట్టణానికి చెందిన డాక్టర్ అలిసేరి శృతి గారి 31వ జయంతి సందర్భంగా మంగళవారం రోజున వారి తల్లితండ్రులు శ్రీనివాస్ భాగ్యలక్ష్మి,చెల్లె శ్రావ్య,తమ్ముడు ఉదయ్,విజయ మెడికల్ హాల్ రవళి






నర్సింగ్ హోమ్ స్థానిక జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్దులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి తన కూతురిని స్మరించుకోవడం జరిగింది. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ మరియు ముఖ్య సలహా దారులు వంగ భీమ్ రాజ్ గారు మాట్లాడుతూ ఈరోజు శృతి జయంతి సందర్భంగా వారిని స్మరించుకుని అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారి కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ,ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు మరియు పెళ్లిరోజు సందర్భంగా వృదా ఖర్చు చేయకుండా పది మంది పేద వారి ఆకలి తీర్చి వేడుకలు జరుపుకోవాలి అని తెలియజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీమ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు సల్ల మహేష్,మద్దెల కార్తిక్,మహమ్మద్ అఫ్రోజ్, మహమ్మద్ యాకూబ్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు వాటర్ మెన్ ఎలక్ట్రిషన్ కార్మికులకు కనీసం 19500 వేతనం ఇవ్వాలి

నారాయణఖేడ్ మే 20 ( సాక్ష్యం న్యూస్ )
మున్సిపల్ వాటర్ మెన్ ఎలక్ట్రిషన్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని సిఐటి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ధర్నా చేసి




మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ గారికిపత్రం సమర్పించడం జరిగింది సందర్భంగా సిఐటియు నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు సరిగా అమలు కాకపోవడం సబ్బులు నూనెలు బెల్లం టవల చెప్పులు గుర్తింపు కార్డులు వంటి కనీస సౌకర్యాలు అమలు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. పెరిగిన పట్టణ విస్తీర్ణం జనాభా కు అనుగుణంగా కార్మికులు నియమించకపోవడంతో పనిభారం పెరిగి కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి ఇతర మున్సిపాల్టి లో డ్రైవర్లకు ఎలక్ట్రీషన్ వాటర్ మెన్ కార్మీకులకు కనీస వేతనం19500 ఇస్తున్నరో నారాయణఖేడ్ మున్సిపాల్టి లో కూడా డ్రైవర్ల కు ఎలక్ట్రిషన్ వాటర్ మెన్ కార్మికులకు వేతనం 19500 ఇవ్వాలి ఈ వేతనం పెంచాలని అనేక రోజుల నుంచి అడుగుతున్న పట్టించుకోవడం లేదు. మున్సిపల్ కార్మికులకు సొంత ఇండ్లు లేక అద్దె ఇండ్లలో ఉంటున్నారు వస్తున్న జీతాలకు ఏమాత్రం సరిపోక ఇండ్ల కిరాయిలు కట్టలేని పరిస్థితి ఉన్నది. మున్సిపల్ కార్మికులు నిరుపేద కుటుంబాలకు చెందినవారు చాలీచాలని జీతాలతో బతుకుతున్నారు.. కావున మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిఐటియు నాయకులు రవి సాయిల్ గోపాల్ శేఖర్ ప్రవీణ్ నారాయణ ఆదాం సంగన్న తదితరులున్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ అద్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :**
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో లండన్ కు చెందిన సట్లపల్లి దేవిక - దేవేందర్ దంపతుల కుమారుడు చిరంజీవి సట్లపల్లి వేదార్యన్ పుట్టిన రోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు సట్లపల్లి దేవిక - దేవేందర్, సోదరి సట్లపల్లి వివేకల సహకారంతో ములుగు రోడ్డు, హనుమకొండలోని స్వయంకృషి మహిళా వృద్ధాశ్రమంలోనీ వృద్ధులకు 399వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సట్లపల్లి దేవిక మరియు దేవేందర్ , సట్లపల్లి వివేక,సట్లపల్లి వేదార్యన్, అనిశెట్టి పరమేశ్వర్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గోన్నారు.



# "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకం అమలు కు పకడ్బందీ చర్యలు

### గిరిజన రైతుల ఆర్థిక అభివృద్ధికి ఇందిర సౌర గిరి జల వికాసం చాల ఉపయోగపడుతుంది
### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 20 (సాక్ష్యం న్యూస్)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకం అమలుకు జిల్లాలో పకడ్బందీ చర్యలు తీసుకుంటామని, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు, మంగళవారం కలెక్టరేట్ ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏటూర్ నాగారం ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్రమిశ్రా, డిఎఫ్ఓ విశాల్, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఇందిర సౌర గిరి జల వికాసం పై సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ఆర్ఓఎఫ్ఆర్ పట్టేదారు లను మండల స్థాయి కమిటీ ద్వారా గుర్తించి భూగర్భ జల సర్వేలను నిర్వహించి, బోరు బావులు నిర్మించి, సోలార్ సిస్టం ద్వారా మోటార్స్ వినియోగంలోకి తీసుకువచ్చి డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఆర్టికల్చర్, వ్యవసాయం, సాగులోకి తీసుకువచ్చి రైతు యొక్క సమగ్ర ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా చేయడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు,
ప్రభుత్వ సూచనలు ప్రకారం క్షేత్రస్థాయిలో ట్రైబల్ వెల్ఫేర్, అటవీ శాఖ, గ్రౌండ్ వాటర్, హార్టికల్చర్, అగ్రికల్చర్, గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ రాజ్, విద్యుత్, రెడ్కో, ఐటీడీఏ, రెవెన్యూ, సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా క్షేత్రస్థాయిలో ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగాలని, అటవీ భూముల పరిరక్షణ కృషి చేస్తూ అందరూ పనిచేయాలని కలెక్టర్ సూచించారు, ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి ఆసక్తి కలిగిన ట్రైబల్ రైతులకు ఈ పథకం ఆవశ్యకతల గురించి వివరించాలన్నారు, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్రా మిశ్రా



మాట్లాడుతూ ప్రభుత్వ జీవో ప్రకారం ట్రైబల్ రైతులను గుర్తించి వారి అభ్యున్నతికి ఆర్థిక అభివృద్ధికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని మహబూబాబాద్ జిల్లా పరిధిలోని బయ్యారం, గంగారం, గార్ల, గూడూరు, కేసముద్రం, కొత్తగూడ, కురవి, మహబూబాబాద్, నెల్లికుదురు, మండలాలలో ప్రత్యేక సభల ద్వారా ఆసక్తి కలిగిన లబ్ధిదారులను గుర్తించాలన్నారు, ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ దేసిరామ్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, ఎఎన్డీసీఎల్ ఎస్ఈ నరేష్, హార్టికల్చర్ మరియాన్న, ఐటిడిఏ అధికారులు రాజ్ కుమార్, వెంకన్న, వీరభద్రం, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సై టీబిచర్మ పరీక్ష పై అవగాహన సదస్సు: డాక్టర్ గుగులోతు రవి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 20 (సాక్ష్యం న్యూస్):
జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి



రాథోడ్ , టీబి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సై టీబి చర్మ పరీక్ష పై డాక్టర్ రవి అవగాహన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించడం జరిగింది. ఈ రోజు టీబి నిర్ధారణ కొరకు తేమడా పరీక్షలు 64 మందికి తీసుకో వడం జరిగిందని తెలిపారు.గుప్త టీబి సంక్రమణను గుర్తించడానికి తదుపరి తరం పరీక్ష గుప్త టీబి ని క్రియాశీలకంగా మారకముందే గుర్తించడం అనేది టీబి నిర్మూలన వ్యూహానికి మూలస్తంభం. మరిపెడ లో సై-టిబి చర్మ పరీక్షా యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ముందస్తుగా గుర్తించడం ద్వారా క్షయవ్యాధిని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పరీక్ష.సై టీబి చర్మ పరీక్షను బలహీన వర్గాలలో టీ.బి .సంక్రమణను గుర్తించడానికి ప్రత్యేకంగా రూపొందించామని, ఇది వ్యాధిని ముందస్తుగా గుర్తించడంలో సహాయపడుతుందని డాక్టర్ రవి అన్నారు. సై-టిబి పరీక్ష యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ముందస్తుగా గుర్తించడం ద్వారా క్షయవ్యాధిని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మక చొరవ అని అన్నారు.మాట్లాడుతూ, ఈ పరీక్ష టీబి ఇన్ఫెక్షన్‌ను గుర్తించడానికి ఉద్దేశించబడిందని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు మరియు ఉప కేంద్రాలు టీ.బి.ని సమర్థవంతంగా, ఉచితంగా చికిత్స చేయడానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు.
ముందస్తు టీబి గుర్తింపు సౌకర్యాన్ని పొంది, టీబి రహిత సమాజం లక్ష్యానికి దోహదపడాలని ఆయన కోరారు.తెలంగాణ రాష్ట్రం టీబీ ఎలిమినేషన్ లో భాగంగా 100 రోజుల టిబి క్యాంపెనింగ్ కార్యక్రమం మే 19 నుంచి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలలో మరియు సబ్సెంటర్ లలో నిర్వహించనున్నారు దీనికి గాను ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ పరిధిలోని వల్నరబుల్ పాపులేషన్ డేటాని అందుబాటులో ఉంచుకోవాల్సిందిగా



కోరారు.వల్నరబుల్ పాపులేషన్ అనగాఐదు సంవత్సరాల నుండి ఇప్పటివరకు టీబీ మందులు వాడి తగ్గినవారు,టీబీ పేషెంట్ యొక్క కుటుంబ సభ్యులు(గత రెండు సంవత్సరాలు గా ఉన్న వారి వివరాలు),షుగర్ వ్యాధిగ్రస్తులు,ధూమపానము అలవాటు ఉన్న వ్యక్తులు,60 సంవత్సరాల పైబడిన వారు,మాల్ న్యూట్రిషన్ వ్యక్తులు(బి ఎం ఐ18 కంటే తక్కువగా ఉన్నవారు),దీర్ఘకాలిక వ్యాధులు అనగా డయాలసిస్ ఆస్తమా క్యాన్సర్ వంటి వ్యాధుల వారి వివరాలు,హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల వివరాలు అందుబాటులో ఉంచుకోవాల్సిందిగా తెలియజేస్తు ఉత్తమ ఫలితాలను పొందడానికి క్షేత్ర స్థాయిలో పరీక్షను సమర్థవంతంగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమం లో టీబి హెల్త్ సూపెర్వైసోర్ సుదర్శన్, ఆచార్యులు, ల్యాబ్ టెక్నిషన్ అనిత, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య,ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పాలమూరులో ప్రజాపాలన గాడి తప్పింది

**పట్టు కోల్పోయిన పాలమూరు ఎమ్మెల్యే**

**ప్రజా సమస్యలపై విసుకు చెందుతున్న ప్రజాప్రతినిధులు**


**అధికార పార్టీ పేరు చెప్పుకొని పైరవీలు చేసుకుంటున్న అనుచరులు**

**సివిల్ తగాదాల్లో తలదూరుస్తున్న పోలీసులు**

**కుంటుబడిన అభివృద్ధి..**

**మూడోతరం నాయకుని కోసం ప్రజల ఎదురుచూపులు..**

మహబూబ్ నగర్ ప్రతినిధి, సాక్ష్యం మే 20:
కాంగ్రెస్ ప్రజా పాలన మహబూబ్ నగర్ నియోజకవర్గంలో గాడి తప్పింది. రెవెన్యూ పోలీస్ శాఖలు హద్దుమీరి ప్రవర్తిస్తున్నాయి. ఇక్కడి పాలకుల అసమర్ధత కారణంగా అనుచరగణం రెచ్చిపోతుండగా పోలీసులు మాత్రం సివిల్ తగాదాల్లో తలదూర్చుతూ ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి .. అలాగే ఉంది తప్ప కొత్తగా జరిగిన అభివృద్ధి అంటూ ఏమీ లేదు అని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. రూల్స్ రూల్స్ అంటూ భీష్మించుకున్న స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అధికార పార్టీ నాయకుల విషయంలో ప్రజా ప్రతినిధుల విషయంలో ఖచ్చితమైన రూల్స్ పాటిస్తున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి అనేది అప్పటికి ఇప్పటికీ చూస్తే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న విధంగా ఉంది. కట్టు కథలు పిట్ట కథలు చెప్పుకుంటూ రెండు సంవత్సరాల పాలన ముగించారు. సమస్యల పరిష్కారం కోసం వినతులు ఇవ్వడానికి ప్రజలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళితే మీకోసమే ఎమ్మెల్యేగా అయినానా గత పాలకులు చేసిన తప్పులు నేనెందుకు సరిదిద్దాలి అంటూ అసహనం వ్యక్తం చేయడం గమనార్హం. ఒకపక్క అభివృద్ధి లేదు



ఇంకోపక్క సమస్యల పరిష్కారం లేదు మరో ప్రక్క అరాచకాలు దౌర్జన్యాలు ఎప్పట్లాగే కొనసాగుతున్నాయి. సివిల్ కేసులలో పోలీసులు మితిమీరి ప్రవర్తిస్తుండడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. కోర్టులలో కేసులు ఉన్నప్పటికిని పోలీస్ పవర్ చూపిస్తున్నారు ,దీని వెనక అధికార పార్టీ నాయకులు హస్తముందా ఇక్కడ ఎమ్మెల్యే అసమర్ధత కారణమా అంటూ ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. కాంగ్రెస్ పేరు చెప్పుకొని అనేకమంది నాయకులు అధికారుల వద్ద పనులు చేసుకుంటున్నారు. సాధ్యం కాని పనులను సైతం ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పి మరి చేసుకుంటూ ఒత్తిడి చేయడం బెదిరింపులకు పాల్పడడం కోసమేరుపు. రెవెన్యూ శాఖ తన విశిష్ట అధికారాలను ఇక్కడ చూపించేలా ఆ శాఖ అధికారులు పనిచేస్తున్నారు. నిజమైన బాధితులను కాదని అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారు. ఒకపక్క రెవెన్యూ మరోపక్క పోలీస్ ఈ రెండు శాఖలు పూర్తిగా విశేష అధికారాలను ప్రదర్శిస్తున్నాయి. విద్యార్థుల కోసం నూతన ఆలోచన చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి విద్యా హబ్ పేరిట విద్యానిధిని ఏర్పాటు చేయడం సంతోషకరమే కానీ ఈ విద్యానిధికి ఎంతోమంది విరాళాలు ఇచ్చింద్రు ఎన్నారైలు ఎంతమంది సాయపడ్డారు విద్యా నిధి ద్వారా ఎంతమందికి లబ్ధి చేకూరింది ఈ విషయాలన్నీ ఒక నాయకునికి తప్ప ప్రజలకు తెలియడం లేదు. ఈ విద్యానిధి కార్యక్రమం తప్ప మిగతా అభివృద్ధి ఏది పలువురు అంటున్నారు. ఎమ్మెల్యేకు ప్రజలకు మధ్య కొంతమంది నాయకులు అగాధం సృష్టించి వారి సొంత లాభాలు చూసుకుంటున్నారు. ఎమ్మెల్యే ప్రజలను స్వయంగా కలిసేలా చేయకుండా మేము వస్తేనే మీ పనులు అవుతాయని అధికార పార్టీ నాయకులు రాజకీయ కుయ్యొక్కులు ప్రదర్శిస్తున్నారు. ఒకరిద్దరి నాయకులకు చైర్మన్ పదవులు కట్టబెట్టి వెనక తిప్పుకోవడం తప్ప ఆ శాఖ పరంగా ఎలాంటి అభివృద్ధి మచ్చుకైన కనిపించడం లేదు. ఒకే సామాజిక వర్గానికి చెందిన నాయకులకు ఎమ్మెల్యే వత్తాసు పలకడంతో నియోజకవర్గంలో వివిధ రకాల దందాలు కొనసాగుతున్నాయి. ఈ విషయాన్ని పార్టీలోని కొందరు నాయకులే బహిరంగంగా విమర్శిస్తున్నారు. హన్వాడ మండలానికి చెందిన ఇద్దరు నాయకులు మహబూబ్ నగర్ చెందిన ముగ్గురు ప్రజాప్రతినిధులు, మరో ఇద్దరు నాయకులు , ఒక మైనార్టీ నాయకుడు వీరు చెప్పిందే వేగంగా పాలన జరుగుతుందని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. దీంతో మహబూబ్ నగర్ నియోజకవర్గంలో భూ దందాలు అక్రమ వ్యాపారాలు అక్రమ కేసుల బెదిరింపులతో ప్రజలు భయాందోళన గురవుతున్నారు. ఈ సందర్భంలో బిఆర్ఎస్ పాలనలో మాజీ మంత్రి చేసిన అభివృద్ధి ప్రస్తుతం ఎమ్మెల్యే హయాంలో జరిగిన అభివృద్ధి పై సర్వత్ర చర్చ జరుగుతుంది. గత పాలకుని పాపాలు దుర్మార్గాలు భరించలేకనే ప్రస్తుత ఎమ్మెల్యేను గెలిపిస్తే ఇప్పుడు జరిగిందేమిటి జరుగుతున్నది ఏమిటి అని అందరూ చర్చించుకుంటున్నారు. ఈ తరుణంలో మహబూబ్ నగర్ నియోజకవర్గంలో భరోసా కల్పించి అన్ని వర్గాల ప్రజలకు అండదండలు కల్పించే మూడోతరం యువ నాయకుడు కోసం నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

**ఇలాంటి పాలన ఎన్నడూ చూడలేదు: సీనియర్ పాత్రికేయుడు మంగళగిరి యాదగిరి**

నేను పాత్రికేయునిగా గత 40 సంవత్సరాలుగా పాత్రిక రంగంలో పనిచేస్తున్నాను. ఎంతోమంది మంత్రుల ఎమ్మెల్యేల పనితీరు చూసా ఇప్పుడు నేటి కాంగ్రెస్ ప్రజాపాలనలో మహబూబ్ నగర్



ఎమ్మెల్యే పనితీరు కనిపిస్తుంది. ప్రజా సమస్యలు గాలికి వదిలి రూల్స్ రూల్స్ అంటూ ఎవరికి పని చేయకుండా ఏమైనా చేసుకోపోండి అనే ధోరణితో మాట్లాడటం సిగ్గుచేటు. కేవలం ఈ ఎమ్మెల్యే కొందరికే ఎమ్మెల్యేగా ఉన్నారనే విషయం ప్రజల్లో చర్చ జరుగుతుంది .గత పాలకుల అక్రమాలను వెలుగు తీసి దోషులకు శిక్ష పడే విధంగా చర్యలు చేపడతానని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మాట మార్చడం విడ్డూరం అన్నారు. గత మాజీ మంత్రి చేసిన తప్పులను సరిదిద్దడమేనా నా పని అంటూ విరుచుక పడడం శోచనీయం. తప్పులు చేసిన ప్రతిపక్షాల నాయకులను తమ పార్టీలో చేర్చుకొని ఎమ్మెల్యేకు ఎలా ఉన్నా మాకు మాత్రం సిగ్గు అనిపిస్తుంది .

## ఉపాధ్యాయులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి




**సాక్ష్యం (పాపన్నపేట, మే 20)** ఐదు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమానికి ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని పాపన్నపేట మండలం విద్యాధికారి ప్రతాపరెడ్డి సూచించారు . ఐదు రోజులపాటు నిర్వహించే ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత , ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎంల కోసం ఈ శిక్షణ కొనసాగుతుందన్నారు. ఉపాధ్యాయుల భోదనను మెరుగు పరచటానికి, నూతన విద్యాసంవతనికి ఉపాధ్యాయులను సంసిద్ధులను చేయటానికి, విద్య ప్రమాణాలు పెంచడానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించారు. ఈ శిక్షణలో మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుండి 125 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి తో పాటు ఆర్ పి లు రవిందర్ రెడ్డి, ఆనందం, వినిత, సంతోష్, రాజు, సిద్దయ్య, సీర్ పి లు లు, ఎం ఐ ఎస్ లు పాల్గొన్నురు.

## భూ వివాదంలో న్యాయం లేకుండా తప్పుడు కేసు నమోదు

– మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జె వెంకట రత్నంను సస్పెండ్





**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్) :** మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జె. వెంకట రత్నం ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్స్పెక్టర్ వెంకట రత్నం పై ఓ భూ వివాదం కేసులో బాధితులకు న్యాయం చేయకుండా, తప్పుడు కేసు నమోదు చేయడమే కాకుండా, కేసులో మరణించిన వ్యక్తి పేరును కూడా ఎఫ్ఐ ఆర్ లో చేర్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో పాటు మరో కేసులో ఓ మహిళ నిందితురాలిని స్టేషన్ పరిధిలో లైంగికంగా వేధించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ అంశాలపై జరిగిన ఆంతర్య విచారణలో ఆరోపణలు నిజమని నిర్ధారణ కావడంతో ఆయన్ని తక్షణమే సస్పెండ్ చేస్తూ పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. పోలీసు వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని నిలుపుకోవాలన్న ఉద్దేశంతో ఈ చర్య తీసుకున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు.

## కళాకారులకు చేయూత అందిస్తున్న సేవరత్న అవార్డు గ్రహీత !

బండారి గంగాధర్!



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ ఆట నిర్వహించడం జరిగింది భజన మండలి భక్తులకు ఆ యొక్క ఆటకు తన వంతు సహాయంగా బండారి గంగాధర్ బండారి క్రాంతి యొక్క చేతుల మీదుగా బండారి గంగాధర్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో 5011 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు .ఇలాంటి ఎల్లమ్మ ఆట నృత్యానికి సహాయం చేయడం ఆనందకరమైన విషయంగా అని అన్నారు. సహాయాన్ని అందజేసినందుకు భజన మండలి తరఫున వారి కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజిఆర్ అద్యక్షులు కుమ్మరి నాగరాజు పిల్లి కృష్ణ పిల్లి నరసింహులు . కొత్తపల్లి నాగరాజు పంతులు బాలేష్ . రంగప్ప బాలరాజు .గుల్లయ్య గారి కార్తీక్ పిల్లి హరీష్ బబ్బురి రాము. బండారి గంగాధర్ యువసేన సభ్యులు , మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు భద్రత ప్రమాదాల నివారణపై ఢిల్లీలో ఏర్పాటుచేసిన


## చర్చ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 20 మే** మంగళవారం ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పైన ఎంపిక చేయబడిన దేశంలోని వందమంది జిల్లా కలెక్టర్లకు, ఇంజనీరింగ్ అధికారులతో సుదీర్ఘంగా చర్చ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకున్న చర్యలను వివరిస్తూ నేషనల్ హైవే పై ఇంకా తీసుకోవలసిన భద్రతాచార్యులపై సూచించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణపై జిల్లా కలెక్టర్, ఎస్పి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకొని ఇంజనీరింగ్ అధికారులు పాటించే విధంగా రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తే పెద్ద ఎత్తున ప్రమాదాలు నివారించవచ్చు అని సూచించడం జరిగింది.

## ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం

– మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్





**కోదాడ మే 20 (సాక్ష్యం)** కోదాడ పట్టణం జడ్పీ బాయ్స్ హై స్కూల్ నందు కోదాడ మండల స్థాయి ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ ప్రారంభించి మాట్లాడినారు. మే 20 నుండి 24 వరకు ఐదు రోజులు శిక్షణా కార్యక్రమంలో సమయపాలన పాటించాలని, శిక్షణ అంశాలను అవగాహన చేసుకుని ఉపాధ్యాయులు పాఠశాల బోధనలో అమలు చేసి విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. 2025 – 26 విద్యా సంవత్సరంలో ప్రతి పాఠశాల యందు పిల్లల సంఖ్య పెంచదానికి ప్రతి ఉపాధ్యాయుడు బడిబాట కార్యక్రమం ద్వారా పాఠశాలలో ఉన్న ప్రత్యేకతలు వసతులను తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లి ఇంటింటికి తిరిగి పిల్లల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం మార్కండేయ, రిసోర్స్ పర్సన్ గా రవిచందర్, పద్మ, స్రవంతి, అంకులయ్య, రామా నాయక్, వేణుబాబు, సుమయ్య పర్వీన్, అజీముద్దీన్, శ్రీనివాస్, సీఆర్పీలు సుజాత, సురేషు, సీతారాం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ పథకంను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలి

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్







**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 20 (సాక్ష్యం న్యూస్)** ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు, జిల్లా కలెక్టర్, మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో (డిఐపిసి) జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ, సమావేశం జరిగింది, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ – ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (54) మందికి రూపాయలు 1.75/- కోట్లు, షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 04 మందికి రూపాయలు 14.65/- లక్షలు, మొత్తం 1.89- కోట్ల రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (58) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడి రాయితీ మంజూరు చేయడం జరిగింది. తెలంగాణ ఐ పాస్ ద్వారా (28) యూనిట్లుకి, 30.7 కోట్ల పెట్టుబడితో అనుమతులు పొందాయి, రైస్ మిల్స్ కేసముద్రం, మహబూబాబాద్ మండలాల్లో స్థాపించుటకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు, పరిశ్రమల శాఖ ద్వారా రాష్ట్రంలోని యువతకు ప్రైవేట్ ఇండస్ట్రీస్లలో ఉపాధి కల్పించుటకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ను ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం అమలు కోసం జిల్లా స్థాయి కమిటీని నియమించడం జరిగిందన్నారు,

ఈ కమిటీ ద్వారా డిట్ ఆన్లైన్ ప్లాట్ఫారం గురించి యువతలో అవగాహన కల్పించి, ఉద్యోగ అవకాశాల కోసం పోర్టల్ లో నమోదు చేయించాలని,యువత ఈ పథకం ద్వారా ఉపాధి అవకాశాలు పొంది ఆర్థిక అభివృద్ధి పొందాలని ఆయన సూచించారు, ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఎస్ శ్రీమన్నారాయణ రెడ్డి ట్రైబల్ వెల్ఫేర్, దేశీరామ్, ఎస్సి,ఈడి శ్రీనివాస్ రావు , లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, ఎంప్లాయిమెంట్ అధికారి రజిత, పట్టణ ప్రణాళిక అధికారి సాయిరాం, ఫ్యాక్టరీస్ వెంకటరమణ, ఐటిఐ ప్రిన్సిపల్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### గాయపడిన హెడ్

## కానిస్టేబుల్ కందికొండకు పరామర్శ



**కోదాడ మే 20 (సాక్ష్యం)** అనంతగిరి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కందికొండ శ్రీనివాస్ విధి నిర్వహణకు వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. కాగా కోదాడ పట్టణంలో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనివాసులు కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి సూర్యాపేట జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బెల్లంకొండ రామచందర్ లు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైటర్లు కుమార్, బ్రహ్మం ,శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ ప్రవీణ్, కోటి ఉన్నారు

## రైస్ మిల్లుల్లో సివిల్ సప్లై అధికారి తనిఖీ



**రాజంపేట (బిక్కనూర్) మే 20 (సాక్ష్యం)** బిక్కనూరులోని పలు రైస్ మిల్లులను జిల్లా సివిల్ సప్లై అధికారి మల్లికార్జున్ ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. తనిఖీ అనంతరం ఆయన మాట్లాడుతూ, ధాన్యం లారీల అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రైస్ మిల్లు యాజమాన్యాన్ని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో సివిల్ సప్లై డీఎం రాజేందర్, తహశీల్దార్ శివప్రసాద్ ఆయనతో పాటు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** కొడకండ్ల మండలం మైదం చెరువు తండా గ్రామంలో నిర్వహించబడిన వివాహ రిసెప్షన్ మంగళవారం రోజున కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి నూతన వధూవరులు ధరావత్ రాజ్ కుమార్, అఖిల దంపతులను ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, నియోజకవర్గ యువజన నాయకులు, గ్రామ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

### జిల్లా ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన

## కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 20 /(సాక్ష్యం న్యూస్)** జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ పట్టణంలోని ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఆస్పత్రిలోని ఆరోగ్యశ్రీ బ్లాక్, యూరాలజీ బ్లాక్, జనరల్ వార్డ్, పరిసరాలను, హాస్పటల్ ఇన్ పేషెంట్, ఔట్ పేషంట్, డాక్టర్స్ సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు,ఆస్పత్రికి వస్తున్న పేషెంట్లకు అందిస్తున్న సేవల వివరాలు సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్ ఆర్ఎంఓ డాక్టర్ జగదీష్ లను అడిగి తెలుసుకున్నారు, ఆస్పత్రిలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవలు అందించాలని, హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, సదరం క్యాంపుల నిర్వహణ (వైద్య పరీక్షల) కోసం ఆస్పత్రిలో అనువైన ప్రదేశంలో వారి కి సేవలు అందించడానికి యుఐడి (బ్లాక్) నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు, స్పెషలైజేషన్ మానసిక, కంటి, చెవి, ముక్కు, దంతాల, విభాగం తదితర వినికిడి లోపం ఉన్న వారిని పరీక్షల కోసం తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, ఆసుపత్రికి వచ్చే పేషెంట్,లకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా స్వచ్ఛమైన పదార్థాలను అందించాలన్నారు, ఆస్పత్రిలో పార్కింగ్, వైద్య విభాగాలు , సానిటేషన్ నిర్వహణ తదితరాంశాలపై కలెక్టర్ తగు సూచనలు చేశారు, కలెక్టర్ వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిఈ, ఏఈ, శంకర్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు, రవాణా తదితర

### అంశాలపై రైతుల సౌకర్యార్థం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 20 (సాక్ష్యం న్యూస్)** జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా, కేంద్రాల నిర్వహణ సంబంధిత అంశాలపై రైతుల సౌకర్యార్థం జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ 7995050789 కేటాయించడం జరిగిందని, షిఫ్టుల వారిగా సిబ్బంది ఈ కంట్రోల్ రూమ్ లో ఉంటారని, రైతులకు, ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన ఈ నెంబర్ లో సంప్రదించాలని, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, లు తెలిపారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు ప్రారంభం అయినా రోజు నుండే ఈ కంట్రోల్ రూమ్ పనిచేయడం జరుగుతుందని, సమస్య లు వచ్చిన వెంటనే స్పందించి సంబంధిత కేంద్రాల నిర్వహకులకు తగు ఆదేశాలు జారీ చేస్తూ ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,

## కమిషనర్ల ఎంపికలో బీసీలకు మొండి చేయి

– బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్




**మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మే 20:** ఆర్టీఐ కమిషనర్ల నియామకంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత చేపడుతున్న ప్రతి నియామకాల్లో ప్రమోషన్ల విషయంలో, కార్పొరేషన్ చైర్మన్ ఎంపికలలో, నామినేటెడ్ పోస్టుల విషయంలో కూడా బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తూ అగ్రవర్ణాలకే అగ్ర తాంబూలం ఇస్తుందన్నారు. ఒకపక్క బీసీలకు న్యాయం చేస్తామంటూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామంటూ ప్రకటనలు చేయడమే తప్ప ఆచరణలో శూన్యమన్నారు. ఆర్టీఐ కమిషనర్లుగా ఇంకొందరిని ఎంపికకు అవకాశం ఉంది కనుక బీసీ లకు అవకాశం ఇచ్చి బీసీల ఆత్మగౌరవన్నీ కాపాడాలని శ్రీనివాస్ సాగర్ కోరారు..

## డీఎస్పీ సుదర్శన్‌కు ఘన సన్మానం



**మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మే 20:** బదిలీపై వెళ్తున్న డిఎస్పీ సుదర్శన్ కు జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్పీ డి జానకి సన్మానించారు .ఈ సందర్భంగా ఎస్పీ సుదర్శన్ కి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది మార్చి నుండి మహబూబ్ నగర్ జిల్లా డీసీఆర్బీ విభాగంలో వర్టికల్ డీఎస్పీగా విశేషంగా సేవలందించిన సుదర్శన్ , ఇటీవల జరిగిన డీఎస్పీ ల బదిలీల్లో భాగంగా హైదరాబాద్ నగరంలోని గోషామహల్ ఏసీపీగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగ జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ. “సుదర్శన్ తన విధుల్లో అంకితభావంతో, పట్టుదలతో పనిచేసిన ఒక ఆదర్శ పోలీసు అధికారి. మహబూబ్ నగర్ జిల్లా పోలీసు వ్యవస్థకు అందించిన సేవలు చిరస్మరణీయమైనవిగా నిలుస్తాయని. భవిష్యత్తు బాధ్యతల్లోనూ మరింత విజయాలు సాధించాలన అన్నారు .” ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీసీఆర్బీ డీఎస్పీ రమణా రెడ్డి, ఆర్ఐ కృష్ణయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే





**మహబూబ్ నగర్ ప్రతినిధి మే 20 (సాక్ష్యం)** మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముడా నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజూ తమ పనులు నిమిత్తం క్యాంపు కార్యాలయానికి వచ్చే ప్రజలకు శుద్ధ జలం అందించాలనే ఉద్దేశంతో నూతనంగా ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇక్కడ వచ్చే ప్రజలకు ఆర్వో వాటర్ ప్లాంట్ ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు గుండా మనోహర్, రామచంద్రయ్య, శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పర్యటించి ధరణి పెండింగ్ ఫిర్యాదులను పరిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, మే 20 (సాక్ష్యం)** మదనపూర్ మండలం, ద్వారక నగర్ గ్రామంలో దాదాపు సంవత్సర కాలం నుండి పెండింగ్ లో ఉన్న ధరణి పెండింగ్ కేసును మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ స్వయంగా మోకా మీదికి వెళ్ళి రెవెన్యు అధికారులు, గ్రామస్తులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. కొత్తకాపు రామయ్య తండ్రి పేరు చిన్నయ్య భూమిని గతంలో ఉన్న రెవెన్యూ అధికారి నోషనల్ ఖాతాగా మార్చడంతో సదరు భూ యజమాని ధరణిలో దరఖాస్తు చేసుకున్నారు. అట్టి భూమిని రెవెన్యూ అధికారులతో సర్వే చేయించిన అనంతరం కొత్తకాపు రామయ్యకు చెందిన 25 గుంటల భూమిని నోషనల్ ఖాతా నుండి తొలగించి పట్టా భూమి గా మార్చుతూ పంచనామ చేయించారు. ఇక నుండి వ్యవసాయం చేసుకోవాలని కలెక్టర్ రైతును సూచించారు. భూ సమస్య పరిష్కరించినందుకు రైతు కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. తహసిల్దార్ అబ్రహం లింకన్, గిర్దావర్ రాజేశ్వరి, సర్వేయర్ సుచరిత గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించి ప్రోత్సహించాలి

### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మే 20 (సాక్ష్యం)** రైతులకు సేంద్రీయ వ్యవసాయం అవగాహన కల్పించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం మిరాస్పల్లి వద్ద ఉన్న కొండా రెడ్డి సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వ్యవసాయ క్షేత్రంలో ఎలాంటి రసాయన ఎరువులు, పిచికారీలు వాడకుండా 20 ఎకరాల్లో రైతు సాగు చేస్తున్న వంగడాలను పరిశీలించారు. ఎలాంటి ఎరువులు వాడుతారు, ఎరువులు ఏ విధంగా తయారు చేస్తున్నారు, ఏ రకమైన వ్యవసాయం చేస్తున్నారు, లాభం ఎలా గడిస్తున్నారు అనే అనేక అంశాలను కలెక్టర్ రైతు కొండా రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ వ్యవసాయ రంగంలో ఇంత సాంకేతికత, నైపుణ్యం ఎక్కడి నుండి పొందారు అని రైతును ప్రశ్నించారు. ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా సాగు చేస్తున్న మామిడి, బత్తాయి, జామ, బొప్పాయి, ఇతర అంతర్గత పంటలను పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన కలెక్టర్ జిల్లాలోని ఇతర పెద్ద రైతులను చూపించి సేంద్రీయ వ్యవసాయం పై అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఆదేవిధంగా పామాయిల్ సాగు వైపు రైతులను మళ్లించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయ భాస్కర్, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి, రైతు కొండారెడ్డి తదితరులు ఉన్నారు.

## పెండింగ్ ఆయకట్టు భూసేకరణ పై సమీక్షా సమావేశం



**గద్వాల మే 20 (సాక్ష్యం)** జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఇరిగేషన్,రెవెన్యూ శాఖల అధికారులతో పెండింగ్ ఆయకట్టు భూ సేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద పెండింగ్‌లో ఉన్న 480 ఎకరాల భూసేకరణపై చర్యలు తక్షణమే ప్రారంభించాలని సూచించారు. భూ సేకరణ ప్రక్రియలో డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ వారీగా తహసీల్దార్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ),మండల సర్వేయర్,ఇరిగేషన్ అధికారులతో కూడిన ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసి,భూ సేకరణను వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. భూమికి పరిహారం చెల్లించిన వెంటనే సివిల్ వర్క్స్ ప్రారంభించాలని స్పష్టం చేశారు. కాలువల నిర్మాణం వల్ల గ్రామాల అభివృద్ధి, సాగు సౌకర్యాలు ఎలా మెరుగుపడతాయో ప్రజలకు వివరించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ ప్రాంతాలను స్వయంగా పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, ఆర్డీఓ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఎస్.ఈ రహీముద్దీన్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం ప్రారంభించిన ఎంఈఓ



**రెంజల్, మే 20 (సాక్ష్యం)** ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్య శిక్షణ శిబిరాన్ని మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు ప్రారంభించారు. రెంజల్ మండలం కేంద్రంలోని కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాల ఆవరణలో మంగళవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని ఎంఈఓ కట్ట ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్య శిబిరంలో డిఆర్పి లు తెలియజేస్తున్న విషయాలను అవగాహనతో అవలంబించుకొని విద్యార్థిని, విద్యార్థులు తరగతి గదులలో బోధించే బోధన అభివృద్ధి చెందే విధంగా తీర్చిదిద్దాలని కోనియాడారు. ఈ కార్యక్రమం ఈనెల 20వ తేదీ నుండి 24 తేదీ వరకు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శిక్షణ శిబిరంలో చురుకుగా పాల్గొని నూతన విషయాలను చేర్చుకొని విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండల పీఆర్టీయూ అధ్యక్షులు టి సోమలింగం గౌడ్, పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, డిఆర్పి శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, నరేంద్ర, శేఖర్ మయూరి, తదితరులు పాల్గొన్నారు.

# గత యాసంగి కంటే ఈ సీజన్ లో 6.5 రెట్లు అధికంగా కొనుగోలు

### – జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

- చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- మే 20 నాటికి 2024 లో 41.97 కోట్ల విలువ గల 19052 మెట్రిక్ టన్నులు, 2025 లో 289.75 కోట్ల విలువ గల లక్షా 24 వేల 890 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- సన్న రకం ధాన్యానికి రైతుల ఖాతాల్లో జమ కానున్న 42.88 కోట్ల బోనస్
- ధాన్యం కొనుగోలుపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్, మే 20 (సాక్ష్యం)** గతం కంటే 6.5 రెట్లు వేగవంతంగా రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా వడ్ల కొనుగోలు జరుగుతుందని, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ మే 20 నాటికి 2023-24 లో 110 కొనుగోలు కేంద్రాల ద్వారా 19052 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ప్రస్తుత సంవత్సరం 192 కొనుగోలు కేంద్రాల ద్వారా 23 వేల 410 మంది రైతుల నుంచి 289.75 కోట్ల విలువ గల లక్షా 24వేల 890 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి 17 వేల 587 మంది రైతులకు 212 కోట్ల 60 లక్షల చెల్లింపులు పూర్తి చేశామని, మిగిలినవి కూడా 2 రోజులలో చెల్లింపులు జరుపుతామని అన్నారు. మే 20 నాటికి గతం కంటే 6.5 రెట్లు అధికంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా కొనుగోలు చేసిన ధాన్యంలో రైతులకు వడ్ల డబ్బులు సకాలంలో చెల్లిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సన్నరకం వడ్లకు 500 క్వింటాలుకు బోనస్ ప్రకటించడంతో పెద్ద ఎత్తున పంట సాగు జరిగిందని అన్నారు. పండించిన వడ్లను దళారులకు అమ్ముకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్ కూడా చెల్లింపు తో లబ్ది పొందుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో కొనుగోలు చేసిన లక్షా 24 వేల 890 మెట్రిక్ టన్నుల ధాన్యంలో సన్న రకం ధాన్యం 85 వేల 760 మెట్రిక్ టన్నుల ఉందని, వీటికి ఇప్పటి వరకు రైతులకు 42.88 కోట్ల రూపాయల బోనస్ ప్రభుత్వం త్వరలో చెల్లించడం జరుగుతుందని అన్నారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేస్తున్నామని, నాణ్యత ప్రమాణాలను పరీక్షించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని రైతులకు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఉండేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామని, కొనుగోలు కోసం 47.5 లక్షల గన్నీ బ్యాగ్స్ అవసరం ఉండగా ఇప్పటికే 39.50 లక్షల బస్తాలను కొనుగోలు కేంద్రాల వద్ద ఉంచామని, మిగిలిన బస్తాలను కూడా గోదాముల్లో సిద్ధంగా ఉంచామని అన్నారు. రాబోయే 15 రోజుల్లో మిగిలిన ధాన్యాన్ని సేకరించి మిల్లులకు తరలించే కార్యాచరణ ను రూపొందించామని, వర్షాల వలన ధాన్యం ఎక్కడ పాడవకుండా మార్కెటింగ్ శాఖ ద్వారా అవసరమైన టార్పాలిన్ కవర్లను పంపించామని అన్నారు. రాబోయే రోజుల్లో వడగండ్లతో కూడిన అకాల వర్షాలు పడే అవకాశం ఉందని తడవకుండా సురక్షితంగా నిల్వ చేసేందుకు కొనుగోలు కేంద్రాల ఇంచార్జులకు నిరంతరం స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాడతాం

### – సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు





**కల్వకుర్తి, మే 20 (సాక్ష్యం)** కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల లాభాల కోసం కార్మిక వర్గాన్ని బలి చేసేటందుకోసం నాలుగు లేబర్ కోడ్లని అమలు చేయాలని చూస్తున్నదని దాన్ని తిప్పికొట్టేందుకు కార్మిక వర్గం సన్నద్ధమైనదని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు తెలియజేశారు. బిజెపి కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాల వ్యతిరేకిస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సార్వత్రిక సమ్మె నిర్వహించాలని 10 కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో జిల్లాలలో మండల కేంద్రాల వరకు సమావేశాలు సభలు జరిపి విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగినది దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృశ్య సమ్మె జూలై 9కి వాయిదా పడినది అందువలన ఈరోజు మండల కేంద్రాల్లో నిరసనలు తెలియజేయాలని కార్మిక సంఘాల పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో కల్వకుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం 2019 ,2020 లోనే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తెచ్చినప్పటికీ కార్మిక వర్గ ప్రతిఘటన వలన వాటి అమలుకు సాహసించలేదని ఇప్పుడు కార్పొరేట్ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం మతోన్మాద పాలకులు ఈ కోడ్లను అమలు చేయాలని చూస్తున్నారని ఈ లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం అనుసరించే కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నాలుగు కోడ్లలో పారిశ్రామిక సంబంధాల కోడ్ కీలకమైనదని ట్రేడ్ యూనియన్ చట్టం 1926, ఇండస్ట్రియల్ ఎంప్లాయ్మెంట్( స్టాండింగ్ ఆర్డర్స్) 1946, పారిశ్రామిక వివాదాల చట్టం 1947, ఈ మూడు చట్టాలు రద్దుచేసి ఈ పారిశ్రామిక సంబంధాల కోడ్ రూపొందించారని ఈ కోడ్ అమల్లోకి వస్తే పాత మూడు చట్టాలు రద్దు అవుతాయని అన్నారు. పర్మనెంట్ ఉద్యోగాల వ్యవస్థ స్థానంలో తాత్కాలిక ఉద్యోగాల వ్యవస్థని నెలకొల్పటానికి బాటలువేసిందని ట్రేడ్ యూనియన్లు, కార్మికులు, ఉద్యోగుల సంఘటితశక్తిని బలహీనపరచడం జరుగుతుందని యాజమాన్యాలకు కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చేందుకు ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పద్దతి దారితీస్తుందని అన్నారు. ఇలాంటివి చాలా ఉన్నాయని అందుకే లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాడాల్సిన అవసరం ఉన్నదని జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు శంకర్ మల్లేష్ రాములు లక్ష్మమ్మ ఆశా వర్కర్స్ యూనియన్ కల్వకుర్తి అధ్యక్షురాలు రఫీకా సుల్తానా, భాగ్యలక్ష్మి, శైలజ, స్వాతి, హసీనా, మజీమున్నీసా, సుభద్ర, మంజుల, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాలిరెడ్డి ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ జగన్ అంగన్వాడీ యూనియన్ నాయకురాలు అలివేల తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లు గోదాములలో వద్ద లారీలను త్వరగా దింపుకోవాలి

### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మే 20 (సాక్ష్యం)** గోదాముకు, రైస్ మిల్లుకు వచ్చిన వడ్ల లారీలను త్వరగా దింపుకొని పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఆత్మకూరు మండలంలోని లక్ష్మీ ఆగ్రో టెక్ గోదాము, రైస్ మిల్లును కలెక్టర్ సందర్శించారు. గోదాము ముందు వడ్ల లోడుతో నిలబడి ఉన్న 7-8 లారీలను చూసిన కలెక్టర్ త్వరగా దించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, హమాలీల సంఖ్యను పెంచాల్సిందిగా ఆదేశించారు. అనంతరం వచ్చిన వడ్ల నుండి ఎంత శాతం బియ్యం వస్తుంది, తరుగు ఏమైనా తీస్తున్నారా అని ట్రక్ షీట్ రికార్డులను తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా వచ్చిన లారీలను త్వరగా పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని మిల్లరును ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ళు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఆత్మకూరు, అమరచింత లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ,ప్రత్యేక అధికారుల ద్వారా సర్వే చేసిన వివరాలను పరిశీలించారు. మొదటి విడతలో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు అవగాహన కల్పించి త్వరగా గ్రౌండింగ్ చేయించాలని ఆదేశించారు. రెండవ విడతకు సంబంధించి ప్రూట్రీనీ పూర్తి చేసి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితిలోనూ అర్హత లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి వీలు లేదని, ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఒకే ఇంటి ముందు ఇద్దరు కంటే ఎక్కువ మంది ఫోటోలు దిగి పెట్టడం, ప్లాట్ ముందు ఫోటోలు దిగింపెట్టడం వంటివి గమనించడం జరిగిందని ఇలాంటి వారి పేర్లు సిఫారసు చేయవద్దని ఆదేశించారు. తహసిల్దార్ చాంద్ పాషా,ఎంపీడీఓ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జగన్ భేటీ

### అన్యాయం చేసిన వారికి శిక్షలు తప్పవు
### రాసి పెట్టుకోండి...అంటూ జగన్ సీరియస్ వార్నింగ్

అమరావతి,మే20(సాక్ష్యం): అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం అంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి.. కొడతానంటే.. కొట్టమనండి.. కానీ, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండని అంటూ జగన్ హెచ్చరించారు. మీకు శిక్ష తప్పదనన్నారు. వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమైన జగన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూటమి సర్కార్, అధికారులు, పోలీసులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది.. కానీ, కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు.. కేసులకు, జైళ్లకూ భయపడకూడదు.. అలా అయితేనే రాజకీయాలు



చేయగలం.. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు అలా ఉన్నాయి అని ఫైర్ అయ్యారు.

ఇక, చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీచేస్తున్నాడని దుయ్యబట్టారు వైఎస్ జగన్.. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. తిరువూరులో సంఖ్యాబలం లేని చోటకూడా టీ–డీపీ పోటీ–కి ప్రయత్నంచేస్తోంది.. మెజార్టీ వైసీపీ ఉందంటే ఎన్నికను



ఆపుతున్నారు.. పోలీసులు.. వైసీపీ వాళ్లని అరెస్టు చేస్తున్నారు. టీ–డీపీ వాళ్లని రోడ్డుపై విడిచిపెడుతున్నారు.. కానీ, రేపు కచ్చితంగా వైసీపీకి కార్యకర్తే నంబర్ వన్ అని పేర్కొన్నారు.. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి.. కొడతానంటే.. కొట్టమనండి.. కానీ, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి... మనకూ –టైం వస్తుంది.. అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం.. రి–టైర్డ్ అయిన వారిని కూడా లాక్కుని వస్తాం.. దేశం విడిచిపెట్టి వెళ్లినా సరే రప్పిస్తాం.. అన్యాయాలు చేసిన ఒక్కొక్కరికి సినిమాలు చూపిస్తాం అని హెచ్చరించారు. చంద్రబాబు నాటిని విత్తనాలు.. కచ్చితంగా ఈ పరిస్థితులకు దారితీస్తాయి.. మహిళలు అని చూడకుండా నెలలతరబడి జైళ్లలో పెడుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు వైఎస్ జగన్.. ఒక కేసులో బెయిల్ వస్తుంది, అది రాగానే మరో కేసు పెడుతున్నారు.. ఇలా కేసులు మీదు కేసులు పెడుతున్నారు.. వల్లభనేని వంశీ విషయంలో ఇలాగే చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. దళితుడైన నందిగం సురేష్ విషయంలోనే ఇలాగే దారుణాలు చేస్తున్నారు.. సుమారు నెలన్నరకుపైగా జైల్లో ఉండి బయటకు వచ్చిన తర్వాత ఇప్పుడు మళ్లీ కేసుపెట్టి జైల్లో వేశారు అంటూ మండిపడ్డారు.

## బోరుగడ్డ అనిల్‌కు కోర్టు 14 రోజుల రిమాండ్

గుంటూరు,మే20(సాక్ష్యం): బోరుగడ్డ అనిల్‌కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. వచ్చే నెల మూడో తేదీ వరకు గుంటూరు ఆరవ అదనపు కోర్టు రిమాండ్ విధించింది. రిమాండ్ విధించడంతో పోలీసులు రాజమండ్రి సెంట్రల్ జైలుకు బోరుగడ్డ అనిల్‌ను తరలించారు. పీటీ– వారెంట్ మీద అనంతపురం జైలు నుంచి గుంటూరు కోర్టుకు పోలీసులు తీసుకువచ్చారు. పెదకాకాని మండల సర్వేయర్ మల్లికార్జునరావును బెదిరించిన కేసులో అనిల్‌కు రిమాండ్ పడింది. తన స్థలానికి సంబంధించిన సర్టిఫికెట్ ఇవ్వాలంటూ 2016 మే 9న పెదకాకాని మండల సర్వేయర్ మల్లికార్జునరావును బోరుగడ్డ అనిల్ బెదిరించారు. తన విధులకు ఆటంకం కలిగించి బెదిరించడంపై పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. గత ఎనిమిది ఏళ్లుగా ఈ కేసులో కోర్టుకి అనిల్ హాజరుకాలేదు. దీంతో నేడు పీటీ– వారెంట్‌పై అనంతపురం జైలు నుంచి పోలీసులు గుంటూరు కోర్టుకు తీసుకొచ్చారు. మే మూడో తేదీ వరకు రిమాండ్ విధించడంతో రాజమండ్రి సెంట్రల్ జైలుకు అనిల్‌ను తరలించారు.

## ఏపీ ఐసెట్ 2025 ఫలితాలు విడుదల

విశాఖపట్టణం,మే20(సాక్ష్యం): ఏపీ ఐసెట్ 2025 ఫలితాలు విడుదల అయ్యాయి. ఐసెట్ ఫలితాలు ఏయూ వీసీ ప్రొ.రాజశేఖర్ విడుదల చేశారు. ఏపీ ఐసెట్‌లో 95.86 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించారు. విశాఖకు చెందిన మనోజ్ మేకా ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. సందీప్ రెడ్డి, కృష్ణ సాయిలకు వరుసగా ద్వితీయ, తృతీయ ర్యాంకులు దక్కాయి. ఫలితాలను వెబ్ సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. అలానే వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009లో ఫలితాలు పొందవచ్చు. ఐసెట్ 2025లో అర్హత సాధించిన విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. 'ఏపీ ఐసెట్ 2025లో అర్హత సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు. ఫలితాలు వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009లో అందుబాటు–లో ఉన్నాయి. 34,131 మంది విద్యార్థులలో 32,719 మంది విద్యార్థులు అర్హత సాధించారు (95.86శాతం )మీ ఉజ్వల విద్యా భవిష్యత్తుకు నా శుభాకాంక్షలు' అని నారా లోకేశ్ ట్వీట్ చేశారు.

## కారు బోల్తా పడి ముగ్గురు యువకులు మృతి

గుంటూరు,మే20(సాక్ష్యం): కారు బోల్తా పడి ముగ్గురు యువకులు మృతి చెందారు. ఈ విషాద సంఘటన బాపట్ల జిల్లాలోని చీరాల మండలంలో చోటుచేసుకుంది. మంగళవారం చీరాల వాడరేవు సమీపంలో వేగంగా దూసుకొచ్చిన ఓ కారు అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో యువకులు ప్రాణాలు కోల్పోగా..మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. బాధిత యువకులు తెనాలి నుంచి వాడరేవు బీచ్‌కు కారులో వచ్చినట్లు– తెలుస్తోంది. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిని రోహిత్ నాయక్(19), అజయ్(18), కార్తీక్(24)లుగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారుజ.

# రైతులను ఆదుకునేందుకు అన్ని చర్యలు

**పెరిగిన పంటల దిగుడి...ధరలపై ప్రభావం**

**రేషన్ స్థానంలో నగదు బదిలీపై చర్చ**

**లిక్కర్ స్కామ్‌పై మాట్లాడకండి**

**కేబినేట్ భేటీలో సిఎం చంద్రబాబు సూచన**

అమరావతి,మే20(సాక్ష్యం): రైతుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్‌లో రైతాంగ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. రేషన్ స్థానంలో నగదు బదిలీపై చర్చ చేశారు. కేబినెట్ సమావేశంలో 45 నిమిషాలు వ్యవసాయరంగం, అన్నదాతల కష్టాలు, మార్కెటింగ్‌పై చర్చ జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని అధికారులు సీఎంకు వివరించారు. అంతర్జాతీయ పరిణామాలు, దేశవిదేశాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా వివిధ పంటల ధరలపై ప్రభావం పడినట్లు అధికారులు సీఎం చంద్రబాబుకు తెలిపారు. మిర్చి, పొగాకు, ఆక్వా, కోకో, చెరుకు, మామిడి వంటి పంట ఉత్పత్తుల ధరలు తగ్గడానికి గల కారణాలు వివరించారు. రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ– ఏర్పాటు– చేసింది. రైతులకు




గిట్టుబాటు ధర దక్కేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీ నిరంతర పర్యవేక్షించనుంది. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని సీఎం చెప్పారు. ప్రధానంగా జగన్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశంపై కేబినెట్‌లో ప్రస్తావనకు వచ్చింది. మద్యం కుంభకోణం దర్యాప్తులో ఎవరు మాట్లాడవద్దని.. అనవసరంగా మాట్లాడితే మరో రకంగా వెళ్తుందని మంత్రులకు సీఎం తెలిపారు. సిట్ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తోందని... వాళ్ళ పని వాళ్ళని చూసుకోని వ్వాలన్నారు. మద్యం కుంభకోణంపై మాట్లాడితే ఇంకో రకంగా ఉంటుందని... అందుకని దర్యాప్తు సంస్థలకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలని సూచించారు. మద్యం కుంభకోణంపై పత్రికల్లో వచ్చిన వార్తలు చూసి ఎవరు మాట్లాడవద్దని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, ప్రజలు మనోభావాలపై వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చిద్దామని సీఎం అన్నారు. పంటలకు ఈ సారి ధరలు తగ్గాయని.. మానిటర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైజాగ్ డిప్యూటీ–మేయర్ ఎన్నిక వాయిదా పడటంపై మంత్రి స్వామిని సీఎం ప్రశ్నించారు. అలా జరగకుండా చూడాలని సీఎం కోరారు. రేషన్ సరఫరాకు ఎండీయూ వాహనాలను కేబినెట్ రద్దు చేసింది. వీటిపై తీసుకున్న రుణాలను ప్రభుత్వం చెల్లించి వాహనాల యజమానులకు ఇచ్చేయాలని నిర్ణయించింది. బియ్యం ఇచ్చే రోజు మినహా మిగతా రోజుల్లో వాళ్ళే వాడుకుంటున్నారని... ఇకపై రేషన్ బియ్యం రేషన్ దుకాణాల్లోనే ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. వికలాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు ఇంటికి వెళ్ళి బియ్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ఈ వాహనాల ద్వారా బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని పలువురు మంత్రులు.. సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రేషన్ స్థానంలో నగదు ఇస్తే ఎలా ఉంటుందనే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది. పొగాకు రైతుల సమస్యపై బ్లాక్ బర్లీ పొగాకుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. ధరల నిర్ణయక కమిటీలో కొత్తగా మంత్రులు గొట్టిపాటి రవి, నిమ్మల రామానాయుడును సీఎం చేర్చారు. ప్రధానితో లోకేష్ భేటీ బాగా జరిగిందని ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శ్రీశైలంకు రద్దీ బాగా పెరిగిందని... ఆదాయంలో రెండవ స్థానంలో ఉందన్నారు. శ్రీశైలం ప్రాంతాన్ని బాగా అభివృద్ధి చేయాలని సీఎం తెలిపారు. అటవీ శాఖ అధికారులతో కూర్చొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. –టెంపుల్ టూరిజాన్ని కూడా డెవలప్ చేయాలని కేబినెట్ సమావేశంలో సీఎం వెల్లడించారు. రెవెన్యూ సమస్యలపై కూడా కేబినెట్‌లో ప్రస్తావించారు సీఎం. రెవెన్యూ సమస్యలు చాలా పరిష్కారం కావడం లేదన్నారు. ఎన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి అనేది మూడు నెలలకు ఒకసారి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. తల్లికి వందనం జూన్ నెలలో ఇవ్వాలని నిర్ణయించారు. స్కూల్ పున:ప్రారంభం అయ్యే రోజుకు ఇచ్చేయాలని స్పష్టం చేశారు. అలాగే గ్యాస్ సిలిండర్‌లకు సంబంధించి మంత్రులను సీఎం ఆసక్తిర ప్రశ్న వేశారు. గ్యాస్ సిలిండర్ ఫ్రీగా ఇస్తున్నాం కదా... వాళ్లింటికి వెళ్ళి మహిళను అడిగి కాఫీ పెట్టి ఇవ్వమని ఎంత మంది మంత్రులు అడిగారని సీఎం ప్రశ్నించగా... మంత్రులు ఎవరు వెళ్లలేదని చెప్పారు. దీంతో జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు తానే వెళ్తున్నానని... మంత్రులు కూడా తప్పనిసరిగా వెళ్లాలని ఆదేశించారు. ప్రతీ జిల్లాకు ఒక యూనివర్సిటీ ఉండాలని చెప్పారు. ఏలూరులో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ–, రాజమండ్రిలో తెలుగు యూనివర్సిటీ– ఏర్పాటు– చేయాలని చెప్పారు. అన్నదాత సుఖీభవను కేంద్ర ప్రభుత్వంతో కలిపి వేద్దామన్నారు. కేంద్రం ఎప్పుడు వేస్తే అప్పుడు వేయాలని ఆదేశించారు. ఆర్థిక శాఖ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగిన ఆదేశాలు ఇచ్చారు.

# తిరుమలలో డ్రోన్ టెక్నాలజీ వినియోగం

### 42 అతిథి గృహాల పేర్లు మార్పునకు నిర్ణయం
### తిరుమల కొండల్లో పచ్చదనం పెంచేందుకు చర్యలు
### టిటిడి బోర్డు సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

తిరుమల,మే20(సాక్ష్యం): తిరుమలలో యాంటీ డ్రోన్ టెక్నాలజీ వాడుకోవాలని నిర్ణయించారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతి వెంకటేశ్వరస్వామి ఆలయం, నారాయణవనం కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, కపిలతీర్థం కపిలేశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట ఆలయాల అభివృద్ధి కోసం సమగ్ర బృహత్ ప్రణాళిక తయారీకి ప్రతిపాదనలు స్వీకరించాలని నిర్ణయం తీసుకున్నారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశమైన ధర్మకర్తల మండలి పలు కీలక నిర్ణతీసుకుంది. సమావేశం అనంతరం ధర్మకర్త మండలి నిర్ణయాలను ఈవో శ్యామలరావు మీడియాకు వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు తిరుమల కొండల్లో ఉన్న పచ్చదనాన్ని అటవీశాఖ ద్వారా 68.14 శాతం నుంచి 80శాతానికి పెంచేందుకు నిర్ణయం తీసుకున్నట్టు– తెలిపారు. అటవీ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు తితిదే రూ.4 కోట్లు ఇచ్చేందుకు పాలకమండలి ఆమోదం తెలిపిందన్నారు. ఇకపోతే తితిదే ఉప ఆలయాల సమగ్ర అభివృద్ధికి కమిటీ– ఏర్పాటు చేయనున్నారు.

తిరుమలలో 42 వీఐపీ అతిథి గృహాలు ఆధ్యాత్మిక పేర్లు మార్చారు. రెండు అతిథిగృహాల పేర్లు మార్చలేదు.. వాటికి తితిదేనే పేర్లు మార్చనుంది. ఆకాశగంగ, పాపవినాశం, కాలికనడక మార్గాల్లో మెరుగౌన సౌకర్యాల కల్పనకు కమిటీకి అప్పగించారు. స్విమ్స్ ఆసుపత్రిలో 597 పోస్టుల భర్తీకి ఆమోదం ఇచ్చింది. ఒంటిమిట్ట ఆలయంలో నిత్య అన్నదానం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. తిరుమలలోని బిగ్ క్యాంటీ–న్లు, జనతా క్యాంటీ–న్ల లైసెన్స్ ఫీజు నిర్ణయానికి ఆమోదం. భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పేరొందిన సంస్థలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. తితిదేలో పనిచేస్తున్న అన్యమతస్తులను బదిలీ చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, స్వచ్ఛంద పదవీ



విరమణకు చర్యలు తీసుకునేందుకు ఆమోదం ఇచ్చింది. తుళ్లూరు మండలం అనంతవరంలోని తితిదే ఆలయం అభివృద్ధికి రూ.10 కోట్లు– కేటాయించేందుకు ఆమోదం ఇచ్చింది. శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన డీడీ నెక్స్ట్ లెవెల్ చిత్ర బృందంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.

## పనిచేసిన వారికే పార్టీలో పదవులు

### పైరవీ చేసి తెచ్చుకుంటే పక్కన పెడతాం
### మినీ మహానాడులో భూమా అఖిలప్రియ వార్నింగ్

నంద్యాల,మే20(సాక్ష్యం): మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సంచలన వ్యాఖ్యలు చేశారు.. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.. మాకు తెలియకుండా ఎవరైనా పదవులు తెచ్చుకుంటే వారిని నియోజకవర్గంలో కూడా అడుగుపెట్టనివ్వం అంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.. పదవులు ఇవ్వాలను కుంటే మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికి మాత్రమే ఇవ్వండి అని సూచించారు.. లేకపోతే అసలు పని చేయని వాళ్లకి పదవులు ఇస్తే అది కరెక్ట్ కాదు అని హితవుచెప్పారు.. ఈ విషయం పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లనున్నట్టు వెల్లడించారు.. పార్టీ కోసం, భూమా కుటుంబం కోసం పనిచేసిన వారికి తప్పకుండా పదవులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.. అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలోనే కాదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా విపక్షాలతో పాటు–.. కొందరు సొంత పార్టీ నేతలను కూడా టార్గెట్ చేస్తూ భూమా అఖిల ప్రియ పలు సందర్భాల్లో సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే.. అయితే, ఇప్పుడు మినీ మహానాడు వేదికగానే.. అది కూడా పార్టీ నేతలపై భూమా అఖిలప్రియ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆళ్లగడ్డ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిపోయింది.. మరోవైపు, మన దేశ సైనికులకు సంఘీభావంగా ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నేతృత్వంలో తిరంగా ర్యాలీ నిర్వహించిన విషయం విదితమే.. ఈ సందర్భంగా పాకిస్తాన్ యుద్ధంలో అమరవీరుడైన తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు అఖిల ప్రియ నివాళులు అర్పించారు. చాలా రోజుల తర్వాత జాతీయ జెండాను పట్టు–కున్నానని ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్యే అఖిల ప్రియ తన ఐదు నెలల జీతాన్ని ఆర్మీకి విరాళంగా ప్రకటించిన విషయం విదితమే.. ఇక, టీ–డీపీ మినీ మహానాడులో ఎమ్మెల్యే అఖిల ప్రియ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వర్కులను చేసుకొని 60 శాతం, 40 శాతం కమిషన్లు తీసుకుందామంటూ వైసీపీ నాయకులు రాయబారం పంపారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఈరోజు గెలిచామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో లాగా కాకుండా.. ప్రతి ఒక్క కార్యకర్తకు, ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తాం అని హామీ ఇచ్చారు. ఈ గెలుపు తనది కాదని, ప్రజల గెలుపు అని ఎమ్మెల్యే అఖిల ప్రియ చెప్పుకొచ్చిన విషయం విదితమే..

# విద్యాసంస్కరణలపై దేశ వ్యాప్తంగా చర్చ

### టాప్ ర్యాంకర్లే మా అంబాసిడర్లు
### టెన్త్ విద్యార్థులతో లోకేశ్ భేటీ

అమరావతి,మే20(సాక్ష్యం): ఏపీలో విద్యాసంస్కరణలపై దేశ వ్యాప్తంగా




చర్చ జరుగుతోందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈనాటి షైనింగ్ స్టార్లే ఏపీ విద్యా వ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్లని కొనియాడారు. ప్రైవేటు– స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని వెల్లడించారు. వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ స్కూళ్ల ఉత్తమ విద్యార్థులతో యాడ్స్ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. కష్టపడి పనిచేయడంలో చంద్రబాబుని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. షైనింగ్ స్టార్స్ పేరుతో ఉత్తమ విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ కోసం పట్టు–దలతో ముందుకు సాగుతామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తల్లిదండ్రులు తలెత్తుకొని తిరిగేలా చేశారని సంతోషం వ్యక్తం చేశారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్య సాధన కోసం కసి, పట్టు–దలతో ముందుకు సాగాలని సూచించారు. అనేక సవాళ్లు ఉన్నప్పటికీ విద్యాశాఖలో సంస్కరణలు చేపడుతున్నట్టు– మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించినందుకు ఆ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీలోని విద్యాసంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందన్నారు. ఈనాటి షైనింగ్ స్టార్లే ఏపీ విద్యావ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారతారని అన్నారు. ఈ క్రమంలోనే ప్రైవేటు–స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని మంత్రి లోకేష్ అన్నారు. వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ స్కూళ్ల ఉత్తమ విద్యార్థులతో యాడ్స్ చేయిస్తామని తెలిపారు. కష్టపడి పనిచేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబుగారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. విద్యాశాఖపై మంత్రి నారా లోకేష్ తీసుకుంటు–న్న ప్రత్యేక శ్రద్ధను తల్లిదండ్రులు అభినందిస్తున్నారు. ప్రైవేట్ స్కూల్స్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తున్నారంటే అది లోకేష్ కృషి అని ప్రశంసిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తమ పాఠశాల సమస్యలను విద్యార్థులు మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా ప్రతి సమస్యను పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అంతేకాకుండా, అక్కడికక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించారు. .

## ఎట్టకేలకు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నిక

### జనసేనకి చెందిన గోవింద్‌రెడ్డి ఏకగ్రీవం

విశాఖపట్టణం,మే20(సాక్ష్యం): ఉత్కంఠ రేపుతూ వచ్చిన గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నిక ఎట్టకేలకు ముగింది.. విశాఖ డిప్యూటీ మేయర్‌గా జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ గోవింద్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. అలకవీడి కౌన్సిల్ సమావేశానికి టీడీపీ సభ్యులు 59 మంది హాజరయ్యారు.. సోమవారం కోరం లేక విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడిన విషయం విదితమే.. సోమవారం జరగాల్సిన ఈ ఎన్నిక కోరం లేకపోవడంతో ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీవీఎంసీ డిప్యూటీ– మేయర్ ఎన్నికకు మొత్తం 56 మంది కార్పొరేటర్లు కావాల్సి ఉండగా.. నిన్ని జరిగిన ప్రత్యేక సమావేశానికి 54 మంది కార్పొరేటర్లు మాత్రమే హాజరయ్యారు. దీంతో డిప్యూటీ– మేయర్ ఎన్నికమంగళవారానికి వాయిదా పడింది.. అయితే, కోరం లేక ఎన్నిక నిలిచిపోవడంపై టీడీపీ, జనసేన హైకమాండ్ సీరియస్ అయ్యింది.. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రంగంలోకి దిగారు.. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సహా పలువురు నేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు.. అసంతృప్త కార్పొరేటర్లను బుజ్జగించి దారిలోకి తీసుకొచ్చారు ఎమ్మెల్యేలు.. దీంతో, ఇవాళ 59 మంది కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశానికి హాజరుకావడం.. కోరం ఉండడంతో.. డిప్యూటీ– మేయర్ ఎన్నికను పూర్తి చేశారు.. గత జీవీఎంసీ ఎన్నికల్లో మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను అప్పట్లో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది... అయితే జీవీఎంసీ మేయర్ హరి కుమారిపై కూటమిలోని పార్టీలకు చెందిన కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి.. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు.. మేయర్‌గా టీడీపీ నేత ప్రమాణస్వీకారం చేశారు.. అలాగే డిప్యూటీ–మేయర్‌పై సైతం అవిశ్వాస తీర్మానం పెట్టారు.. కూటమిలో పదవుల పంపకాల్లో భాగంగా.. డిప్యూటీ– మేయర్ పదవి జనసేన పార్టీకి కేటాయించాలని నిర్ణయించినా.. కొందరు ఆ నిర్ణయాన్ని వ్యతిరేకండంతో కాస్త ఆలస్యం అయ్యింది..



# నరేంద్ర మోడీ స్టేడియంలో ఫైనల్

## ఐపీఎల్ 2025 ఫైనల్ వేదిక ఖరారు

ఐపీఎల్ 2025 లీగ్ స్టేజ్ దాదాపు ముగియవచ్చింది. మూడు జట్లు ప్లే ఆఫ్స్ చేరగా, మరో స్థానం కోసం ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్పోటీ పడుతున్నాయి. ఈ సమయంలో ఐపీఎల్ ఫైనల్ కు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌కు వేదికగా మారింది. జూన్ 3న జరగనున్న ఐపీఎల్ 2025 ఫైనల్ మ్యాచ్‌ను అహ్మదాబాద్ మోదీ మోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు. బీసీసీఐ మంగళవారం సుదీర్ఘంగా సమావేశం అయిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. చండీగఢ్ ముల్లాన్‌పూర్ స్టేడియంలో ఈ ఐపీఎల్ మొదటి క్వాలిఫైయర్ మ్యాచ్, ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతాయి. ఐపీఎల్ 2025 మొదటి క్వాలిఫైయర్ మ్యాచ్ మే 29న జరగనుంది. అయితే బెంగళూరులో భారీ వర్షాల కారణంగా వేదికను మార్చారు. మే 29న క్వాలిఫయర్ 1, మే 30న ఎలిమినేటర్ మ్యాచ్‌లకు ముల్లాన్‌పూర్ స్టేడియం వేదికగా మారింది. జూన్ 1న క్వాలిఫయర్ 2, జూన్ 3న జరగనున్న ఫైనల్ మ్యాచ్‌లకు అహ్మదాబాద్ లోని మోదీ స్టేడియం వేదికగా మారింది.. ఇటీవల ఐపీఎల్ తిరిగి ప్రారంభించిన తర్వాత మొత్తం 17 మ్యాచ్‌లు జరుగుతాయి. వర్షం కారణంగా మే 23న సన్‌రైజర్స్, ఆర్సీబీల మధ్య బెంగళూరులో జరగాల్సిన మ్యాచ్‌ను లక్నోకు మార్చారు. మే 27న ఆర్సీబీ, లక్నో సూపర్ జెయింట్లు జట్లు లక్నో వేదికగా తలపడనున్నాయి. దాంతో %యా=ఎ% మ్యాచ్‌ను లక్నో వేదికకు తరలించారు. మే 8వ తేదీన భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతల కారణంగా ధర్మశాలలో మధ్యలోనే నిలిపివేసిన మ్యాచ్‌ను మే 24న నిర్వహించనున్నారు. జైపూర్ వేదికగా పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయని బీసీసీఐ ఇటీవల ప్రకటించింది. దేశంలో వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున, మ్యాచ్ నిర్వహణకు అనుకూల వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ఐపీఎల్ వేదికలను ఎంపిక చేస్తోంది. అందువల్ల ఫైనల్ మ్యాచ్ నిర్వహణకు అహ్మదాబాద్ లోని మోదీ స్టేడియాన్ని వేదికగా ఎంపిక చేసినట్లు సమాచారం. దక్షిణాదిన హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలలో ఐపీఎల్ ఫైనల్ నిర్వహించే అవకాశం లేదు. నైరుతి రుతుపవనాలు ఒకట్రెండు రోజుల్లో కేరళను తాకనున్నాయి. అనంతరం నాలుగైదు రోజులలో ఆంధ్రప్రదేశ్‌ను తాకనున్నాయి. ఆపై తెలంగాణలో సైతం రుతుపవనాలు వ్యాపించనున్నాయి.




# లక్నోను ఎలిమినేట్ చేసిన సన్ రైజర్స్

సన్ రైజర్స్ హైదరాబాద్.. లక్నో సూపర్ జెయింట్స్ కొంపముంచింది. తప్పక గెలవాల్సిన మ్యాచ్ లో బరిలోకి దిగిన లక్నోను అదును చూసి దెబ్బ కొటింది. లక్నోలోని ఏకనా స్టేడియంలో సోమవారం జరిగిన మ్యాచ్ లో అన్ని రంగాల్లో రాణించిన ఆరెంజ్ ఆర్మీ.. 6 వికెట్లతో గెలుపొందింది. దీంతో లక్నో ప్లే ఆఫ్ రేసు నుంచి ఎలిమినేట్ అయింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 205 పరుగులు చేసింది. ఓపెనర్ మిషెల్ మార్ష్ స్టన్నింగ్ ఫిఫ్టీ (39 బంతుల్లో 65, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో ఇషాన్ మలింగాకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ లో సన్ రైజర్స్ 18.2 ఓవర్లలో 4 వికెట్లకు 206 పరుగులు చేసి విజయం సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ విధ్వంసకర ఫిఫ్టీ (20 బంతుల్లో 59, 4 ఫోర్లు, 6 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో దిగ్వేశ్ రాఠీకి రెండు వికెట్లు దక్కాయి. ఈ మ్యాచ్ లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ కు ఓపెనర్లు మార్ష్, ఐడెన్ మార్క్రమ్ (38 బంతుల్లో 61, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) దూకుడుగా ఆడారు. ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగడంతో పవర్ ప్లేలోనే 69 పరుగులు సాధించారు. ముఖ్యంగా ఓపెనర్లు ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. 115 రన్స్ తర్వాత మార్ష్ ఔటైనా, మార్క్రమ్ మాత్రం దూకుడు కొనసాగించాడు. అంతకుముందు 28 బంతుల్లోనే మార్ష్ ఫిఫ్టీ సాధించాడు. ఇక వన్ డౌన్ లో వచ్చిన రిషభ్ పంత్ (7) షరామామూలుగానే మరోసారి విఫలమయ్యాడు. ఆ తర్వాత నికోలస్ పూరన్ (26 బంతుల్లో 45, 6 ఫోర్లు, 1 సిక్సర్) జోరు చూపించి, వేగంగా ఆడాడు. ఆ తర్వాత మిడిలార్డర్ విఫలం కావడంతో లక్నో అనుకున్నదానికంటే తక్కువ స్కోరుకే పరిమితమైంది. కరోనా కారణంగా ఈ మ్యాచ్ కు దూరమైన విధ్వంసక ఓపెనర్ ట్రావిస్ హెడ్ స్థానంలో అథర్వ తైడే (13) అంతగా ఆకట్టుకోలేదు. అయితే మరో ఓపెనర్ అభిషేక్ శర్మ ఫ్యాబ్యులస్ ఫిఫ్టీతో జోరు కొనసాగించాడు. అతనికి ఇషాన్ కిషన్ (35) చక్కని సహకారం అందించాడు. వీరిద్దరూ రెండో వికెట్ కు 82 పరుగులను కేవలం 35 బంతుల్లోనే సాధించారు. ఈక్రమంలో కేవలం 18 బంతుల్లోనే అభిషేక్ శర్మ ఫిఫ్టీ సాధించాడు. ఆ తర్వాత తను వెనుదిరిగినప్పటికీ, హెన్రిచ్ క్లాసెన్ (28 బంతుల్లో 47, 4 ఫోర్లు, 1 సిక్సర్), కమిందు మెండిస్ (32 రిటైర్డ్ ఔట్) , కిషన్ సమష్టిగా ఆడి జట్టుకు విజయాన్ని ఖాయం చేశారు. తాజా ఫలితంలో లక్నో ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది. దీంతో చెన్నై, రాజస్థాన్, సన్ రైజర్స్, కేకేఆర్ తర్వాత ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించిన ఐదో జట్టుగా లక్నో నిలిచింది. ఇప్పటికే పంజాబ్, ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్స్ కు చేరుకోగా, మిగతా ఒక బెర్త్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ పోటీపడనున్నాయి.

### ఆందోళనలో ఆర్‌సీబీ ఫ్యాన్స్!

ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) ప్లే ఆఫ్స్ చేరింది. 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు, ఒక మ్యాచ్ రద్దవ్వడంతో 17 పాయింట్స్‌తో టేబుల్‌లో రెండో స్థానంలో కొనసాగుతోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే తదుపరి మ్యాచ్‌ల్లో విజయం సాధిస్తే.. పాయింట్స్ టేబుల్‌లో టాప్-2లో నిలవనుంది. అయితే ఆదివారం(మే18) గుజరాత్ టైటాన్స్ చేతిలో ఢిల్లీ క్యాపిటల్స్ ఓడిపోవడంతో ఆర్‌సీబీ ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు అయ్యింది. ఇప్పుడు ఈ మే18 ఆ జట్టు అభిమానులను కలవరపెడుతుంది. గతేడాది కూడా ఆర్‌సీబీ మే18నే చెన్నై సూపర్ కింగ్స్‌పై విజయం సాధించి ప్లే ఆఫ్స్ చేరింది. కోహ్లీ జెర్సీ నెంబర్ అయిన 18న ఆర్‌సీబీ క్వాలిఫై అయ్యిందని, టైటిల్ పక్కా అని ఫ్యాన్స్ కామెంట్ చేశారు. కానీ ఆ సీజన్‌లో ఆర్‌సీబీ ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ సారి కూడా అలానే అవుతుందా? అని ఫ్యాన్స్ ఆందోళనపడుతున్నారు. ప్లే ఆఫ్స్ చేరిన సంతోషం కంటే.. గతేడాది ఫలితం రిపీట్ అవుతుందా? అనే భయం వెంటాడుతోందని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.ఆర్‌సీబీ తమ తదుపరి రెండు మ్యాచ్‌ల్లో గెలవకపోతే.. ఎలిమినేటర్ మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. ఐపీఎల్ ప్లే ఆఫ్స్ రూల్ ప్రకారం టాప్-2లో నిలిచిన జట్లు క్వాలిఫయర్-1 ఆడుతాయి. మూడు, నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్ ఆడుతాయి. ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టు.. క్వాలిఫయర్-1లో ఓడిన జట్టుతో క్వాలిఫయర్-2 ఆడుతోంది. క్వాలిఫయర్-1లో గెలిచిన జట్టు.. క్వాలిఫయర్-2లో గెలిచిన జట్టు మధ్య ఫైనల్ జరుగుతుంది. ఈ క్రమంలోనే టాప్-2లో నిలిచేందుకు జట్లు ప్రాధాన్యత ఇస్తాయి. క్వాలిఫయర్-1లో ఓడినా.. క్వాలిఫయర్-2 రూపంలో మరో అవకాశం ఉంటుంది.ఆర్‌సీబీ ప్రధాన బౌలర్లు అయిన జోష్ హాజెల్ వుడ్, లుంగి ఎంగిడి అందుబాటులో లేకపోవడం ఆ జట్టుకు నష్టం చేయనుంది. లుంగి ఎంగిడి స్థానాన్ని జింబాబ్వే ఫాస్ట్ బౌలర్ బ్లెస్సింగ్ ముజర్బానీతో ఆర్‌సీబీ భర్తీ చేసింది. బ్లెస్సింగ్ ముజర్బానీ ఇప్పటివరకు మొత్తం 70 టీ20 మ్యాచ్‌లు ఆడి 7.02 ఎకానమీతో 78 వికెట్లు పడగొట్టాడు.



# దిగ్వేష్ రాఠీకి జరిమానా.. నిషేధం!




ఇకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన %ఖూా% 2025 61వ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ, దిగ్వేశ్ సింగ్ రాఠీ మధ్య వివాదం నెలకొంది. ఇద్దరు ఆటగాళ్లు నోటికి పని చెప్పారు. అంపైర్లు, జట్ల తోటి ఆటగాళ్ళు వారిని ఆపకపోతే పరిస్థితి ఇంకా దిగజారేది. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ సింగ్ 8వ ఓవర్ మూడవ బంతికి సన్‌రైజర్స్ ఓపెనర్ అభిషేక్ శర్మను ఔట్ చేశాడు. తర్వాత తన నోట్‌బుక్ సెలబ్రేషన్ చేయడంతో గొడవ మొదలైంది. పేపర్లో రాసిపెట్టాను, ఇక నువ్వు వెళ్లిపో అన్నట్లు బౌలర్ దిగ్వేష్ చేసిన చర్యతో అభిషేక్ శర్మకు కోపం వచ్చింది. దాంతో ఇరువురి మధ్య హీటింగ్ వాగ్వాదం జరిగింది. అయితే ఇద్దరు ఆటగాళ్లు ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించడంతో బీసీసీఐ చర్యలు చేపట్టింది. దిగ్వేశ్‌కు ఇంతకు ముందు ఎవరికీ ఇవ్వని విధంగా శిక్ష విధించి షాకిచ్చింది. లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఇకానా క్రికెట్ స్టేడియంలో సోమవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ సింగ్ నియమావళిని ఉల్లంఘించాడు. అందుకుగానూ అతడి మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధించాం" అని తెలిపింది. ఓ మ్యాచ్ సైతం నిషేధం విధించింది. 2025లో 2.5వ చాప్టర్ కింద బౌలర్ దిగ్వేశ్ రాఠీ చేసిన మూడవ లెవెల్ 1 నేరం. అతను 2 డెమెరిట్ పాయింట్లు కోల్పోయాడు. ఇంతకు ముందు 3 డెమెరిట్ పాయింట్లు కోల్పోయాడు. 01 ఏప్రిల్, 2025న పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఒక డిమెరిట్ పాయింట్, 04 ఏప్రిల్, 2025న ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 2 డిమెరిట్ పాయింట్లు అతడి ఖాతాలో ఉన్నాయి. ఒకే సీజన్‌లో స్పిన్నర్ దిగ్వేశ్ రాఠీ ఖాతాలో 5 డిమెరిట్ పాయింట్లు ఉన్నాయి. దాంతో లక్నో స్పిన్నర్ దిగ్వేశ్‌పై ఒక మ్యాచ్ నిషేధం విధించారు. దిగ్వేశ్ రాఠీ లక్నో సూపర్ జెయింట్స్ ఆడనున్న నెక్ట్స్ మ్యాచ్‌లో అందుబాటులో ఉండడు. %యా+% తరువాతి మ్యాచ్ మే 22, 2025న అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌తో ఆడనుంది. ఓ మ్యాచ్ నిషేధం కారణంగా దిగ్వేశ్ ఆ మ్యాచ్ ఆడటం కుదరదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మపై కూడా చర్యలు తీసుకున్నారు. %ఖూా% నియమావళిని ఉల్లంఘించినందుకు అభిషేక్‌కు మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించారు. ఈ సీజన్‌లో 2.6వ చాప్టర్ కింద ఇది అభిషేక్ శర్మకు మొదటి లెవెల్ 1 తప్పిదం. దాంతో అతడి ఖాతాలో ఒక డిమెరిట్ పాయింట్ పడింది. లక్నోతో జరిగిన మ్యాచులో సన్‌రైజర్స్ ఘన విజయం సాధించింది. మరోవైపు %యా=ఎ% విజయంతో లక్నో ప్లే ఆఫ్ అవకాశాలకు గండి కొట్టింది. దాంతో తాను ఇంటిదారి పడుతూ, అటు పంత్ సారథ్యంలోని లక్నోను సైతం లీగ్ స్టేజీకే పరిమితం చేసింది.

### వేలంలో కొనుగోలు చేయాల్సిన ఆటగాళ్లపై ఫోకస్ పెట్టాం

**తాము బ్యాటింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేయాలనుకుంటున్నాం చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ**

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో ఢిల్లీ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లోరాజస్థాన్ రాయల్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఇక్కడే జరిగిన ఢిల్లీ, గుజరాత్ మ్యాచ్‌లో ఛేజింగ్ టీమ్‌కు కలిసొచ్చిందని, దాంతోనే తాను బౌలింగ్ ఎంచుకున్నానని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ అన్నాడు.'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఢిల్లీతో ఇక్కడ జరిగిన గత మ్యాచ్‌లో ఛేజింగ్ టీమ్‌కు కలిసొచ్చింది. ఈ గేమ్‌లో దాచేది ఏం లేదు. మేం కూడా ఈ రోజు గుజరాత్‌లానే విజయం సాధించాలనుకుంటున్నాం.ప్రతీ ఒక్కరు మ్యాచ్ విన్నరే. వారు అలానే ఆలోచిస్తున్నారు. అయితే మేం పరిస్థితులకు తగ్గట్లు కాస్త తెలివిగా బ్యాటింగ్ చేయాలి. తుది జట్టులో కొన్ని మార్పులు చేశాం. యుధ్‌వీర్ తుది జట్టులోకి వచ్చాడు.'అని సంజూ శాంసన్ తెలిపాడు. తాము బ్యాటింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేయాలనుకుంటున్నామని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తెలిపాడు. 'మేం స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయాలనుకుంటున్నాం. ముఖ్యంగా వచ్చే సీజన్ కోసం ఏ స్లాట్‌లో ఏ ఆటగాడు రాణిస్తున్నాడో తెలుసుకోవాలి. మా బౌలింగ్‌పై కూడా ఫోకస్ పెట్టాలి. ఈ టోర్నీ ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకోగానే వచ్చే సీజన్‌పై ఫోకస్ పెట్టాం. సరైన కాంబినేషన్‌తో వేలంలో కొనుగోలు చేయాల్సిన ఆటగాళ్లపై ఫోకస్ పెట్టాం.మా బ్యాటింగ్ విభాగం దూకుడుగా ఆడుతుంది. అదే జోరును కొనసాగించాలనుకుంటున్నాం. సీజన్ ఆరంభంలో మేం తడబడ్డాం. ఒత్తిడిలో ఉన్నప్పుడు ఏం చేసినా ఫలితం దక్కదు. అన్ని రకాల షాట్లు ఆడాల్సిన అవసరం లేదు. తెలివిగా షాట్లను ఎంచుకోవాలి.'అని ధోనీ చెప్పుకొచ్చాడు.






### ముంబయి ఇండియన్స్ జట్టులో మూడు కీలక మార్పులు

2025 ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్‌కు చేరడమే లక్ష్యంగా ముంబయి ఇండియన్స్ జట్టులో మూడు కీలక మార్పులు చేసింది. టోర్నీ పునః ప్రారంభంలో పలు కారణాల వల్ల భారత్‌కు తిరిగి రాని ముగ్గురు ఫారిన్ ప్లేయర్లకు రిప్లేస్‌మెంట్ అనౌన్స్ చేసింది. ముంబయి ప్లేయర్లు విల్ జాక్స్, ర్యాన్ రికెల్టన్, కార్బిన్ బాష్, విల్ జాక్స్ ఇటీవల టోర్నీకి బ్రేక్ పడడం వల్ల తమ దేశాలకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో వీరి స్థానాల్లో కొత్త వారిని జట్టులోకి తీసుకుంటున్నట్లు ముంబయి మంగళవారం సోషల్ మీడియాలో ప్రకటించింది.ఇంగ్లాండ్ ప్లేయర్లు జానీ బెయిర్ స్టో, రిచర్డ్ గ్లీసన్, శ్రీలంక ఆటగాడు చరిత్ అసలంకను ఫారిన్ ఆటగాళ్లను రిప్లేస్‌మెంట్‌గా అనౌన్స్ చేసింది. విల్ జాక్స్ స్థానంలో బెయిర్ స్టో, రికెల్టన్‌కు రిప్లేస్ మెంట్‌గా రిచర్డ్ గ్లీసన్, కార్బిన్ బాష్‌కు బదులు అసలంకను తీసుకున్నట్లు ముంబయి పేర్కొంది. అయితే ముంబయి ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తేనే ఈ ప్లేయర్లు ముంబయి జట్టుతో చేరతారు.కాగా, గతేడాది జరిగిన మెగా వేలంలో బెయిర్ స్టో అన్ సోల్డ్‌గా మిగిలి పోయాడు. వేలంలో అతడిని ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. తాజాగా ఈ టోర్నీలో ఆడే ఛాన్స్ దక్కింది. బెయిర్ స్టోను ముంబయి రూ. 5.25 కోట్లకు తీసుకుంది. అలాగే గ్లీసన్ రూ.1 కోటి, అసలంక రూ.75 లక్షలకు ముంబయి జట్టులో చేరారు. అయితే ఇటీవల విల్ జాక్స్ భారత్‌కు తిరిగి వస్తున్నానంటూ సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశాడు. కానీ, తాజా రిప్లేస్ మెంట్‌తో అతడు కూడా రావడం లేదని అర్థం అవుతోంది.ప్లేఆఫ్స్‌లో ఇప్పటికే మూడు బెర్తులు కన్ఫార్మ్ అయ్యాయి. ఆర్సీబీ, గుజరాత్, పంజాబ్ క్వాలిఫైయర్స్‌లో అడుగు పెట్టాయి. ఇంకో ఒక్క ప్లేస్ కోసం ముంబయి, దిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్యలో తీవ్ర పోటీ నెలకొంది. ముంబయి లీగ్ స్టేజ్‌లో ఇంకో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. మే 21న దిల్లీ క్యాపిటల్స్, మే 26న పంజాబ్‌తో ఆడాల్సి ఉంది. ఇందులో దిల్లీపై విజయం సాధిస్తే ముంబయి ఈజీగా ప్లేఆఫ్స్‌కు వెళ్లిపోవచ్చు.

### చరిత్ర సృష్టించిన యూఏఈ

**తొలి టీ20లో బంగ్లాదేశ్ పై విజయం**

మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం బంగ్లాదేశ్ యూఏఈలో పర్యటిస్తోంది. తొలి టీ20లో బంగ్లాదేశ్ 27 పరుగుల తేడాతో గెలిచింది. కానీ రెండో టీ20లో ఆతిథ్య జట్టు యూఏఈ అద్భుతంగా పునరాగమనం చేసి చరిత్ర సృష్టించింది. వారు బంగ్లాదేశ్‌ను 2 వికెట్ల తేడాతో ఓడించి అత్యధిక స్కోరు సాధించారు. బంగ్లాదేశ్‌పై టీ20లో యూఏఈకి ఇది తొలి విజయం అని తెలిసిందే. ఇది మాత్రమే కాకుండా యూఏఈ 206 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించింది. టీ20ల్లో యూఏఈకి ఇదే అతిపెద్ద పరుగుల వేట. యూఏఈ ఇంతకు ముందు ఎప్పుడూ ఇలా చేయలేదు.బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూఏఈ కెప్టెన్ మహ్మద్ వసీం ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. అటువంటి పరిస్థితిలో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 205 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ తరఫున తంజిద్ హసన్ అత్యధికంగా 59 పరుగులు చేశాడు.




యూఏఈ తరఫున మహ్మద్ జవాదుల్లా అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టాడు. 206 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే ఈ మ్యాచ్‌లో యూఏఈ ఓపెనర్ మహ్మద్ వసీం తన జట్టు తరఫున కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడాడు. మహ్మద్ వసీం 42 బంతులు ఎదుర్కొని 82 పరుగులు చేశాడు. 195.24 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. వసీం తన ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 5 సిక్సర్లు కొట్టాడు. జోహెబ్ ఖాన్ కూడా 38 పరుగులు చేసి తన కెప్టెన్‌కు మద్దతు ఇచ్చాడు. చివరి ఓవర్లో యూఏఈ విజయానికి 12 పరుగులు అవసరం కాగా.. ఈ లక్ష్యాన్ని యూఏఈ కేవలం 19.5 ఓవర్లలోనే చేరుకుంది. యూఏఈ ఒక బంతి మిగిలి ఉండగానే మ్యాచ్ గెలిచింది. మ్యాచ్ గెలిచిన తర్వాత యూఏఈ ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటున్నారు. బంగ్లాదేశ్ తరఫున షోరిఫుల్ ఇస్లాం, నహిద్ రాణా, రిషాద్ హుస్సేన్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో చివరి,నిర్ణయాత్మక మ్యాచ్ మే 21న షార్జాలో జరగనుంది.

# మళ్ళీ తెరమీద "మాయాబజార్ "

## తెలుగు సినిమా రంగంలో నాటికీ నేటికీ ఏనాటికి ఓ క్లాసిక్.

ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వర రావు, ఎస్.వి.రంగారావు, సావిత్రి, రేలంగి, గుమ్మడి, ముక్కామల, మిక్కిలినేని, అల్లు రామలింగయ్య, ఆర్. నాగేశ్వర రావు, సూర్యకాంతం, రమణా రెడ్డి ప్రధాన పాత్రల్లో నటించిన గొప్ప పౌరాణిక చిత్రం.

విజయా ప్రొడక్షన్స్ పతాకంపై నాగిరెడ్డి, చక్రపాణి 'మాయాబజార్' చిత్రాన్ని చిరస్మరణీయంగా రూపొందించారు. దర్శకుడు కె.వి.రెడ్డి "మాయాబజార్" చిత్రాన్ని అపూర్వంగా, అనూహ్యంగా, అనితర సాధ్యంగా తెలుగు తెరపై ఓ సెల్యులాయిడ్ కావ్యంగా మలిచారు . "మాయాబజార్" చిత్రాన్ని ఈనెల 28న మహానటుడు ఎన్. టి. రామారావు 102వ జయంతి సందర్భంగా బలుసు రామారావు విడుదల చేస్తున్నారు .



"మాయాబజార్" సినిమాకు పింగళి నాగేంద్ర రావు అద్భుతమైన మాటలను అందించారు. ఛాయాగ్రాహకుడు మార్కస్ బార్ట్ లే ఈ సినిమాను నవరస భరితంగా తెరమీద చూపించారు. ఘంటసాల సంగీత దర్శకత్వంలో ఈ చిత్రాల్లోని పాట్లను ఈ తరం ప్రేక్షకులను కూడా ఆకట్టుకుంటు న్నాయి.

శ్రీకృష్ణుడు గా ఎన్. టి. రామారావు, ఘటోత్కచుడు గా ఎస్. వి. రంగారావు, శశి రేఖగా సావిత్రి, అభిమన్యుడిగా అక్కినేని నాగేశ్వర రావు ఆయా పాత్రలను సజీవంగా మన ముందు నిలబెట్టారు .

27 మార్చి 1957లో ఆంధ్ర దేశంలో విడుదలై సంచలన విజయం సాధించింది. ఈ సినిమాను కలర్ లో మళ్ళీ తెలుగు ప్రేక్షకుల కోసం రామారావు బలుసు ఈనెల 28న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా మాయాబజార్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా TD జనార్ధన్, రమేష్ ప్రసాద్, S.V కృష్ణారెడ్డి అచ్చి రెడ్డి, దర్శకుడు వీర శంకర్, భగీరథ, YJ రాంబాబు, త్రిపురనేని చిట్టి తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ శ్రీ టి.డి.జనార్ధన్ మాట్లాడుతూ.. మాయాబజార్ సినిమా అప్పటి ఇప్పటి తరానికి ఒక మైలు రాయి లాంటిది.

ఇప్పటితరంలో ఎన్నో గ్రాఫిక్స్ వచ్చినా ఆనాడే గ్రాఫిక్స్ లేని సమయంలో ఎంతో అద్భుతంగా మాయాబజార్ ను మలిచి తిరుగులేని విజయాన్ని అందుకున్నారు. మళ్లీ ఇప్పుడు మాయాబజార్ ని బలుసు రామారావు విడుదల చెయ్యడం అభినందించదగ్గ విషయం. సినీరంగంలో రారాజుగా నిలిచిన ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఓ ధృవతారగా అభివర్ణించారు. ఎన్టీఆర్ ముందు, తర్వాతగా తెలుగునాట రాజకీయాల్ని చెప్పుకోవాలని, రాజకీయాల్లో నైతిక విలువల్ని, ప్రజాస్వామ్య విధానాల్ని, సంక్షేమ శకాన్ని ప్రారంభించిన మహాపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. 2023లో ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీని ఏర్పాటు చేశాము, ఎన్టీఆర్ నమ్మి ఆచరించిన మహోన్నత ఆశయాలు, సిద్ధాంతాలు, విధానాల్ని భావితరాలకు అందించాలనే లక్ష్యంతో తాము ఎన్టీఆర్‌కు సంబంధించిన అపురూప గ్రంధాలను వెలువరిచాము.

మాయాబజార్ విడుదలై గొప్ప విజయం సాధిస్తుంది అని నమ్మకం నాకుంది. మే 28 న మహానాడులో పాల్గొంటున్న కారణంగా ఆ రోజు నేను మాయాబజార్ ను వీక్షించలేకపోయినా, కుటుంబ సమేతంగా మర్నాడు చూస్తాను.

అందరూ దీనిని ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

రమేష్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ కుటుంబానికి మా కుటుంబానికి చాలా దగ్గర సంబంధం ఉంది. మా ఫాదర్, రామారావు గారు కలిసి తెలుగు సినీ పరిశ్రమకు ఎన్నో సేవలు అందించారు. వాళ్ళ సేవలు చిరస్మరణీయం. మాయాబజార్ చిత్రాన్ని ఐమ్యాక్స్ థియేటర్ లో పెద్ద స్క్రీన్ లో విడుదల చెయ్యడానికి బలుసు రామారావు అనుమతి కోరారు. వెంటనే ఆమోదించాము.

SV కృష్ణారెడ్డి మట్లాడుతూ.. NT రామారావు గారు ఒక చరిత్ర, ఒక అధ్యాయం, ఆయననుంచి మనం నేర్చుకోవాల్సింది చాలా ఉంది. మాయాబజార్ చిత్రం ఎన్నిసార్లు చూసినా తనివి తీరదు. నేను ఐమ్యాక్స్ థియేటర్ లో రిలీజ్ రోజున రెండు టికెట్స్ బుక్ చేసుకున్నాను. మే 28 న అందరూ మాయాబజార్ ను థియేటర్స్ లో చూడండి.

అచ్చిరెడ్డి మట్లాడుతూ.. క్లాసిక్ సినిమాలు మళ్లీ విడుదల చెయ్యడం మన బాధ్యత.

అదే మనం మహనీయులకు ఇచ్చే గౌరవం. బలుసు రామారావు మే 28 న మాయాబజార్ ను విడుదల చేసి గొప్ప పని చేస్తున్నారు. ఈతరం వారు కూడా చూడవలసిన సినిమా మాయాబజార్ అన్నారు.

భగీరథ మాట్లాడుతూ.. రామారావు గారిని కలిసి ఇంటర్వ్యూలు చేసే అదృష్టం నాకు దక్కింది. ఆయన డిసిప్లిన్, డెడికేషన్ ఎంతో ఉన్నతమైనవి. మే 28 న మాయాబజార్ ను రామారావు విడుదల చేయడం చాలా సంతోషం కలిగించింది.

వీర శంకర్ మాట్లాడుతూ.. బలుసు రామారావు నేను చాలా మంచి స్నేహితులం. మే 28 న మాయాబజార్ ను విడుదల చేస్తున్నారని చెప్పడంతో నేను సలహాలు, సూచనలు ఇచ్చాను. NT రామారావు గారితో ఉన్న అభిమానంతో బలుసు రామారావు తన స్వామి భక్తిని చాటుకుంటున్నాడు. ఈ ప్రయత్నం మంచి విజయం సాధించాలని, మే 28 న అందరూ థియేటర్ కి వచ్చి మాయాబజార్ చిత్రాన్ని వీక్షించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

బలుసు రామారావు మాట్లాడుతూ.. నేను రామారావు గారికి వీరాభిమానిని, రామారావు గారి దగ్గర పనిచేసే అదృష్టం నాకు కలిగింది. ఆయన మీదున్న అభిమానంతో నేను మాయాబజార్ ను రిలీజ్ చేస్తున్నాను. నా కోసం వచ్చిన TD జనార్ధన్ గారికి, రమేష్ ప్రసాద్ గారికి తదితరులకు రుణపడి ఉంటాను. మే 28 న అందరూ థియేటర్ కి వచ్చి సినిమా చూసి నన్ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను.

## సూపర్ హీరో తేజ సజ్జా, కార్తీక్ ఘట్టమనేని, TG విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పాన్ ఇండియా మూవీ మిరాయ్ - ముంబయి గుహల్లో కొత్త షెడ్యూల్ ప్రారంభం

సూపర్ హీరో తేజ సజ్జా తన పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ 'హనుమాన్' తరవాత ఇప్పుడు మరొక ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'మిరాయ్'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. యాక్షన్ అడ్వెంచర్ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించగా, టీజీ విశ్వప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై భారీగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో తేజ సజ్జా సూపర్ యోధగా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు.

తాజాగాఈ చిత్రానికి సంబంధించిన కొత్త షెడ్యూల్ ముంబయి లోని చారిత్రక గుహల్లో ప్రారంభమైంది. తేజ సజ్జాతో పాటు కొన్ని ప్రధాన పాత్రల నటీనటులు ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నారు. సినిమాకు సంబంధించిన పనులు షెడ్యూల్ ప్రకారమే జరుగు తున్నాయి, ఆగస్టులో రిలీజ్ సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో, 2D, 3D ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. తేజ సజ్జా ఈ చిత్రంలో సూపర్ యోధ పాత్ర కోసం మరోసారి కంప్లీట్ గా మేకోవర్ అయ్యారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు విలన్‌గా, రీతికా నాయక్ కథానాయికగా నటిస్తున్నారు.ఇప్పటికే విడుదలైన తేజ సజ్జా, మనోజ్ మంచు ఫస్ట్ లుక్ పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంతో పాటు సినిమాటోగ్రఫీ, స్క్రీన్‌ప్లేను కూడా అందించగా, మణిబాబు కరణం డైలాగ్స్ రాశారు. గౌరహరి సంగీతం అందించగా, శ్రీ నాగేంద్ర తంగల ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. వివేక్ కుచిభొట్ల కో-ప్రొడ్యూసర్ కాగా, కృతి ప్రసాద్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా, సుజిత్ కుమార్ కొల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.





## జూన్ 13న నెట్‌ఫ్లిక్స్‌లో 'రానా నాయుడు 2'

విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి నటించిన క్రేజీ వెబ్ సిరీస్ 'రానా నాయుడు'. మొదటి సీజన్‌కు వచ్చిన అద్భుతమైన స్పందనతో రెండో సీజన్‌ను అంతకు మించి అనేలా రూపొందించారు. ఇక ఈ రెండో సీజన్‌కు ముహూర్తం ఫిక్స్ చేశారు. 2023లో నెట్‌ఫ్లిక్స్ ఇండియా యొక్క బ్రేక్‌అవుట్ హిట్‌లలో ఒకటిగా మారిన ఈ సిరీస్ ప్రస్తుతం రెండో సీజన్‌తో ఆడియెన్స్ ముందుకు రానుంది. సుందర్ ఆరోన్, లోకోమోటివ్ గ్లోబల్ నిర్మించిన ఈ సిరీస్‌ను కరణ్ అన్షుమాన్ క్రియేట్ చేశారు. కరణ్ అన్షుమాన్, సుపర్న్ ఎస్. వర్మ, అభయ్ చోప్రా దర్శకత్వం వహించారు. 'రానా నాయుడు సీజన్ 2' జూన్ 13 నుంచి స్ట్రీమింగ్ కానుంది.

రానా దగ్గుబాటి, వెంకటేష్ దగ్గుబాటి, అర్జున్ రాంపాల్, సుర్వీన్ చావ్లా, కృతి ఖర్బందా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, డినో మోరియా వంటి అద్భుతమైన తారాగణంతో ఈ 'రానా నాయుడు' సీజన్ 2 రాబోతోంది. జూన్ 13న 'రానా నాయుడు 2'ని కేవలం నెట్‌ఫ్లిక్స్‌లో మాత్రమే చూడండి.



## మనలోని పౌరుషం... వీరత్వం ఎన్నటికీ చల్లబడిపోకూడదు అని ప్రతి ఒక్కరినీ తట్టిలేపే- 'సలసల మరిగే నీలోని రక్తమే...' అని పాటకు సంగీత, సాహిత్యాలతో ప్రాణం పోశారు శ్రీ కీరవాణి గారు

### పవర్ స్టార్ పవన్ కళ్యాణ్

మనలోని పౌరుషం... వీరత్వం ఎన్నటికీ చల్లబడిపోకూడదు అని ప్రతి ఒక్కరినీ తట్టిలేపే- 'సలసల మరిగే నీలోని రక్తమే...' అని పాటకు సంగీత, సాహిత్యాలతో ప్రాణం పోశారు శ్రీ కీరవాణి గారు. 'హరిహర వీరమల్లు'లో ఈ గీతం వినిపిస్తుంది. నేటి పరిస్థితులలో మనందరిలో వీరత్వం చేవజారిపోకూడదని చర్నాకోలతో చెప్పినట్లు అనిపించింది. ఈ పాటను 21వ తేదీన అందరికీ విన్పించబోతున్నారు.

'హరిహర వీరమల్లు' చిత్రానికి కీరవాణి గారు అందించిన సంగీతం, నేపథ్య సంగీతం ఆ చిత్ర కథలోని భావోద్వేగాలను శిఖర స్థాయికి తీసుకువెళ్తాయి. ఈ సినిమా కోసం ఎంత తపన చెంది స్వరాలు అందించారో స్వయంగా చూశాను. 'వీరమల్లు'కి ప్రాణం పోశారు అంటే అతిశయోక్తి కాదు. 'మొదటి సారి మీతో చేస్తున్నాను అంటే... అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. అందుకు తగ్గట్టు ఉండాలి కదా' అనడం కీరవాణి గారిలో అంకిత భావాన్ని తెలియచేస్తోంది.

ఈ రోజు ఉదయం ఆస్కార్ గ్రహీత కీరవాణి గారిని కలిసి సాగించిన సంభాషణ ఎంతో సంతోషాన్ని కలిగించింది. సంగీత దర్శకులు చక్రవర్తి గారి దగ్గర శిష్యరికం నుంచి సరస్వతి పుత్రులైన శ్రీ వేటూరి సుందర రామమూర్తి గారు, శ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి వరకూ తనకున్న అనుబంధాన్ని, సంగీత సాహిత్యాల గురించి చెబుతుంటే సమయం తెలియలేదు. కీరవాణి గారి దగ్గర ఉన్న వయొలిన్లు చూసి వాటి గురించి మాట్లాడుకొంటున్నప్పుడు – నేను వయొలిన్ నేర్చుకోవడం, జంట స్వరాల వరకూ నేర్చుకొని వదిలేయడం గుర్తు చేసుకున్నాను. చిదంబరనాథన్ గారు ఇచ్చిన వయొలిన్ ను ఎంత భద్రంగా దాచుకున్నారో చూపించారు కీరవాణి గారు.

తెలుగు కథలను ప్రేమించే కీరవాణి గారు తనకు అమితంగా నచ్చిన 32 కథలను ఒక సంకలనంలా చేసుకొన్నారు. వాటిని నాకు బహూకరించడం ఎంతో ఆనందాన్నిచ్చింది. అందులో కీరవాణి గారు రాసిన రెండు కథలు కూడా ఉన్నాయి. ఆయన సరిగమలతో బాణీలు కూర్చే కూర్పరి మాత్రమే కాదు... చక్కటి తెలుగు పదాలతో గీతాలు అల్లగల నేర్పరి కూడా. తన పదాలతో గీత రచయితలకు మార్గం వేస్తారు. తెరపై కనిపించేది రెండున్నర గంటల సినిమాయే... కానీ కీరవాణి గారు రోజుల తరబడి, నెలల తరబడి ఆ సినిమా కోసం తపనపడతారు. సృజనాత్మక స్వరాలతో మైమరపిస్తూ తెలుగు పాటను ఆస్కార్ వేదికపైకి తీసుకువెళ్లారు.



## Cannes 2025 : కేన్స్ 2025లో మోహన్ వడ్లపట్ల, జో శర్మ మూవీ 'ఎం4ఎం' స్క్రీనింగ్, రెడ్ కార్పెట్‌పై దక్కిన గౌరవం

### ప్రపంచ ప్రీమియర్‌తో చరిత్ర సృష్టించిన 'M4M'

### తెలుగు సినిమాకు కేన్స్‌లో దక్కిన అరుదైన ఘనత

### మోహన్ వడ్లపట్ల, జో శర్మ రెడ్ కార్పెట్‌పై మెరిశారు

### అభినందనలు తెలిపిన సినీ దిగ్గజాలు

2025 కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఓ తెలుగు సినిమా మన ఘనతను ప్రపంచానికి చాటిచెప్పింది. మోహన్ వడ్లపట్ల, జో శర్మ మూవీ 'ఎం4ఎం' (M4M – Motive for Murder). కేన్స్‌లోని ప్రెస్టీజియస్ PALAIS-C థియేటర్‌లో 'ఎం4ఎం' మూవీ రెడ్ కార్పెట్ స్క్రీనింగ్ జరిగింది. ఈ వేడుకకు అంతర్జాతీయ ప్రేక్షకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

తెలుగు చిత్రసీమ తరపున దర్శకుడు మోహన్ వడ్లపట్లతో పాటు అమెరికాకు చెందిన నటి జో శర్మ గౌరవంగా రెడ్ కార్పెట్‌పై మెరిశారు. ప్రదర్శన అనంతరం ప్రేక్షకులు హర్షధ్వానాలు చేయడంతో పాటు, విమర్శకులు, సినీ అభిమానుల నుంచి ప్రశంసలు లభించాయి. ఇది తెలుగు సినిమాకు కేన్స్‌లో దక్కిన అరుదైన ఘనత.

ఇటీవల అంతర్జాతీయంగా మంచి గుర్తింపు పొందుతున్న జో శర్మ, ఈ ఈవెంట్‌లో దుబాయ్, ఢిల్లీలోని ప్రముఖ డిజైనర్లు రూపొందించిన దుస్తులు ధరించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆమె ఫ్యాషన్ సెన్స్, నటనా ప్రతిభకు అక్కడి మీడియా ప్రశంసలు కురిపించింది.

మోహన్ మీడియా క్రియేషన్స్, మ్యాక్‌విన్ గ్రూప్ USA సంయుక్తంగా నిర్మించిన M4M, కేన్స్ 2025లో ప్రదర్శించిన ఏకైక తెలుగు చిత్రం. ఈ మర్డర్ మిస్టరీ థ్రిల్లర్ కథ అంతర్జాతీయ ప్రేక్షకులను ఆకట్టుకుంది. కథన బలంతో పాటు సినిమాటిక్ ప్రెజెంటేషన్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రీమియర్‌కు హాలీవుడ్, బాలీవుడ్, టాలీవుడ్ సహా ప్రపంచ సినీ పరిశ్రమ నుండి పలువురు ప్రముఖులు హాజరై చిత్రానికి అభినందనలు తెలిపారు.గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాకు కేన్స్‌లో ఊరిస్తున్న ఈ అరుదైన గౌరవం, M4M మూవీకి దక్కడంతో ఈ ప్రీమియర్ తెలుగు చలనచిత్ర చరిత్రలో గొప్ప ఘట్టంగా నిలిచింది. టాలీవుడ్ నిర్మాతగా మంచి గుర్తింపు ఉన్న మోహన్ వడ్లపట్ల, ఈ చిత్రంతో దర్శకుడిగా ఇప్పుడు అంతర్జాతీయ గుర్తింపు పొందారు. జో శర్మ అభినయం ప్రపంచ స్థాయిలో ప్రశంసలందుకుంది.త్వరలో ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. భారతీయ ప్రాంతీయ సినిమాకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చిన సినిమాగా M4M విడుదలకు ముందే అంతర్జాతీయ వేదికలపై ప్రశంసలు అందుకుంటోంది.

## ఐఐఎంలో చదివి.. తెలుగు సినిమాల్లోకి!!

ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో చదువుకున్న సాత్విక్ అనూహ్యంగా తెలుగు సినిమా దర్శకుడిగా మారాడు. తన కార్పొరేట్ ఆశయాలను సైతం పక్కనపెట్టి మెగాఫోన్ పట్టుకున్నాడు. వివరాల్లోకి వెళితే...



తెలంగాణలోని సూర్యాపేటకు చెందిన సాత్విక్ ఐఐఎం విశాఖపట్నం నుండి పట్టభద్రుడయ్యాడు. చిన్నప్పటినుండి సినిమాల మీద ఉన్న ప్యాషన్ తో తాను చాలా మంచి చిత్రాలని తెలుగు ప్రేక్షకులకి అందించాలని కలలు కన్నాడు. మేనేజ్మెంట్ లో తనకి ఉన్న నైపుణ్యాన్ని సినిమాల్లో ఉపయోగిస్తే చక్కటి ఫలితాలని అందుకోవచ్చని సాత్విక్ విశ్వసించాడు. ఈ క్రమంలో దర్శకుడిగా తన తొలి చిత్రం "వైభవం" ఈ నెల 23న ప్రేక్షకుల ముందుకి రానుంది. ఇటీవలే విడుదలైన ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ లభిస్తోంది. ఈ చిత్రంతో రుత్విక్, ఇక్రా ఇద్రిసితో పాటు పలువురు కొత్త నటీనటులు పరిచయం కానున్నారు. మరి తెలుగు సినిమాల్లో సాత్విక్ తనదైన మార్క్ ను ఏర్పర్చుకోగలడా అన్నది వేచి చూడాలి!!

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756